

'సత్యం' - 'శివం'

'సుందరం'



కర్త

చలంగారు

శ్రీశ్రీ !

[illegible] !!

ప్రచురణ
చలం గ్రంథమాల,
మచిలీపట్నం.

1943
జనవరి

వెల
పది
అణాలు

Checked 1965

అచ్చులోనున్నది

చలం

'చౌ చౌ'

మినర్వా ప్రెస్, మచిలీపట్నం.

సత్యం

(దీనికి మొపాసా కథ కొంతవరకు ఆధారం)

ఒకటో రంగం

[విజయరామరాజు బుస్సీ సహాయంతో, బొబ్బిలివారి నందరినీ చంపి, కోట నాక్రమించుకున్నాడు. బొబ్బిలిని నాశనం చేస్తానని పట్టుపట్టి, వొక్కమనిషినికూడా బయట పోనీకుండా కట్టుదిట్టం చేశాడు. కాని ఫ్రెంచివాళ్లు లంచానికి ఆలికండా లంచాలు తీసుకొని, లంచమిచ్చినవాళ్లని బయటికి వొదిలేస్తున్నారు. యీ తప్పించుకున్నవాళ్లకి బళ్లు దొరకడములేదు. కొందరు వొక బండిని దొరికించుకున్నారు.

మధ్యాహ్నం రెండు గంటలు. పెద్ద రెండెడ్లబండి, రాజాం రోడ్డుమీద పోతోంది. బండినిండా మనుష్యులు కూచుని వున్నారు. 1 బండివాడూ, 2 వాడి పక్కన సత్యం, చాలా అందంగా వుంది. ఆ నగలూ, కట్టూ, బొట్టూ, భోగందని తెలియచేస్తున్నాయి. బండిలో తక్కినవాళ్లందరూ ఆమెకి తగలకుండా కూచున్నారు. ఆమె పక్కన కూచోడానికి యెవరూ వొప్పుకోరు. 3 ఆమె విటుడు సూర్యప్రకాశంగారు ఆమెకి కొంచెం దూరంగా కూచున్నారు. ఆయన షోకీ పురుషుడు. ఆయన్ని చూడ్డంతోటే, యింట్లోకంటె భోగంపిళ్లో యెక్కువ జీవితకాలం గడుపుతాడని తెలుస్తోంది. 4 అమృతంగారు. పొట్టి, పీల, మొగమనిషి. కీచుగొంతుక. భార్యనిచూస్తే కొంచ

భయం. 5 ఆయన భార్య కనకమ్మ. గొప్ప పతివ్రత. కులస్త్రీ. పసుపు, కుంకుమ, నల్లపూసలు, మట్టెలు, వీటన్నిటితోనూ, ఆమె పతివ్రతా తనాన్ని చాటుతోంది. 6 మాధవుడు. కనకమ్మ కుమారుడు. 7 సచ్చిదానందస్వాములవారు. సన్యాసివేషం. అరణ్ణెగొల్ల్లు. 8 దుర్గమ్మగారు. తలగొరిగిన విధవ. ముప్పైఅయిదేళ్లు.

మాధవుడు కనకమ్మ నానుకొని నిద్రపోతున్నాడు. దుర్గమ్మ కునికిపాట్లు పడుతోంది.

సూర్య- (సత్యంతో) యేమే మీద యెండ పడుతోంది. లోపలికి వొస్తావుటే ?

సత్యం- చోటేదీ ?

సూర్య- నేను నీచోట కూచుంటాలేవే.

సత్యం- మీకెండ కదూ ?

సూర్య- నాకేం మొగాణ్ణి. నీ మెత్తని మొహాం కందుతుందే.

సత్య- (సిగ్గుతో) పరవాలేదులెండి.

సూర్య- అట్లాకాదే......

కన- యిక్కడ మెదలడానికి చోటులేదు, ఉబ్బచ్చికూడా...

సూర్య- (సత్యంతో) మొన్నడన్నా యిల్లాటి ప్రయాణాలు మెరుగుదువుటే ? లోపలికి రావే !

కన- (అమృతంతో) చెప్పండి.

అమృ- (సూర్యపరిహాసంతో) అట్లానే వుందురూ ! యిప్పుడు కదలడమెందుకు ?

స్వా- జయ్ శీతారామ్, జయ్ శీతారామ్,

సూర్య- (సత్యంతో) వాళ్ళమాటలకేంలేవే. నువ్వు లోపలికి వొచ్చేట్టయితే, రావే.

కన- అష్టమయినవాళ్ళతోటీ, బండి యెక్కిందికాకుండా, వాళ్ళని యింకా నెత్తిమీదకూడా కూచోపెట్టుకోవాలిట! ఛీ,ఛీ.

సూర్య- అష్టమయినవాళ్ళు[illegible], [illegible] మనసుంటె యింకేం ?

కన- (అమృతంతో) చూడండి. ఆమాట, బోగంకొంపలు పట్టుకు తిరిగే......

సచ్చిదా- జయ్ శీతారామ్.

సూర్య- దొంగతనంగా, యెవరికీ తెలియకుండా, మర్యాదగల యిళ్ళల్లో......

కన- (అమృతంతో) మాట్లాడరేమండీ !

అమృ- (సూర్యప్రకాశంతో) యిట్లాటి మాటలంటే......

సచ్చిదా- (బిగ్గరిగా) జయ్ శీతారామ్.

దుర్గ- (వులికిపడి లేచి) యెన్ని మైళ్ళొచ్చాము ?

(వ్రేలు సవరించుకొని, గుండుమీద ముసుగు సరిగావేసి, రుద్రాక్షల జపం చెప్పుతోంది)

సచ్చిదా- పది హేనుమైళ్ళు దాటాము.

కన- యింక పరవాలే దనుకుంటా.

సచ్చి- యేమో ! యీశ్వరకటాక్ష మెట్లావుందో ? మనచేతుల్లో యేముంది. జయ్ శీతారామ్.

సత్యం- రాజామంతా తురకలు ఆక్రమించుకున్నారుట.

(ఎవరూ బదులు మాట్లాడరు. మొహాలు తిప్పేశారు

దుర్గ- ప్రకాశరావుగారూ, మీ రెంత యిచ్చారండీ ?

సూర్య- అయిదువేలు.

దుర్గ- మీభార్యా పిల్లలూ యేరి ?

సూర్య- యేం చెయ్యను ? వున్నవే నాలుగువేలు. అవీ, దాని నగ లమ్మితే వొచ్చాయి. యింకా అయిదువేలిమ్మన్నారు, వాళ్ళకికూడా అయితే......

దుర్గ- అయితే......

సూర్య- యెక్కణ్ణించి తీసికొచ్చేది.

దుర్గ- మీకు పెద్దఆస్తి వుండాలిగా !

సూర్య- (సత్యాన్ని చూపి)యిట్లాంటి స్నేహితులకి పంచిపెట్టాను.

దుర్గ- అయ్యో ! యెంత తెలివితక్కువండీ ! మీకు విచారంగా లేదూ ?

సూర్య- యెందుకు విచారం ? తక్కినవాళ్ళు పడాలి విచారం. అనుభవించకుండా దాచుకున్న వాళ్ళ పని యిప్పుడేమయింది ? నాకేమి, మహారాజులాగ అనుభవించాను.

కన- ఆయినా, భోగంముండలు, వున్నన్నాళ్ళువుండి, కొంపలుకూలుస్తారు. వాళ్ళని నమ్మిన వాళ్ళంతటి బుద్ధితక్కువ...

సూర్య- వకుసు నక్కలమల్లే వుండే యీ కులస్త్రీలను నమ్మి ప్రయోజనమేమిటి ? జోగి జోగి రాసుకుంటే...

సచ్చి- జయ్ శీతారామ్.

సత్యం- (సూర్యప్రకాశంతో) పెళ్ళాం నగలమ్మి, లంచమిచ్చి, మీరు తప్పించుకొచ్చారా ?

సూర్య- మరి నువ్వు వొచ్చేస్తావుంటే, నేనింక అప్పుల్లో చేసేదేముందే ? స్వాములవారంటివారే, భయపడి...

సచ్చి- జయ్ శీతారాం !

కన- వారూ రెండువేలిచ్చారు.

అమ్మ- యేమంటి, స్వాములవారూ, మేమంతానరే. తమరు అన్నీ వొదులుకొని సర్వసంగపరిత్యాగం చేశారే...

నచ్చి- మాకేం? మొక్కుతున్నా వొకటే. డబ్బుతో మాకు లెక్కేమిటి? బంగారమూ తృణం సమానము. కనకనే వున్నదేమిటో వాళ్ల మొహాన పారేశాం, యేదుస్తూ వుంటే. డబ్బు కక్కుర్తికల వాళ్లదగ్గరే వుణ్ణి ఆడబ్బు.

అమ్మ- అవును. డబ్బుశాశ్వతమా! వుండవలసింది దేశభక్తి. ఆ మహాపురుషులు రంగరాయలూ, వెంగళరాయలూ, పాపయ్యా, పోయినతరవాత బొబ్బిలిమొహం చూడలేక పరుగెత్తుకొచ్చాను.

సత్యం- వున్నవాళ్ల గతేమిటి?

(యెవరూ బదులు మాట్లాడరు. ఆ వంక చూడరు.)

దుర్గ- నేను వొంటరిదాన్ని. యేమో ఆడదాన్ని. ఆ ఫరంగి సరదార్లు గోలుచేస్తారో! మానసంకటాలు స్త్రీకి యెక్కు-వేమిటని, మాతమ్ముడు దాచుకున్న ఆరువేలూ నాదగ్గరుంటే, అవిచ్చి తప్పించుకొన్నాను.

సూర్య- పోనీ, మానమంటే అంత అభిమానంగలవారు, మరి బొబ్బిలి ఆడవారు పేర్చిన గుండంలో పడకపోయినారా?

దుర్గ- (కన్నీళ్లు పెట్టుకొంటూ) పడితే ఆయనతోనే ఆనాడే పడవలసింది. యిప్పుడెందుకు? పుణ్యమా, మోక్షమా!

సూర్య- యుద్ధానికి ముందు, బొబ్బిలి, బొబ్బిలి, బొబ్బిలికి ప్రాణాలిస్తామన్నారు. ఆ ప్రభువులు కాస్తా పోగానే మొదటిలోవ వారిది.

అమ్మ- తమరూ అంతేగా!

సూర్య- నాసంగతికూడా కలుపుకనే అన్నా..

కన- మా అబ్బాయికోసం వొచ్చాగాని నేను, లేకపోతే బొబ్బిలి కదిలేదాన్నా! యింక వంశనాశనమయితే ...!

సూర్య- మతి రావువారి వంశం సంగతేమిటి? మనకోసం వారి వొంశమంతా నాశనమయిందే! యిదే దేశభక్తి! వంశంలేని సన్యాసులుకూడా......

సచ్చి- జయ్ శీతారాం, ఏకమేవాద్వితీయం. అహంబ్రహ్మాస్మి! ఆత్మంత స్వేచ్ఛఅయిన పదార్థం యింకోటిలేదు. మా ఆత్మనెవరు కట్టెయ్యగలరు? యీ విజయనగరంవాడా! ఖయిదులోవున్నా స్వేచ్ఛేమాకు. జయ్ శీతారాం.

సూర్య- (సత్యంతో) నువ్వెందుకొచ్చావే? నీకెక్కడున్నా యిబ్బం దేముందే?

సత్య- యిందరికీ కారణాలుండగా లేనిది, నాకుండవా యేమిటి? ఆ కారణాల్లో యేదన్నా సరిపోతుంది.

దుర్గ- అన్నీ కారణాలే! యింకోవ్యాఖ్య వెలిగించడానికి!... గతిలేక యీబండిలో యెక్కాము. యేంచేస్తేపోతుందో యీపాపం! యేమండీ స్వాములవారూ, యేంచేస్తే పోతుందీ పాపము! చివరికి మీరుకూడా...

సచ్చి- శరీరానికిగాని మైల ఆత్మకేముంది? అందుకే ఆత్మా వొకటు! అయినా లోకోపకారార్థం, సన్యాసులుకూడా యీ బేధాలు పాటిస్తారు. తప్పనిసరై నప్పుడు పాటించరు. అయినా శరీరాన్నీ, ఆత్మనీ, ఢబ్బిచ్చిన వాడి

స్వాధీనమల్లా చేసే బోగందాన్ని నరకంలో.........
బొబ్బిలి ధ్వంసమయింది యిట్లాంటి పాపాత్ములుండబట్టే!

సూర్య- (సత్యంతో) వాళ్ళతో మనకేంగాని, యెందుకొస్తు న్నావు చెప్పు.

సత్యం- మాయింట్లో విజయనగరం సర్దారొకడుచేరి, నన్ను బల వంతం చెయ్యడం మొదలుపెట్టాడు. దేశద్రోహి, కిరా తుడు, వాణ్ణి, ముట్టుకోనిస్తానా! అవతార పురుషులు వెంగళరాయల పాదధూళిని నాతలమీద వేసుకున్నా. ఆయనపట్టణంలో ఆయన వృష్ఠిని బతికి, విజయనగరం కుక్కని నన్ను తాకనిస్తానా! నేను మొగవాణ్ణయి వుండాలనిపించింది. యుద్ధంలో నేనుకూడాపొయివుందును కదా? యిట్లా బళ్ళల్లోయెక్కి పారిపొయ్యేగతి పట్టేదా? మరి యింకేం చెయ్యను? వాడు నన్ను వదిలేటట్టు లేడని పారిపోయి వొచ్చాను.

కన- యేంఅబద్ధాలుచెపుతారుబోగంముండలు? వాళ్ళబతుకేఅది!

సచ్చి- ఆశ్చర్యమేముంది! బోగందానికి సీతేమిటి? జయ్ శీతారాం.

దుర్గ- మనందరికంటే అభిమానమొచ్చిందే! నాయింత్రంమొదలు అడ్డమయిన.........

(మాధవుడు లేచాడు.)

మాధ- (కళ్ళు నులుముకొంటూ) అమ్మా! మంచినీళ్ళు నాలిక పీక్కుపోతోంది.

బండి- యింక మెనిమిది మైళ్ళదాకా నీళ్ళు. లేవు.

(సత్యం గడ్డిలోంచి కంచెంబు తీసి గ్లాసులో నీళ్ళు పోసింది)

సత్యం- యిందబాబూ.

(మాధవుడు సంతోషంగా చెయ్యిజాచాడు.)

కన- (చెయ్యి లాగేసి) ఛా, ఛా, ముట్టుకోకు...ఆ నీళ్లా !

మాధ- అయ్యో ! మంచినీళ్ళు ! నాలిక పీక్కుపోతుంది.

(యేడుస్తున్నాడు.)

దుర్గ- పసిపిల్లాడికి తప్పులేదు. తాగనీండి.

కన- ఛండాలుడి నీళ్లన్నా తాగొచ్చుగాని......

మాధ- అమ్మా, నీకాళ్లుపట్టుకుంటా. కొంచెం తాగనీ.

కన- వొద్దు, నాయనా, యిదుగో భావి వొస్తోంది.

మాధ- (రెండు నిమిషాలుండి) అమ్మా ! అమ్మా ! నేనుండలేను. నా ప్రాణాలు పోతున్నాయి.

అమృ- పిల్లవాణ్ణి చంపుకుంటావా ?

కన- అయితే ఆనీళ్లు తాగనిస్తారా ? చస్తేనే మంచిది. దానినీళ్ళు తాగడం కంటె......

అమృ- (మాధవుడితో) యిట్లారా, నే నిప్పిస్తాను.

కన- వొల్లకాదు.

అమృ- ప్రాణం పొయ్యేటప్పుడా ! నేనిప్పించి తీరతాను.

(బలవంతంగా కనకమ్మనునెట్టి అమృతం మాధవుణ్ణి తన వేపు లాక్కుంటున్నాడు)

కన- నేను వురేసుకుంటా, బావిలో పడతా.

సూర్య- హాయిగా చల్లని నీళ్ళు తాగొచ్చు.

కన- (సత్యంతో) నువ్విస్తావుటే ? నీకు సిగ్గూ, మతం, యేమీ లేవుటే. నీనీళ్లు బ్రాహ్మల కిచ్చావంటే; పురుగులుపడి పోతావు, జన్మ జన్మాలకీ......

సచ్చి- జయ్ శీతారాం. నా కమండలంలో కొంచెంగా నీళ్ళున్నాయి.

కన- (కోపంతో) యింత సే పెందు కూరుచున్నారండీ? మంచివారే!

సచ్చి- అవి గొంగిలయితే? మావంటివారు యిక్కడ కూచోడమే తప్పు. యీ బండిలో యెక్కడమున్నా! యీలోపల నాకు దాహమయితే, మళ్ళీ యెక్కడ దొరుకుతాయి?

సూర్య- యిప్పుడన్నా యియ్యండి.

సచ్చి- అబ్బాయిని యిట్లా యివ్వండి. యెంగిలిచేస్తాడేమో! మంత్రించిన నీళ్ళు. కడుపు కాల్చేస్తాయి, యెత్తుకు పోసుకోకపోతే!

(మాధవుడు యెప్పటి-చోటికి వెళ్ళాడు. అయిదు నిమిషాలు యెవరూ మాట్లాడరు. స్వాములవారు జపం చేస్తున్నారు. దుర్గమ్మ కునికిపాట్లు పడుతోంది)

కన- (అమృతంతో) యింకా యెంతదూర మున్నదండీ వూరు?

అమృ- ఏమోయి, బండిఅతను?

బండి- యిరవై మైళ్ళు.

అమృ- యెప్పటికి చేరుకుంటాం?

బండి- రాత్రి పదింటిలోపు.

దుర్గ- అప్పుడా వంటలు చేసుకునేది?

సచ్చి- వొండుకునే దేమిటి? దుకాణాలు కట్టేస్తారు.

కన- యెట్లా?

మాధ- అమ్మా! యెట్లా! చాలా ఆకలేస్తోంది.

అమ్మ- నాకూనూ నిన్న రాత్రికూడా భోజనం లేదు.

సూర్య- మనకెవరికీ యేమీ తెచ్చుకోవాలని తట్టలేదు.

దుర్గ- నాకు జ్ఞాపకముంది. కాని తెచ్చుకుంటేమాత్రం, యెట్లా వీళ్లలో తినడం ? వంటలకి రాజాంలోవున, లోవలో ఆగడం భయమయ్యేను !

అమ్మ- అడావిడిలో అన్నీ మరిచిపోయినాం. ప్రాణాలు దక్కితే చాలనే వుద్దేశ్యం తప్ప—

కన- నాకూ కళ్ళు తిరుగుతున్నాయి.

సచ్చి- జగన్నాథా ! సన్యాసులం మాకెందుకూ భోజనం ? వున్నా వొకటే లేకపోయినా వొకటే. యెన్నాళ్లన్నా యిట్లానే కూచుని వుంటాం ! ఆకలి దప్పులు వొదిలేసి వాయుభక్షణం చేసి వుంటాం.

(సత్యం బండిలోంచి బుట్ట తీస్తోంది.)

యెవరన్నా యేమన్నా పెడితే తింటాం. లేకపోతే అక్కర్లేదు. మీరెవరన్నా యేమన్నా తెచ్చుకుంటే సన్యాసికి ముందు పెట్టకండా తినరుకదా ! లేకపోతే లేనేలేదు.

(సత్యం బుట్టవిప్పి, అన్నీ చుట్టూ పరుస్తోంది. అటుకులూ, అరిటిపళ్ళూ, కొబ్బరీ, శెనగపప్పూ, జిలేబీ, మినపరొట్టె, మాంసంకూరా)

సత్యం- యింకా మీరెవరన్నా మీ ఫలహారాలు తింటారేమో, నేనూ అప్పుడే తినొచ్చుననుకున్నా. కాని మీరెవరూ తెచ్చుకోకపోతే యింకేముందీ.....

(తింటోంది. కొంచెం బండివాడికిస్తోంది. అందరూ వాటి కేసి చూడడం, కళ్ళు తిప్పేసుకోడం)

సూర్య- యెన్ని తెచ్చుకున్నావే తినడానికి? యిక్కడ వున్న వాళ్ళందరం తిన్నా యింకా మిగులుతాయి.

మాధ- అమ్మా, అమ్మా!

సూర్య- యెట్లానయినా తెలివిగలవాళ్ళు తెలివికలవాళ్ళే! యిందరమున్నాం వొక్కరికీ జాగర్త వుందీ?

మాధ- నాన్నా! నాన్నా!!

సత్యం- యెంతదూరముందో యేమీ తెలీదు. అందుకని యిన్ని తెచ్చుకున్నా. దోవపొడుగూతా సరిపోవడానికి.

మాధ- నాన్నా! అమ్మా! ఒకటి......

సత్యం- (సూర్యప్రకాశంతో) రెండరిటిపళ్ళు తీసుకుంటారాయేం?

సూర్య- యేమోలే, యెందుకులే! యెంతచెడ్డా......

దుర్గ- దాన్ని వుంచుకోగాలేనిది, దానిదగ్గర పళ్ళు తినడానికి కోతిప్రియం వొచ్చింది గావును! అన్నీ వేషాలు! తినండి.

అమ్మ- దానియింట్లో యెప్పుడూ తినవట్టు......

సూర్య- అయితే అదివేరు. (సత్యంతో) పోనీ, తేవే! యిందరు చెపుతూవుంటే! (స్వాములవారితో) యేమంటారు స్వాములవారు?

సచ్చి- తప్పకుండా తినవొచ్చు. యిట్లాంటి సమయాల్లోనా! ఆకలేస్తే వ్యాసుడు పందిమాంసం తిన్నాడు. నారదుడు కోడుకుల్ని వొండుకుతిన్నాడు. వసిష్ఠుడు భోగందాని చేతుల్లో......

దుర్గ- నిజమేనండీ? నేనెక్కడా వినలేదే! కాని మను లట్లా చేశారుగాని, వితంతువులు యెక్కడన్నా పురాణాల్లో తిన్నట్లు దృష్టాంతరాలున్నాయా?

(సూర్యప్రకాశం తింటున్నాడు.)

సత్యం- ఆ జిలేబి తీసుకోండి. వొట్టి పళ్లతో......

సూర్య- యెంత చెడ్డా బ్రాహ్మణ పుటక......

మాధ- అమ్మా! అమ్మా......

కన- అమ్మాలేదు. గిమ్మాలేదు. వూరుకో.

సచ్చి- జయ్ శీతారామ్.

మాధ- అమ్మా! నాకడుపు కాలిపోతోంది.

కన- యెక్కడపుట్టావురా, వెధవా నువ్వు! నాప్రాణాలు కొరికేస్తున్నావు!

మాధ- చచ్చిపోతున్నా. యిఖ బతకను.

కన- చచ్చావన్నాకావు. నాకూ కళ్ళు తిరుగుతున్నాయి. యేం చెయ్యను? కుళ్ళుముండలందరికీ తిండీవుంది, యీ లోకంలో......

దుర్గ- అంతేనమ్మా! న్యాయానికి రోజులుకావు. అన్యాయంగా ఆర్జించేవాళ్ళకే కడుపునిండా తిండి. యిదేం లోకమో! దేవుడెక్కడున్నాడో?

సచ్చి- మేమింక ఆగం. యెప్పుడు సన్యాసులం అయినామో, అప్పుడే భిక్షుకులం. మాకు అన్ని బంధనాలూ తెగాయి యింకేమిటి?

(సత్యంవేపు చెయ్యిజాచి)

భవతి, భిక్షాందేహి!

(సత్యం తెల్లబోయి ఆయనవంక చూస్తోంది)

సచ్చి- నీకర్థంకాలేదు గావును. కడుపు కాలిపోతోంది అని. రెండిట్లా పారెయ్యి అన్నమాటే-

(సత్యం ఆయనకి అరిటిపళ్ళిచ్చింది)

సచ్చి- (అవి కుక్కుకుంటో) యీ పళ్ళేనేం? ఆజీలేవీ అవికూడా యియ్యవే. సన్యాసులకి పెట్టినఫలం యెన్నిజన్మాలకీ పోదే.

సత్య- వొండినవి మేము తాకితే, తినరనుకున్నా. కాంటే సంతోషం. యిందండి.

సచ్చి- (తీసుకొంటో) నాకు కులమేమిటే ? సర్వం ఏకం జగన్నాధం. కాయానికి భేధంకాని, నీలోవుండే ఆత్మే, నాలోవుంది. యిదంతా మాయే.

సూర్య- యిందాకే దానిపక్కన కూచోనన్నారు మఱి!

సచ్చి- యీలోకులున్నారే, వాళ్లకి జ్ఞానముందా? నన్ను భోగంముండ పక్కన చూడగానే, చప్పున యేన్నెన్నో అనుకుంటారు. యేమీలేనిది వృధా అపవాదువొస్తే యేంలాభం !

(దుర్గమ్మ స్వాములవారివేపు యియ్యమని చెయ్యి యెవరికీ కనబడకుండా, కొంగు అడ్డంబెట్టి జాచింది)

సచ్చి- (బిగ్గిరిగా) దాన్నే అడుగు. బిచ్చంలో బిచ్చమా !

(దుర్గమ్మ వూరుకుంది.)

మాధ:- నాన్నా! నువ్వేనా యిప్పించప్రా ?

(సత్యాన్ని అడగమని కనకమ్మ అమృతాన్ని గోకుతోంది.)

అమృ:- పసివాడు మాఅబ్బాయికికొంచెంయేమన్నా యివ్వవూటే!

సత్యం- అయ్యో, యివ్వండి. యివన్నీ నే నేం చేసుకోను?
అమృ- యేం కావాలిరా?
మాధ. అన్నీనీ......ఆ జిలేబీ......
(అమృతం జిలేబి పెద్దముక్క తీసి కనకమ్మ కందిచ్చాడు. కన కమ్మ బండి గూడు వేపు తిరిగి, కొంచెం కొరికి, తిని, తక్కింది మాధవుడి కిచ్చింది.)
మాధ- కొరికావు! కొరికావు! (యేడుస్తున్నాడు.)
కన- (మాధవుణ్ణి కొడుతో) అబద్ధాలుకూడానా వెధవా? నీకు మతిపోతోందా? అదిముట్టుకున్నది నేను తింటానా?
(మాధవుడు తింటున్నాడు, దెబ్బలుతింటోనే. యేడవడానికి వ్యవధిలేదు. అమృతం మాధవుడికింకా అందిస్తో, తనుకూడా తింటున్నాడు.)
దుర్గ- నిన్న ప్రొద్దున వొంటిపూటచేసిన భోజనం.
సూర్య- మీరుకూడా కానీండి. స్వాములవారే తినగాలేనిది?
సచ్చి- మా సంగ తెందుకు? కులం, గోత్రం, కర్మ లేనివాళ్ళం. మేమూ ఆమే వొకటేనా? అమ్మా! ఆడది అట్లా మేరమీరడమే? హిందూధర్మమంతా, మతమంతా స్త్రీమీద నిలవబడివుంది. అందులో వితంతువు. ఆవితంతువుని సరిగా వుండడానికి యెన్నికట్టుదిట్టాలు యేర్పరిచారు? యెంతపవిత్రంగా వుండాలి? వేశ్యవంక కళ్లెత్తి చూడవొచ్చా? అందులో వేశ్యముట్టుకొన్న వస్తువు. ......శాస్త్రం యేమాత్రం వొప్పదు.
సూర్య- కావలసినన్నివున్నాయి తినడానికి. ఆమెతింటే అయిపోతాయి అని భయపడకండి.

సచ్చి- (సత్యంతో) మా కమండలంలో వుదకం అయిపోయింది. జలం కొంచెం యిప్పిస్తావుటే ?

సత్య- వొక్కటే పంచపాత్రవుంది. దాంట్లో నేను తాగాను.

సచ్చి- నాకు యెంగిలేమిటి ? అన్నం అశుద్ధం వొకటయినవాడికి! శాస్త్రంలో కూడా "సతిమోవికి యెంగిలి లే" దన్నారు. తేవే. (తాగుతున్నాడు.)

దుర్గ- (సచ్చిదానందస్వామితో) తమరు కొంచెం మంత్రించి, ప్రసాదం దయచెయ్యాలి. మళ్ళీ యెప్పుడో తమర్ని కలుసుకోడం. యిట్లాంటప్పుడు కాకపోతే, మహాత్ముల చేతినించి తినడం మళ్ళీ తటస్థించదు, యీ పాపిష్ఠి జన్మానికి.

(స్వాములవారి దగ్గిర్నించి, తనంతట గనే తీసుకు తింటోంది. బుట్టలో అన్నీ అయిపోతున్నాయి. కనకమ్మ చూసింది.)

కన- పడిపోతున్నా. నాకళ్ళు తిరుగుతున్నాయి. పోతున్నా, పోతున్నా. కాని అవి నాగొంతుకలో కూరకండి. దానివి నాకేంవొద్దు. బలవంతం చెయ్యకండి. ఆకలే బలం చేస్తుంది. కాని అది నాకసహ్యం.

(పడిపోతోంది, అమృతం, నోట్లోపెడుతున్నాడు. కళ్ళుమూసుకుని అట్లానే తింటోంది. మింగి నోరు తెరుస్తుంది. కాని కళ్లు తెరవదు. తనచేత్తో తీసుకోదు.)

(తెరపడింది)

రెండో రంగం

(రాత్రి పదిగంటలు. రాజాంలో సత్రం. హాలులో కంబళీమీద అందరూ కూచునివున్నారు. స్వాములవారు జింక తోలు పరుచుకున్నారు. దుర్గమ్మ కింద కూచుంది. ఆమె నాను కొనే సత్యం కూచునివుంది. ఆమె నానుకొనే కనకమ్మకూచుంది. సత్యంతో అందరికీ చాలా స్నేహమయింది. ముఖ్యంగా ఆడ వారికి మరీ స్నేహం. అందరూ సంతోషంగా మాట్లాడుకుంటూ తాంబూలా లేసుకుంటున్నారు.)

అమ్మ- తొందరగానే చేరుకున్నాం. చాలా రాత్రవుతుందని భయపెట్టారు.

సూర్య- రేపు పొద్దున్నే బయలుదేరితే సాయంత్రానికి చేరు కుంటాం.

సదా: యేమో, చేరుకున్నదాకా నిశ్చయంలేదు. అంతా ఈశ్వరకరుణ. జయ్ శీతారాం.

ర్గ- యిందాక మనచీట్లు చూశాడుగా, ఆతురక ఆయన!

కన_ యేమన్నాడు?

అమ్మ- సరే, వెళ్ళొచ్చన్నాడు.

దుర్గ- మళ్ళీ యీనాటికి కడుపునిండా భోజనం చేశాము.

అమ్మ- పాపం, సత్యంలేకపోతే మనందరిపనీ అయ్యేదే!

సూర్య- దీనిమేలు నేనెన్నడూ మరచిపోను.

అమ్మ- యీసారన్నా ముందే జాగ్రత్తపడి, కావలిసినవన్నీ తీసి కెళ్ళాలి.

దుర్గ- యింకోసారి పొరపడతామా! మనం బయలుదేరేముందే
అంగళ్ళు తెరుస్తారు.

సచ్చి- గుణం వుండాలిగాని, జాతీ, నీతీ, యేమిటి? యెందుకు
పెద్దబొట్లూ, మడిపంచలూనూ! ఆఖరికి భోగందాని
కుండే అవుదార్యమన్నా వుండదు.

సూర్య- దాన్నడమెందుకు? దానివృత్తిదానిదీ, యెవరివృత్తి
వారిదీ.

సచ్చి- కాని ఆజాతిలోకూడా, దీనికున్నంత మంచిబుద్ధి యెవరికీ
వుండదు. యేమంటావు, కనకమ్మా?.

కన- నాప్రాణాలూ, మాఅబ్బాయి ప్రాణాలూ నిలపెట్టింది.
దీనిమేలు నేనెన్నడూ మరిచిపోను.

అమ్మ- ప్రాణమన్నా యియ్యాలన్నంత కృతజ్ఞత పుట్టింది నాకు.

సచ్చి- స్వార్థత్యాగం, దయా, యిట్లాంటి గుణాలు......

(తురక జవాను వొచ్చాడు)

తుర- యిక్కడ సత్యం యెవరు?

సత్యం- నేను.

తుర- మాసర్దారు నిన్ను రమ్మంటున్నారు.

సత్యం- మీ సర్దారుకి నాతో యేంపని?

తుర- యేమో! రా, తెలుస్తుంది,

సత్యం- నేను రాను.

తుర- యేం లాభం, సరిగా రాకపోతే, లాక్కెడతారు. మర్యా
దగా రా.

సత్యం- రానని చెప్పు, పో.

తుర- సరే, కాచుకో, తురకదెబ్బ. (వెళుతున్నాడు).

(ఒక నిమిషం మాట్లాడరు)

కన- యిదేమిటి, వున్నట్లుండి ?

సూర్య- చూశారూ, వెధవ తురక నౌకరు పొగరు ?

సచ్చి- మనమంటే, యింత చవకయింది వీళ్లకి ! విజయనగరం యీ తురక సహాయం అడిగినందుకే కదూ ?

కన- పిలవగానే వొస్తారనగావును, ఆడవాళ్ళు ! మంచిపని చేసింది. అంతేకావాలి. నౌకర్లిమా యేం ?

అమ్మ- కావలిస్తే తనే రాకూడదూ ? యిక్కడికి ?

దుర్గ- హిందూ ఆడవాళ్లంటే అంత చులకన వాళ్లకి. నన్ను పిలిస్తే తెలిసేది.

సచ్చి- (నవ్వుతో) నిన్నెవరు రమ్మంటారు ?

అమ్మ- చాలా బాగా అంది, పేడాబాయిరీ- బొబ్బిలివాళ్లకి కీర్తి తెచ్చింది.

సచ్చి- ఆడదంటే అట్లా వుండాలి.

దుర్గ- రాకపోతే యేమిటో చేస్తాట. యేం చేస్తాడు ?

కన- లొంక్కుపోతాడుగావును.

అమ్మ- మనందరం వూరుకుంటామా, చూస్తో ?

దుర్గ- యెవరయితేనేం ? స్నేహానికి స్నేహం.

సూర్య- వూరుకోకూడదు. దాని వొంటిమీద చెయ్యిపడ నియ్యకూడదు. యిందరమున్నాం.

సచ్చి- అయినా యెందుకో రమ్మంది ?

సూర్య- యింకెందుకు ? కళ్ళు కనపడుతున్నాయా వీళ్లకి ? యిప్పుడే చెప్తున్నా. మనస్త్రీల మానం మనందరం కలిసి నిలుపుకోవాలి. స్నేహం మరవకూడదు.

(జవాను మళ్ళీ వొచ్చాడు. స్వాములవారు యేం చూడనట్లు జపం మొదలుపెట్టారు.)

జవా- ఆఖరుసారి మంచి మాటలతో వొస్తావా, రావా, అని అడుగుతున్నారు.

సత్యం- ఒకమాటు రానని చెపితే తెలీదూ, మీా సర్దారుకి?

జవా- మీా అందరితోకూడా చెప్పమన్నారు. మంచి మాటలు చెప్పి పంపించండి దాన్ని యీా రాత్రి ఆయన దగ్గిరికి వెంటనే. లేకపోతే మీామీాద కూడా ఆయనకి ఆగ్రహం వొస్తుంది. యింకో అరగంటలో వొస్తాను.

(వెడుతున్నాడు.)

అమ్మ- యెందుకు రమ్మన్నాడో, యేమిటో, కొంచెం ఆలోచించవలసిన విషయమే.

దుర్గ- యెందుకో వెళ్ళి అడిగొస్తే, పోయిం దేముంది?

కన- యెంతయినా అధికారి. ఆయన చేతుల్లో వున్నాం.

దుర్గ- వూరికే, చీటీ మళ్ళీ చూడ్డానికో, దేనికో, రమ్మన్నాడు. వెడితే మాత్రమేం?

సత్యం- నాకు తెలుసులెద్దురూ, యెందుకు రమ్మంటున్నాడో.

కన- యెందుకయినానూ, వెడితే యిప్పుడేం పోయింది? తప్పేముంది?

సత్యం- నేను వెళ్లనని మీాకుకూడా మళ్ళి చెప్పాలాయేమిటి?

అమ్మ- వెళ్లనని దుడుకుగా అనేస్తే సరా! ఆ వొక్క మాటతో అయిందా? తరవాత దానివల్ల కలిగే కష్టనిష్ఠూరాల సంగతికూడా ఆలోచించాలి. ఆయనచేతుల్లో వున్నావు. మర్యాదగా అడిగాడు. ఆ మర్యాద నిలువుకోకపోతే

అవమర్యాద చేస్తాడు. యింతేగాని తప్పించుకునే దెట్లానూ లేదు.

సత్య- బలవంతం చెయ్యమనండి! ఆ దేశద్రోహి, కులహీనుడు తురక, వొక్కడూ వుండి, రాత్రి నన్ను రమ్మంటే నేను వెడతానా?

సూర్య- ముందే యెందుకట్లా అనుమానపడతావు? వెళ్ళి యెందుకో చూసి, అట్లాంటి సంగతి వుంటే వొచ్చెయ్యి. అట్లానే అని నిశ్చయమైతే, నేనుమాత్రం నిన్ను వెళ్ళమంటానా?

సత్యం- (సూర్యప్రకాశంతో) మీమాట తోసెయ్యలేక వెడుతున్నా. (వెళ్ళింది)

కన- రోజుకి పదిమందిని చూసేదానికి అభిమానమంట! అన్నిటక్కులు, మనచేత బతిమాలించుకోడానికి!

దుర్గ- మాలాళ్లూ, మంగలాళ్లూ, అందరూ పనికిరాగా లేనిది, నిక్షేపమంటి సర్దారు వెగటయినాడు గావుసు!

కన- అతన్నిందాక చూశాను. యెంత కీవిగా వున్నాడని! కళ్ళు తిప్పుకోలేక పోయినాను. అతనిభార్య యేం నోచుకుందో!

అమ్మ- పోనీ నువ్వు వెళ్ళకపోయినావు దీన్నిబదులు?

కన- ఛీ!

అమ్మ- యేం?

కన- నేనేం భోగందాన్నా?

సూర్య- తురకసర్దారుకి కళ్ళు లేవనుకున్నారా యేమిటి?

(సన్యాసి కళ్ళు తెరిచాడు)

సచ్చి- జయ్ శీతారామ్. వెళ్ళింగ్ లంజ? తిక్కించింది.

(సత్యం కోపంతో రోషంగా వొచ్చింది)

సూర్య- యేమిటి? యేమిటి?

సత్య- తురక వెధవ! దున్నపోతు! వాడికా నేను చిక్కేది? చెప్పమంటారు మీకేం!

దుర్గ- (నవ్వుతో) యేంచేశాడు? మొదటినుంచి అంతా చెప్పు.

సత్యం- యేంచేశాడా? అక్కడికి వెళ్ళి- తెలుస్తుంది.

సూర్య- (నవ్వుతో) యెట్లా తెలుస్తుంది? యీ పెళ్ళిముసుగును చూసి.........

అమ్మ- (నవ్వుతో) యిదెక్కడిగోల.........

సత్యం- మీకేం? మీకు నవ్వుగానే వుంటుంది! నెన్నమనిమాత్రం బతిమాలుకోడం తెలుసు.

సూర్య- మనం యింక వ్యారుకోగూడదు.

కన- యెంతమాత్రం వ్యారుకోకూడదు. యిప్పుడు దీన్నయింది యింకాసేపటికి......

దుర్గ- దాన్నేగనక సరిపోయింది. మనన్నెవరినన్నా అయితే...

సచ్చి- హిందూధర్మాన్నంతా మంట గలిపారు. యిట్లానే. హిందూ పాతివ్రత్యాన్నంతా పాడుచేశారు...యీ మ్లేచ్ఛులు.

అమ్మ- యేం చేద్దాం?

సూర్య- అందరం వొకటిగా వెళ్ళి......

(తురకజవాను మళ్ళీ వొచ్చాడు.)

తుర- యీ బోగంది మాసర్దారు మాటచెప్పడానికి దగ్గరికివొస్తే, అయన్ని మొహంమీద కొట్టి, వుమ్మేసి వొచ్చింది.

యిదంతా మీరు కలిసి చేయించిన పని. మీరు రాజ ద్రోహులు. పన్నెండు గంటల్లోగా, యీరాత్రి, దీన్ని, ఆయన దగ్గిరికి నెమ్మదిగా పంపించాలి. పంపకపోతే, యిక్కడున్న ఆడవాళ్ళని నౌకర్లు తీసుకుపోతారు. తక్కిన వాళ్ళందరినీ ఖైదుచేస్తాము. మీ ప్రాణాలకి మేము జవాబుదారికాదు. అందాకా ఒక్కరూ యిక్క ణ్ణించి కదలడానికి వీల్లేదు. పన్నెండింటికి మళ్ళీవొస్తాను.

(వెళ్లిపోతున్నాడు.)

సచ్చి- సాయేబుగారూ, వొక్కనిమిషం ఆగండి.

అమ్మ- మేమేంచెయ్యగలం?

దుర్గ- దానికీ మాకు సంబంధమేమిటి?

సచ్చి- అది రాకపోతే మమ్మనెందుకు కయిదు? తీసికెళ్ళండి మే మేం వొద్దన్నామా!

కన- మేము గతిలేక అది కూచున్న బండిలో యెక్కవలసి వొచ్చింది. కాని అదెవరు మేమెవరు?

తుర- మాసర్దార్ దొంగ కాదు. చాలా మర్యాదస్తులు. అది తెలీటంలేదు? రానన్నవాళ్ళని బలవంతం చెయ్యదన్ని మీరే దాన్ని యిష్టపడేట్టు చేసి పంపాలి.

దుర్గ- పోనీ వెళ్ళవే!

అమ్మ- అవును. వెళ్ళు.

సత్యం- నేనా వెళ్లేది?

సచ్చి- (జవానుతో) చూశావా మరి!

అమ్మ- నీ పెంకెతనంవొల్ల మాకిబ్బంది వొచ్చిందికద!

దుర్గ- యింత పట్టు పనికిరాదు యెవరికీ.

సత్యం— నేనే వెళ్ళేది?

(జవాను వెడుతున్నాడు.)

అమ్మ- మామూలుగా నలన! తెలీనివాళ్ళదగ్గిరికి వెళ్ళు. మా దేవుగారు! బొబ్బిలి. నీవంటివాళ్ళని——.

దుర్గ- సరేలెండి. యిప్పుడేం చేద్దాం?

కన- చేసేదేముంది? అది వెళ్ళితీరాలి. వెళ్ళకపోతే ఆయన వొప్పుకోడు. అన్నంతా చేసి తీరతాడు.

దుర్గ- యింతమందికి తనవల్ల హానికలుగుతోవుంటే, అదిమాత్రం చూస్తో వూరుకుంటుందా?

సత్యం- ఆ పశువు దగ్గిరికి, రాజద్రోహి దగ్గిరికి- నేను వెళ్ళను నా ప్రాణంపోయినా నేను వెళ్ళను.

కన- ఒక్క ప్రాణం కాదు.

అమ్మ- యిద్దరు పతివ్రతాస్త్రీల మానాలు——

సత్యం- నాసంగతి?........

దుర్గ- యిట్లాంటిదాంతో ప్రయాణం చేసినఫలం. మన మేంచేశా మని మనకీగతి! దీనిమీద వాడికి కన్ను పడడమేం? మధ్య మనని బెదిరించడమేం? మనకీ దీనికీ సంబంధ మేమిటి?

సచ్చి- జయ్ శీతారామ్! మీ అందరికీ మతిపోయిందా? దాని కున్న బుద్ధి మీకుంటే యింకేంకావాలి? దేశభక్తిచేత ఆవేశపడి అట్లా అన్నదేగాని, మన అందరి ప్రాణాలూ పోతోవుంటే చూస్తో వూరుకుంటుందా? తన ఫలహారా లన్నీ మనకి పెట్టలేదూ? యెటువంటి హృదయం దానిది! దాన్ని తిట్టి వృథాగా కోపం తెప్పించకండి.

అమ్మ- అవును. భోగంవాళ్ళకున్న దయా, ప్రేమా, కులస్త్రీల మనుకునే వాళ్ళకి వుండనే వుండవు.

సత్యం- యేమయినా సరే నేనీపని తొప్పుకోను. పదివేలసార్లు నన్నూ మిమ్మల్నీ, యీ లోకాన్నంతా చంపినా సరే.

సచ్చి- పుట్టినతరవాత యీ లోకంలో అంత స్వార్థం వుండకూడదు. యింతకీ నాసంగతేమిటంటావు గాని, మా అందరి సంగతీ ఆలోచించవు. అన్ని ఆత్మలూ వొకటే. నీఆత్మ యెట్లాంటిదో మావీ అట్లాంటివి కావా? ఒక్క ఆత్మ కోసం కష్టపడకూడదూ, యిన్ని ఆత్మలకోసం? అందులో నీకు సౌఖ్యమేముంది! మా ప్రాణాలే పోతున్నాయి. మేమందరమూ చేసే లోకోపకారమంతా ఆగిపోతుంది. నీవు చేసే వుపకారమా సాగుతూనే వుంటుంది. యింతలో పోయిందేమిటి? "పరోపకారార్థమిదం శరీరం" అనేదానికంటె గొప్ప ఆదర్శమున్నదా? యెందుకాలోచిస్తావు? యెందరు మహాపతివ్రతలు వారి శరీరాలిచ్చేశారు, యితరుల వుపయోగార్థం? 'మనది కాదనుకోవాలి. యీ శరీరాన్ని మలినం చేస్తారుగాని, ఆత్మనేం చెయ్యలేదుకదా? కావలసింది కీర్తి. మాకు సహాయంచేస్తే, వొచ్చే కీర్తికంటె నీపాపిష్టి జన్మ కెక్కువేంకావాలి? భగవద్గీతల్లో శ్రీకృష్ణభగవానుడన్నదేమిటి? కార్యం ఫలితాని కాశించకుండా చెయ్యాలి. 'ఓయీ, అర్జునా, యీ దేహాము అనిత్యము. ఆత్మ నిత్యము. ఆత్మనంటేది పరోపకారం చేశామనే సంతుష్టి.' నువ్వు నా బిడ్డవి. నేను సర్వం త్యజించి, అద్వైతపద

విని పొందిన యోగిని. నన్నేంచేసినా నాకు భయంలేదు. సుఖదుఃఖాలూ, పుణ్యపాపాలూ అన్నీ ఒకటే నాకు. నామాట వినకపోతే నీకు గతులుండవు. వింటే జన్మ రాహిత్యమవుతుంది నీకు. శరీర మేంచేసినా లక్ష్యం లేక పోవడమే, అహం నాశనము కావడమే, నీతీ అవినీతీ, లేకపోవడమే, ఉత్కృష్టమైన వేదాంతము. ఏదు తురక, ఏదు బ్రాహ్మడు, ఏదు దేశభక్తుడు, ఏదు దేశద్రోహి అనుకోవడము, అవివేకము, మాయ. అంత ఆత్మ ఒకటే. సృష్టి కారకుడు ఆ పరమాత్మ, యిన్ని మూర్తులై సృష్టిస్తున్నాడు. యీ భేదబుద్ధి పాటించడము అజ్ఞానము. ఆ తురకను నిందించడం, పనికిరాడనడం, యీశ్వరుణ్ణి నిందించినట్లే! మీకులం ఉత్కృష్టమైన కులం. భేదం పాటించకుండా ప్రతివాడికీ వుప యోగపడుతుంది. దానికొరకే ఋషులు యోచించి మిమ్మల్ని యేర్పరిచారు. సనాతనధర్మంలో. తెలుస్తోందా?

సత్యం- తెలుస్తోంది......కొంచెంగా—

దుర్గ- యిట్లాంటి పనులు నువ్వు చెయ్యలా, యిదివరకు?

సత్యం- లేదు.

దుర్గ- అబద్ధాలెందుకు చెపుతావు? నావంటివాళ్ళకే తప్పలేదు. మొదట మా ఆయన మీదా నాకిష్టంలేదు. నోరు మూసుకు వూరుకోలా నేను మరి?

సత్యం- నాకట్లాంటి కర్మమెందుకు? నాకిష్టంలేనివాణ్ణి పొమ్మంటాను. అందుకనే యీ బలవంతం నాకు కష్టంగా కన

పడుతోంది. యిట్లా బలవంతం చెయ్యబడడం మీకు అలవాటు గనక సులభంగా కనబడుతోంది మీకు.

దుర్గ- మళ్ళీ తప్పుతుందా? భర్త అయినాక, యిష్టమున్నా లేక పోయినా, లోబడితీరాలి.

(లోపల గంట)

అమ్మ- పదకొండున్నర. యింకా యేం తేలలేదు. యీ యిద్దరినీ లాక్కెళ్ళడమే అయితే యెట్లాగో సహించవొచ్చు.

కన- (సత్యంతో) యిదిగో యేమే! విను. యెట్లానూ నీకు అదితప్పదు. మర్యాదగా వెళ్ళకపోతే, బలవంతం తప్పదు. పైగా యీ కోపముతో తరువాత చంపేస్తారు. దాని బదులు యీకాస్త కెందుకు గోలచేస్తావు? యేం? అరిగిపోతావా? బతికుంటే వచ్చే సౌఖ్యాలు తెలుసుకో. చస్తే యింకేముంది?

సత్యం- మీకే యిటువంటి యిబ్బంది తటస్థిస్తే!

కన- ఆనాలుగు నిముషాలూ కళ్ళుమూసుకుంటూ! సరేనా?

సత్యం- చెపితినిగా! పెళ్ళియివవాళ్ళకిది అలవాటని! అట్లా శరీరాలు మొగవాళ్ళకి యిష్టంలేకపోయినా వొప్పచెప్పెయ్యడం!

దుర్గ- ఆ సరదారుడు మర్యాదస్తుడే, మధ్య దీనికొచ్చిందిగాని! ముగ్గురం ఆడవాళ్ళముందే భోగందాన్నే యేరుకొన్నాడు. యింకెవరి మీదన్నా కన్నేస్తే, యింకేమన్నా వుందా? అయినా తప్పేదా? నోరుమూసుకుని......

కన- భోగంముండలకి పాతివ్రత్యం వొచ్చిందికద!

సచ్చి- అమ్మాయీ! నీకు భయమెందుకు? పూరికే పంపు తాడా, యేం ముస్తు చెప్పుతుండా, అంటె నాప్పవాడు! యీయన్ని సంతోషపెట్టిన సంగతి, యీయన నీకోసం యింతి ఆసించిన సంగతి తెలిసి యింకి నీ ఐశ్వర్యం తెలుసుకో! పాదుషా దర్శనం కూడా అవుతుంది. అప్పుడు యింక మాతో మాట్లాడుతావా? అంతె అదృష్టాన్ని ......

సత్యం- అంత అదృష్టాన్ని యింకెవరికన్నా యిప్పించండి, నా కొద్దు.

కన- యెంతమంది పతివ్రతలు మానాన్ని త్యాగంచేశారు కారు? స్త్రీజీవనమంటనే త్యాగం. యితరుల కోసం త్యాగానికేగా స్త్రీ! యెంత పుణ్యం పురుషుడికి త్యాగంచేసియున్నాడం?

దుర్గ- పోనీ, కులస్త్రీ అయితే. అనుకోవచ్చు- యివాల పు మిటనీ, పిల్లలనీ.

సత్యం- మీకెవరూ లేరుగా!

సచ్చి- వేశ్యకు కూడా యింతమాత్రం తెలివి లేకపోవడం ఆశ్చర్యంగావుంది. కులస్త్రీలయితే సరే శుద్ధ అవివేకులు. వత్సా! నేను వుపదేశించేస్తున్నా విను. ప్రేమతత్వం. జగమంతా ప్రేమమయం. ప్రేమ సృష్టికి మూలకారణం. ఆలోచించు, ప్రేమ లేకపోతే సృష్టి కూడా నిలవకుండా ఆగిపోతుంది. ప్రేమని నిరాకరించడంకన్న మహాపాపం లేదు.

సత్యం- మీకూ అంతేనా?

అమ్మ- పోనీ, యిది విను. ఆతురకాడికి బొబ్బిలి మజా చూపించు. బొబ్బిలి బోగందాని ముందు యే తురక సానులూ పనికిరారని తెలిపించు.

సత్యం- బొబ్బిలి బోగంది చూపించింది తన సంగతి తురకవాడి దవడమీద.

(తురక జవాను వొచ్చాడు.)

తుర- యేం ?

సత్య- నేను రాను.

సదా- (సూర్యప్రకాశంతో) యింక మాచాత కాదు. మీకే మన్నా తోంస్తాని.

సూర్య- (ఆలోచిస్తూ) సత్యం నాకేం చెప్పాలో తోచక వూరు కున్నా యిందాక్కించి. కాని ప్రాణంకంటె యెక్కు వేమిటి ? మా అందరి కొంపలూ ముంచేట్టున్నావు. నేను చెపుతున్నా వెళ్లు. మమ్మన్నందరినీ చంపడానికి నీకేమీ హక్కు లేదు. వెళ్ళు. వెళ్ళకపోతే, యీ జన్మంలో నేనింక నీమొహం చూడను.

(సత్యం తురకజవానుతో వెళ్ళిపోయింది)

సచ్చి- (సూర్యప్రకాశంతో) యీ వుపకారం యెన్నటికీ మరిచి పోము.

దుర్గ- అమ్మా ! బతికాము.

కన- వుండు వుండు. అప్పుడే ? చివరదాకా వుంటుందో——

సూర్య- అంతే ? నేను వెళ్ళమన్న తరవాత. మళ్ళీరావడమే ?

కన- ఆడదాన్ని అట్లా వొంచే మొగాడే లేకపోతే యింకేమన్నా వుందా ?

సూర్య- పాపం, మన ప్రాణాలకోసం, దాన్ని అవిఘ్నంగా...
దుర్గ- దిగులెందుకు? అంతబాగావున్నాడు ఆ సరదారు? అంత
కంటే మంచివాడు దొరుకుతాడా యేమిటి దానికి?
సూర్య- యింకెవరికి గాని-
అమ్మ- పాపం, చివరికి ఆ తురకాడిదగ్గిరికి వెళ్ళేరాత రాశివుంది
దానికి? మనమేం చేస్తాం?
సదా- యెంతకష్టపడుతోందో? యేంచేస్తాం మరి? అంతా
యీశ్వరమాయ జయ్ శీతారామ్.

(తెరపడింది.)

మూడో రంగం

(రోడ్డుప్రక్కన చెట్టుకింద అందరూ కూచునివున్నారు. సత్యం మాత్రం దూరంగా కూచునివుంది. మధ్యాహ్నం పన్నెండు గంటలు......సత్యం రూపం మారిపోయింది. జుట్టు రేగింది. మొహంమీద కన్నీళ్ళమచ్చలు.)
అమ్మ- వూరింకా యెంతదూరం వుందోయ్?
బండి- అయిదు మైళ్లు.
దుర్గ- ఇంక ఫలహారాలు చెయ్యవోచ్చు.
(సత్యంతప్ప తక్కినవాళ్ళందరూ, మూటలు బయిటికి తీసి, విప్పుకుంటున్నారు.)
బండి- (సత్యంతో) నువ్వేం తెచ్చుకోలేదూ?
సత్యం- లేదు. నాగోలలో నాకు తిండి జ్ఞాపకముందా? అయినా
నాకింక తిండెందుకు? యీదేహాన్ని కాల్చినా చేసిన

పాపం పోదు. ఆ వెధవ, రాక్షసి, పశువు, వాడికి.....

బండి- ఆకలిగా లేదు ?

సత్యం- మండిపోతోంది. మండనీ కొంతపాపమన్నా......

బండి- పాపం, యీమె కాకలిగావున్నది టండీ.

(యెవరూ వినిపించుకోరు. రెండు నిమషాలు మాటల్లేవు.)

దుర్గ- నేను యీ పేలపిండి మాత్రం, యెవరినో అడిగి తెచ్చుకున్నాను. యీ రెట్టె వొద్దంటోవుంటే బలవంతంగా యిచ్చారు. వాళ్ళంత ప్రేమతో యిచ్చింది యింకోళ్ళ కియ్యనా ?

కన- మా అబ్బాయికని యీ మిఠాయి తెచ్చాను. యేమీ మిగలదు.

సచ్చి- మా శిష్యులిస్తే యీపళ్ళు తెచ్చుకున్నా. యివిప్రసాదం. వీటిని అట్లాంటివాళ్ళని తిననియ్యకూడదు. కాళ్లు పడిపోతాయి, తింటే. తురకవాడి......

సూర్య- నేనుమాత్రం యేం చెయ్యను, పాపం, పాపం !

కన- అబ్బా ! అందరం ఒకబండిలో యెక్కడమే సిగ్గుచేటు తురకదాని సాపత్యం...... యీ ఘోరపాప మెట్లా వొదులుతుందో ?

అమ్మ- అందరం యిక్కడ బ్రాహ్మలమే ! మనం తింటోవుంటే శూద్రులు కొంచెం కనబడకుండా కూచుంటే బావుంటుంది.

దుర్గ- అక్కడే ఆ తురకాడితో వుండిపోతే యెంత బావుండేది ? యింకోవూరికొచ్చి అక్కడ నిర్మలమైనవాళ్ళని పాడు చెయ్యడానికి కదూ ?

(మాధవుడు లడ్డుండ తీసుకుని లేస్తున్నాడు.)

కన- యెక్కడికి ?

(సత్యంవేపు చూపుతున్నాడు.)

కన- ఛా, బాబూ ! యిద్యాకు మంచిదికాదు.

మాధ- నిన్న మనకియ్యలా ?

కన- యెవరికోస మిస్తుంది, బ్రాహ్మలకి ? దానివేపు నెళ్ళకు.

(సత్యం యేడుస్తోంది)

సచ్చి- పాపం, ఆ తురకవాణ్ణి తలుచుకుని యేడుస్తోంది.

దుర్గ- కాదు, సిగ్గు. మన మొహాలు మళ్ళీ యెట్లాచూస్తుంది; ఆ పాడుపనిచేసి ?

అమ్మ- భోగందయినా, కులం అనేది పోయింతరవాత......

(సత్యం పడిపోయింది)

బండి- కొంచెం నీళ్ళండీ, నీళ్ళు.

సచ్చి- నాలుగే గ్లాసులున్నాయి. యెవరిస్తారు దానికి? ఆ తురక యెంగిలి కూడాను ! మనమేం చెయ్యగలం ? యీశ్వర మాయ. జయ్ శీతారాం.

కన- అది చేసుకున్న ఖర్మం. యిట్లానన్నా కొంత, అనుభవిస్తే వొచ్చేసారి మంచి జన్మమన్నా వొస్తుంది.

సచ్చి- యెన్ని యిట్లాంటి పాపాలుచేసి యెత్తిందో, యీ పాడు జన్మ ?

దుర్గ- మొదట బొట్టుచేసిందిగాని, మొదటనించీ యిష్టమే ఆ తురకాణ్ణి చూస్తే.

కన- దీంతో వొకే బండిలో వూళ్లో కెట్లా వెడతాము? యెవరన్నా చూస్తే? దీనిసంగతి అందరికీ తెలిసివుంటుంది యింకేమన్నావుందా?

దుర్గ- అవును. దీన్ని ఇక్కడేవుంచండి. దాన్నియెత్తి లోపల పెట్టేదెవరు?

అమ్ము- అవును. బండిలో దీనికి పడుకోడానికి చోటెక్కడుంది? యేమోయీ బండిఅతనూ, నీకు నీ బాడుగొచ్చిందా?

బండి- ఆ.

సచ్చి- సరే. బళ్లెక్కండి. దానికర్మం బావుంటే, దోవపోయేవాడెవడన్నా, దీనిసంగతి తెలీక, గొంతుకలో నీళ్లుపోస్తాడు.

బండి- ఆమె పెట్టివుందండి బండిలో.

సూర్య- ఆ నగలూ, చీరెలూ నేనిచ్చినవే! వృథా.

అమ్ము- అయినా యింక దానికెందుకు? నడిచి వెనక్కి తురకాడి దగ్గిరికి పోవడానికే యీ యెత్తు వేసింది.

కన- మనకర్మం బావుండబట్టి మనకే చావుతప్పి బయిటపడ్డాం. మనం చేసుకున్న పుణ్యం.

సచ్చి- భోగం దెయ్యాన్ని వొదుల్చుకున్నాం. జయ్ శీతారామ్.

(తెర పడింది.)



శివం

నాటకంలో వచ్చేవాళ్లు

1 వెంకటేశ్వర్లుగారు — ప్లీడరు, ఛైర్మన్.
2 మహాలక్ష్మమ్మ — తల్లి.
3 సుందరమ్మ — భార్య.
4 హనుమంతరావు — బావమరది.
5 పంతులు — కొడుకు.
6 సుశీల — కూతురు, వితంతువు.
7 శివం — సుశీల స్నేహితుడు.
8 నారాయణరావునాయుడు — కన్ట్రాక్టరు.
9 కాంతమ్మ — నాయుడు కూతురు.
10 బండివాడూ — చాకలాడూ.

శివం

(మధ్యాహ్నం నాలుగుగంటలు. వెంకటేశ్వర్లు గారి యింట్లో ముందు పెద్దహాలు. బైటవేపు వరండాలోనించి తలుపు. దానికెదురుగుండా యింట్లోకితలుపు. రెండో చివర వెంకటేశ్వర్లు గారి ఆఫీసుబల్లా, బీరువాలూ, బల్లమీద కాయితాలు, బీరువా నిండా పుస్తకాలు. గోడెలక్క గిరుమడిమీద విష్ణూ, విక్టోరియా రాణీ, సరస్వతీ, యెవరోవారా, లా కాలేజిగ్రూపూ, ఫ్రాలుతో అల్లిన చిలకా, పటాలు, అమృతాంజనం కాలెండరూ, పెద్ద గడియారం, బల్లకోకవేపు వెంకటేశ్వర్లుగారి పెద్దకుర్చీ, రెండోవేపు మూడు చిన్నకుర్చీలూ, వాటిపక్కన వొక కూచున్నే బల్లా.

యింట్లోకివెళ్లే గుమ్మంలో లోపలగా మహాలక్ష్మమ్మ కూచునివుంది. ఆమెకి అరవైయేళ్ళు. విధంతువ. నెత్తిమీద ముసుగు. మూతగిన్నెలో పత్తిపెట్టుకుని వొత్తులు చేసుకుంటోంది. ఆగుమ్మంపక్కనే హాలులో సుందరమ్మ కూచునివుంది. ఆమెకి ముప్ఫైఅయిదేళ్లు. చామంచాయ పళ్ళెత్తు. జడేసి చుట్టచుట్టింది. జుట్టు రేగింది. కొంచెముగా బట్టతల. బొత్తాం రవిక; చీర మోకాళ్లపైకి యెగదీసి గోక్కుంటోంది. పమిట, సన్నగా, యెగలాక్కుపోయి, మధ్యగా వేళ్ళాడుతోంది.

బల్లమీద హనుమంతరావు కూచున్నాడు, ముప్ఫై యేళ్ళుదాటాయి. సన్నని, నల్లనివొళ్లు, మీసాలు, జుట్టూ, గొరిగించి, పిలక. చెరిగిపోయిన గంధం అక్షింతలూ, మొహాన. భుజంమీద అంగోస్త్రం, తొడలపైన పీక్కుపోయ్యే గుడ్డ.

వొంటికి చెమటలేదు, కాని విసురుకుంటున్నాడు. బల్లమీద కాయితాలుపెట్టుకొని రాస్తో, కుర్చీలో, వెంకటేశ్వర్లుగారు కూచున్నారు అయనకి నలభై యేళ్ళు, పొట్టిగా కత్తిరించినతల, [illegible] ప్రవాహినా [illegible] పిలకా, గుండ్రని లావు వొళ్ళు, మొహాన చుక్క, కత్తిరించిన మీసాలు, చెంగావిపంచ, చొక్కాలేదు. వొంటిమీద చమటలూర్లు.)

హను- శాగా, యింగోడు వాళ్ళరు [illegible] వ్రాదా?

సుంద- నాకేం తెలేదు.

హను- [illegible] ? [illegible] ! [illegible] యీ [illegible].

సుంద- నీకేం నాయినా! [illegible] మూర్తమవుతుంది. యెవరికి చెప్పిస్తు!

హను- బాసట్లోతోగా! ఏమూళ్ళో?

సుహా- అవును, ఆగ్రాయి వొక్కటియా నే చెప్తాను. సుందరం మొగాడుకు పనిలేక!

హను- నేను తేలింపా బాపతేంటోసుందరి? అసేనాళ్ళ మిరాటికి డుంటుంది, వ్యారగాయులూ అవే పెట్టాలి.

సుంద- మంచినీకు వుద్యోగం కావడం అదీనేమయింది? వాళ్ళరు పర్రియాణమంటున్నావు?

సుహా- వెంకన్నమన్న సంపాయించాను వుద్యోగం, యిప్పుడు సంపాదించపోతాడు! నాకూ అలిసిన వుద్యోగాలే. రేపు పెళ్ళిమొస్తుంది, యీనాటికి. యేంచేస్తాడో యీయన గాడు?

హాను- అదంతా మాబావ చూస్తానన్నాడు లెక్కా. బావవుండగా నాకింకేం ?

(రెండునిమిషాలు కూచున్నారు, మాట్లాడకుండా. వెంకటేశ్వర్లుగారు కలం కిందపెట్టి, నిట్టూర్పువిడిచి, వొళ్ళు విరుచుకున్నారు.)

వెంక- వెధవచాకిరి ! జీతమా బత్యమా ! యెవరికిమెప్పు, యెంత చేసినా ?

హాను- అట్లా అనకు బావా! అందరూ యింతమంచి చైర్మన్ని యెరగమనేవాళ్ళే!

వెంక- పోదూ! అంతా ముఖస్తుతి! వీళ్ల సంగతి నాకు తెలీదు ? యెవరురాక్కడ !

[యెవరూ పలకరు.]

చూడు, వొక్కవెధవవుంటాడేమో ! వీళ్లలో వొకణ్ణి డిస్మిస్ చేస్తేనేగాని బుద్ధిరాదు.

హాను- నీవు పడివుండమంటే, శానిటరీ యిన్స్పెక్టరుకాణ్ణించి పడివుండవలసిందేకదూ, యేంజుల్మానావేసినా !

వెంక- యెవడికోసం ? నోరుమూసుకుని. శానిటరీ యిన్స్పెక్టరయితేనేం, మానేజరయితేనేం ?

హాను- బలే వుద్యోగం బావా ? యెట్లా సంపాదించావోగాని ! యింత హోదా యెవరికీ వుండదనుకో !

వెంక- పోదూ ! పాడు హోదా యెవడి క్కావాలి ? వొచ్చే యెలక్షనికి స్టాండవను.

హాను- అదేమిటిబావా ? అట్లాఅనకు. నువ్వే చైర్మనుకావాలి. నీఅంత చాతైనమనిషి యీ వూళ్లోకాదు జిల్లాల

లేపకపోతే, [illegible] ఎవరి కోసం [illegible] పోయాయిలే. నీ కూతురికి [illegible] [illegible] [illegible] వెళ్ళిపోదా లేదు.

సుంద- యిదివరకే కంటేనా. [illegible] పోయింది. మొదట సుశీలను ఇప్పుడే పంపించినప్పుడే, సరే అనుకొంది. [illegible]పాలు వచ్చాయి. [illegible] [illegible]లో [illegible]రు చదవ [illegible] [illegible] [illegible] [illegible], [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] యీ [illegible] యీసారి [illegible] [illegible] [illegible] ? దానికా చదువులేక పోతే పోయిందేమి!

హను- (సుందరమ్మతో) [illegible] [illegible] [illegible].

వెంక- (సుందరమ్మతో) [illegible] [illegible] [illegible] [illegible] అగ్రహారాలని, నేను [illegible] [illegible] [illegible] కూచోపెట్టి పాట చేయిస్తున్నానా? [illegible] [illegible] లేకపోతే యెవడేడిశాడు? ప్రిన్సిపల్సుండాలి, ప్రధానం. అందరి మల్లే పిరికివాణ్ణా నేనుకూడా! ఆడవాళ్ళని యెందుకు చదివించకూడదూ? ఇంగ్లీషు ఆడవాళ్ళు ఎక్కడెక్కడో యెంతెంత చదువులు చదివి ఆడవాళ్ళై, మన కళ్ళ ముందరే యెంతెంత ఉపకారాలు చేస్తున్నారు! మన వాళ్ళకి సిగ్గా, బిడియం, పుంటుగా? వాళ్ళని వెనక నించి [illegible], జబ్బు చెయ్యగానే వాళ్ళకా [illegible] [illegible]. మనవాళ్ళే [illegible]యితే, మాలపిళ్ళ గొంతుకల్లో పోశారని, జబ్బు నయంచేసుకోని, యీషవకర్లేదుగా!

లోకం తల్లకిందులవనీ, నన్ను వూళ్ళోంచి తరిమెయ్యనీ, నేనుమాత్రం నేను తలుచుకున్నది చేసేతీరతాను. నలుగురూ యేమనుకుంటున్నారో అని సిగ్గు, యింగితం ఆలోచన లేదుగావును! యీ మర్యాదా, ప్రతిష్ఠా అనే మాటలు చూస్తేనే వొళ్ళు మండిపోతుంది.

భాను. యెదన్నా సందు దొరికేసరి యీ మనుష్యులకి, యెట్లా నన్నా వంకలు పెట్టాలని! పిల్లని చదివించడంకూడా పాపమే.

వెంక- పెద్దది చదువుకుంటోందంటే, దానికన్ని దుర్గుణాలున్నా యన్నమాటే! ఓ అంటే నా రాక, బయిటికి తొంగి చూడని పతివ్రతలందరూ, గదుల్లో చేసే పనులో!

మహా- కడుపుమంట వాళ్ళక్కి, వొకరు బాగుపడి పోతున్నారని, తమకుమల్లే ముసుగేసుకుని మూల కూచోలేదనీ! మాణిక్యమంటి బిడ్డ దానికేం? యెన్నడన్నా యెదురు చెప్పిందా? చదువుకూడా మానేసి, యింట్లో వుండమంటే, సరే అనలేదూ, యెంత కష్టంగావున్నా తనకి!

భాను- సుశీల నన్నవాళ్ళ నోట్లో పురుగు పుడుతుంది.

(బయిట చెప్పుల చప్పుడు. చప్పున లేచి సుందరమ్మ లోపలికి వెళ్ళింది. నారాయణరావునాయుడు వొచ్చాడు. కారు నలుపు. గుండ్రని శరీరం, కొంచెంగా బొర్రి. గిరజాలు, కొంచెం నెరిసిన మీసాలు. కిందిపెదిమ జిడ్డుగా కనపడుతోంది. నిలువుబొట్టు. షర్టూ, మల్లూ, జరీవుత్తరియ్యం, వేసుకున్నాడు. గుమ్మంలో చెప్పులు విడిచి, కర్రిక్కడే పెట్టి వొచ్చాడు. వెంకటేశ్వర్లుగారికి నమస్కారం చేశాడు. వెంకటేశ్వర్లుగారు తల

వ్రాయించి కుర్చీవేస్తు చూశారు. తన వాంటివేళ్ళు యిబ్బందిగా చూసుకుని, హనుమంతరావుకి షేక్ హేండ్ చేశాడు. అతను యింట్లోకి వెళ్లాడు నాయుడు కూడా మన్నాడు. హనుమంతరావు ... ఆహారం తెచ్చి ... వెంకటేశ్వర్లుగారు వేసుకున్నారు.)

నారా- మీతో ఏకాంతంగా కొంచెం మాట్లాడాలి.

(వెంకటేశ్వర్లుగారు హనుమంతరావువంక చూశాడు. అతను వెళ్ళిపోయినాడు.)

నారా- మరి యేమాలోచించారండి?

వెంక- ఆలోచించేందు కేముందండి? వాణ్ణి పిలిచి మున్సిగ్గా మందలించా.

నారా- మరిదేమీ మారినట్టు లేదు. యీవాళ మళ్ళీ వొచ్చాడు. మళ్ళీ రేపు మాయింటికి......

వెంక- అంతకంటె యేం చెయ్యనండి? చిన్నవాడా చితకవాడా తొయ్యిచేసుకోడానికి? వాడికి బుద్ధివుండాలిగాని, నేనేం చెయ్యను? మీరు చెప్పండి? యింటో తాళం వెయ్య లేంగదా!

నారా- మరి నా సంగతి ఆలోచించండి. రేపు మా పినతండ్రి కొడుకూ అతనిభార్యా వొస్తున్నారు. యీ ప్రకారం, మీ అబ్బాయి ఘోషాయింటో దూరబడితే, నాపరువ్రా ప్రతిష్టా, కులం, గోత్రం, నిలవాలా? యెన్నాళ్లని వూరుకోనండి?

వెంక- మీరొక్కరే కాదు. వాడిమీద అనేక ఫిర్యాదులయి నాయి. శుద్ధ రౌడీ అయినాడు. వాడిమూలంగా నాకు

వున్నాళ్ళ తలెత్తుకొని తిరగడానికి సిగ్గేస్తోంది. నాకు స్వాధీన మేమాత్రమూ కాదు యేంచెయ్యాను చెప్పండి?

నారా- అట్లా అంటే యెట్లానండీ? మీ అబ్బాయి అని......

వెంక- పోనీ, మీ రెందుకు రానిస్తారు లోపలికి? నేనేమీ అనను. మా అబ్బాయిఅని యేమాత్రం చూడకండి. యిట్లాంటి వాట్లోనా? గుమ్మంలోకొస్తే గెంటండి.

నారా- అది యీ స్వాతంత్ర్యో యెవరితరమూ కాదండి. అజ్ఞా జన్మ్యా వొచ్చిందంటే, తక్కిన ఆడవాళ్ళకున్నూడా మాటదక్కనీరు. పోలీసువాళ్ళకే భయం వాళ్ళని___

వెంక- యిక నేనుమాత్రం యేంచెయ్యను? మీ అమ్మాయిని కట్టుదిట్టం చెయ్యరాదూ?

నారా- మా అమ్మాయి మంచిదే. యెన్నడూ ఘురగదు యిట్లాంటిది. గోషానించి బయిటికి రానిస్తే దానికేం తెలుసు? యెట్లా కన్నెశాస్త్రీ మరి! అప్పటికీ బయిటికి తొంగి చూడొద్దని చెపుతూనేవుంటా. లోపల వున్నంత సేపేగాని, బయిటికొస్తే పరువేమున్నదండీ ఆడదానికి?

వెంక- అవునండి బయిటికి వొచ్చికూడా మానం నిలుపుకోడం ఆ దొరసానులకేగాని, మనవాళ్ళకి చాతకాదండి. బయిటికొస్తే యేముంది? పతివ్రతలు కాదండి?

నారా- మరి మొగవాడు నిలవనిస్తేగా! మళ్లీ మీటింగుల్లో చెపుతారండి, మాతృసమానులని, లక్ష్మీఅవతారాలని బయిటికొచ్చి, దోవనపొయ్యే వాళ్ళమీదంతా కళ్ళ నండి. యిదండి యీ దేశంలో స్త్రీలమర్యాద! ఘోషాలోనే యిట్లా దొరపడుతూవుంటే.

వెంక- మీ అమ్మాయి వా[illegible] సౌమ్య[illegible] !

నారా- అవును. ఏ[illegible].

వెంక- ఇంకే నాకు తెలీదండీ. [illegible], [illegible]

వా[illegible]. కాని, ఒకటి— [illegible],

మీ అమ్మాయికే [illegible]. [illegible] మంచిది.

నారా- మీరూ ఎవరితో ఏమీ అనకండి.

కాని [illegible] ......

వెంక- ఈ[illegible] చి[illegible]ను.

నారా- మ[illegible].

(వీధులో బండీ చప్పుడు)

వెంక- చిత్తం, చిత్తం

(నాయుడుగారు) వెడుతున్నారు. [illegible] సుంద
రమ్మ వొచ్చింది. గుమ్మంలోంచి [illegible]
బుట్టలగా తీసుకొచ్చాడు. సుందరమ్మ [illegible])

సుంద- ఇదేమిటి ! యీ ట్రంకు అమ్మాయిది కాదే ! యీ [illegible]
ఏమిటి ? ఎవరి సామానిది ?

బండి- అమ్మాయిగారిదేనండీ.

సుంద- సరే, లోపల పెట్టు.

(వైట బూడ్సుల చప్పుడు. ప్రవేశం సుశీల. వెనకాల శివప్రకాశం. సుశీలకి ఇరవై రెండేళ్లు. కాని వ[illegible]దేళ్ళ దానికన్నా చిన్నదానిలాగుంది. పొట్టి పలాచన [illegible]. చక్కని నుదురూ, జుట్టూ. అందంగా ముడివేసింది. [illegible], సూదులూ, పెట్టింది [illegible]. కళ్లకి సులోచనాలు. [illegible]లేమీ లేవు. ఫాస్సిరకంగా చక్కని లేసువేసిన పట్టుచీరె కట్టింది. మెడ

కనపడేటట్టు కత్తిరించిన జాకెట్టు. కాళ్ళకి బూడ్సులు. శివం సూటు, బూటు, వేశాడు. జేబులోంచి ఫౌంటెన్పెన్ను కనపడుతోంది. పొడుగు, చామంచాయ. సన్నమీసాలు. ఉంగారాల క్రాఫు. కొంచెం వొంగుతాడు. మెల్లిగా మాట్లాడతాడు. సుశీల ముందు సుందరమ్మకి షేకాండిచ్చి, వెంకటేశ్వర్లుగారి దగ్గిరికి శివం చెయ్యిపట్టుకు తీసికెళ్ళి షేకాండు యిచ్చింది. వెంకటేశ్వర్లుగారూ సుందరమ్మా తెల్లపోయి చూస్తున్నారు.)

సుశీ- ఈయన మా కాలేజీలో ఫైనలియ్యరు స్టూడెంటు. మెడిసిన్లో మొదటిస్తు. ఇట్లానే నెమ్మదితోవుంటే, మనతో వారంరోజు లుండమని దింపాను, బలవంతంమీద.

వెంక- దయచెయ్యండి ఇట్లా.

(శివప్రకాశం కూచున్నాడు. గోడపక్కన వున్న కుర్చీ బల్లదగ్గిరికి జరుపుకున్నాడు. సుశీల అతని కుర్చీమీద చెయ్యి వేసి నుంచుంది.)

శివం- తమరీవ్వారు ఫైర్మనుటకదూ?

వెంక- అవును.

సుశీ- చాలా కొత్తసంగతులున్నాయి నానా, శివంతల్లో, శానిటేషన్, ఎపిడిమిక్సు వీటినిగురించి, మీరు నేర్చుకోవాలవన్నీ. చాలా పనికొస్తాయి.

(శివం, జేబుల్లో వెతుక్కొని వృత్తసిగరెట్టుపెట్టె తీసి, చూసి కింద పారేశాడు)

సుశీ- సిగరెట్లులేవా?

శివం- అయిపోయినాయి ఆఖరిది నువ్వే తీసుకొన్నావు యిందాక

సుశీ- పెట్టెలో వున్నాయిగా తాళం చెవులియ్యి తీసుకొస్తాను.

శివం- అవసరం లేదులెద్దూ.

(సుశీల కుర్చీ వెనకాలకెళ్ళి తాను చెప్పులేసుకుని, [illegible]మీద వొంగి, కోటుజేబులు తడుముతోంది. తాను చెప్పులు వేసుకొని లోపలికి పరుగెత్తుతోంది)

శివం- మెడికల్ డిపార్టుమెంటులో [illegible] చదువుకపోతే విలువ లేదండి.

వెంక- అట్లానేం ?

సుంద- పోస్ట్ ఏమిటండీ ?

వెంం- ఏదోలెండి, నీకెందుకు వూరుకో.

(శివంతో) మీరెవరంటె బ్రాహ్మలేనా ?

శివం- ఇంక డాక్టరయింతరవాత అవన్నీ యేమిటండి ? అంతా వొకటే. కత్తిపెట్టి కోస్తే, లోపల అందరికీ ఒకటే కనపడుతుంది. బ్రాహ్మడికి నెత్తురు యెక్కువ యెర్రగా వుంటుందనుకున్నారా, మాలాడి దానికంటె ?

వెంక- మేము డాక్టర్లముకాముగా మరి ?

శివం- ఎవరయితేనేం ? మళ్ళీ చదువుకున్నామంటారు. మీరు గొప్ప బ్రాహ్మలు. ఎన్నడూ మాంసము తినరు. మీరు రేపు చచ్చిపోయింతరవాత...

సుంద- ఛా, ఛా, !అదేమిటి అట్లా అనకూడదు......

శివం- ఏం ? చచ్చిపోరండీ, యీయన? యిప్పుడు ప్రస్నకాసిదు యిస్తే యింకొంచెంసేపటి కేముండను.

సుంద- ఏమిటండీ యీ అప్రాచకం ?

వెంక- నీకెందుకు వూరుకో.

శివం- ఏమంటున్నా ? అవును. కోస్తామనుకోండి. మాంసం తినక పోతే మాత్రం, లోపల అన్నీ వంకాయలుంటాయను కున్నారా ? గాజులుంటాయా ? మాంసంతిన్నా, కూర గాయలుతిన్నా అంతా మాంసమే ! ఇదంతా తెలివి తక్కువగాని యింకేంలేదు.

వెంక- పోనీ మాది తెలివితక్కువేగాని ......

శివం- ఎందుకు ! భోజనం విషయమేనా ! మీ నుదిటికి వంటింట్లో ఆ పెరుమ్మలో పెట్టడంకంటె, యీ బల్లమీద పెడితే చాలా సంతోషిస్తా. లేకపోతే, రిక్షాపున్న మొహమాటముకు పోతా. మీకేం యిబ్బంది చెయ్యనులెండి.

(సుశీలవొచ్చి, సిగరెట్టుపెట్టె శివంచేతికిచ్చింది. శివం వెలిగించుకున్నాడు. సుశీలకోటిచ్చాడు. వోస్తోంది.)

శివం- కొంచెం బయటికి వెళ్ళొస్తా. సాయంత్రమయింది.

సుశీ- నేనువొస్తాను. చాలామంచి చెరువుంది యీ ప్రాంతం. నువ్వు చూసితీరాలి. ముందు ఆబట్టలిప్పేసి, మొహం కడుక్కొవ్వూ ? ఇట్లారా లోపలికి !

సుంద- అమ్మాయీ, నువ్వెక్కడికే.

సుశీ- షికారెళ్ళొస్తా.

సుంద- మళ్ళీ యెప్పుడొస్తావు ?

సుశీ- మీయింట్లో ఎనిమిదిన్నరకిగా భోజనం. అప్పటికొస్తాలే.

(లోపలికి వెళ్ళిపోతున్నారు. సుందరమ్మా వెంకటేశ్వర్లూ ఒకరిమొహం ఒకరు తెల్లబోయి చూసుకుంటున్నారు.)

వెంక- ఏమిటిది ?

సుంద- ఇదేమిటి ?

వెంక- సుశీలేనా ?

సుంద- చెపితే విన్నారూ ?

వెంక- వాడెవరు ?

సుంద- ఏమో !

వెంక- ఇంట్లో యేమున్నాగానీ వీళ్ళని బయటికి చెప్పనీకూడదు. అరగంటలో వూరంతా మోగిపోతుంది.

సుంద- అవునవును. మరియెట్లా ?

వెంక- చెప్పు, దాంతో.

సుంద- చెపితే వినపడుతుందా ?

వెంక- ఇవతలికి పిలిచి గట్టిగా చెప్పు.

సుంద- నాకు తెలీదు, మీరే చెప్పండి.

వెంక- నేను పిలుస్తున్నానని రమ్మను.

సుంద- వాడుకూడా వస్తాడు.

వెంక- వస్తేనేం ? భయమా, రమ్మను — అట్లా కాదు. వొక్కర్తెనే రమ్మన్నానని చెప్పు.

సుంద- వాడిముందే ?

వెంక- ఆ. పో.

[సుందరమ్మ వెడుతోంది. వెంకటేశ్వర్లు ఆలోచిస్తూ కూచున్నాడు. చీకటవుతోంది. చాకలి దీపాలు వెలిగించి బల్లమీద వొక పెద్ద టేబిలులైటూ, గుమ్మం చివర పెద్ద హాంగింగులైటూ పెట్టి వెళ్ళాడు. అయిదు నిమషాల తరవాత సుశీలా, సుందరమ్మా వొచ్చారు. సుశీల జుట్టు దువ్వుకుని, మొహం కడుక్కుని, మొహాన పౌడరేసి వొచ్చింది. వెంకటేశ్వర్లుగారు, కోపంగా ఆశ్చర్యంగా, సుశీలకేసి, కళ్ళువిప్పి,

రెప్పవాల్చకుండా చూస్తున్నాడు. తన చూపుతో సుశీల వొణుకుతుందనుకున్నాడు. సుశీల నిశ్చయంగా చిరునవ్వుతో వొచ్చి నుంచుంది. ఒక నిముషం చూసి, వెంకటేశ్వర్లు మాట్లాడకుండా అట్లానే చూస్తూవుంటే, అక్కడ బల్లమీద లావుపుస్తక మొకటి తీసి చూస్తోంది.)

సుశీ- యీ క్రిమినల్ కోడు కొంత శివానికికూడా తెలుసు. హాగ్లు చదవాలి.

(కొంచెంసే పూరుకుంది.)

సుశీ- [illegible]. వెళ్ళాలి.

వెంక- ఏమిటది ?

సుశీ- ఏది ?

వెంక- ముందు వాడెవడు చెప్పు.

సుశీ- ఎవరు ?

వెంక- చాల్లే నోరుముయ్యి. నీతో వొచ్చినవాడు ?

సుశీ- బండీవాడా.

సుంద- శాస్త్రి, శివమూ, ఎవరో.

సుశీ- (చిన్నగా నవ్వి) శివప్రకాశమా. సరే. ఏం అతను ?

సుంద- వాడెందుకొచ్చాడూ ?

సుశీ- నేను రమ్మంటే___

సుంద- ఎందుకు రమ్మన్నావు ?

సుశీ- ఎందుకు రమ్మంటారు స్నేహితుల్ని ? మీ స్నేహితుడు ఆ జగన్నాధం పంతులు యెందుకొచ్చాడిక్కడికి, పండక్కి ? అట్లానే !

వెంక- ఎవరు తీసుకురమ్మన్నారు నిన్ను ?

సుశీ- ఇంతకీ అతను వొద్దంటారా యింట్లో?

వెంక- ఇంకా అడుగుతావేం మల్లిగా? ఎవరో కిరస్తానీ వెధవని యింట్లోకి తీసుకొచ్చి......

సుశీ- (మల్లిగా;) మొన్న [illegible]కి మీరాకా తీసుకొచ్చి పల [illegible] [illegible]దొరగారు [illegible] కిరస్తానీ [illegible] [illegible] [illegible]ర్చారు.

వెంక- [illegible] [illegible] మామా. [illegible], [illegible] [illegible]సింది.

సుశీ- [illegible] [illegible] [illegible] వ్యాటామరాజీ, ఇూ [illegible] ......

వెంక- ఏ [illegible]లూ?

సుశీ- [illegible]కి నేను [illegible] చూపించిందాకా.

వెం.క- సుబ్బు [illegible] [illegible]

సుశీ- నేను [illegible] [illegible] చూపిస్తాను [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] మాకాలేజీలో [illegible] [illegible] [illegible] చెయ్యాలా?

వెంక- ఏడిసినట్టుంది. సీతసలు యింత మొగాడితో స్నేహ మేమిటి?

సుశీ- మీకూ వాలుదొరనాని స్నేహంకాదూ? అమ్మకీ పెద్ద రావుగారికీ స్నేహంకాదూ?

సుంద. స్నేహమేమిటి? దూరన్నుంచి మొగాడితో మాట్లాడితే స్నేహమేనా?

వెంక- మీాదపడి జేబులు వెతుకుతారా, స్నేహమయితే... అందులో సిగరెట్లకోసం...కాల్చావా నువ్వుకూడా ఒకసారన్నా.

సుశీ- ఎప్పుడూ కాలుస్తా. ఇందాక తలనొప్పిగావుండి వొద్దన్నా.

వెంక- ఓసీ, ఓసీ- యెంతదానవయినావే! ఆడదానికి సిగరెట్లేమిటే?

సుశీ- సిరిపురం అమ్మమ్మ నల్లమందేసుకుంటుంది. దాన్ని యెవరూ యేమనరు. మెడికలుగా నల్లమందుకంటె సిగరెట్టు చాలనయం- వెయ్యిరెట్లు.

వెంక- నీకింక జవాబు చెప్పేదేమిటి? వాడిమీా దెందుకట్లా పడతావు?

సుశీ- తప్పా!

సుంద- తప్పా! తప్పా! గరిట కాలేసి.........

సుశీ- ఉండుండు. చిన్నదాన్ని పదేళ్ళదాన్ని, ఆ నలభైయేళ్ల వాడితో మొగుడని ఆవేళ మధ్యాహ్నం గొళ్ళెంవేశారే, అరిచినా, యేడ్చినా తియ్యకండా.........ఆచేతులు వెయ్యడం మంచిదిన్నీ, యితన్ని వూరికే నోటు ముట్టుకుంటే తప్పూనా? అసలు చచ్చాడుగాని, వాణ్ణి మిమ్మన్నీ, ప్రాసిక్యూట్ చెయ్యవొచ్చుట, శివం చెప్పాడు. ఇప్పుడన్నా చచ్చాడుకాదు. ఇంట్లో తిరిగ్గా డిస్కెక్షన్ చేసుకుందును.

సుంద- శివ, శివా!

(శివం వొస్తున్నాడు)

శివం- నన్నా?

(వెంకటేశ్వర్లుగారు కోపంతో శివాన్ని ఎలా చూస్తో వుంటే, యింతలో బయట బూట్సులచప్పుడు. సుందరమ్మ లోపలికి పోతో, సుశీల చెయ్యిపట్టుకు లాగుతోంది. సుశీల చెయ్యి వొదిలించుకుని చదువుకుంటోంది. సుందరమ్మ వెళ్ళి పోయింది. నారాయణరావునాయుడు వొచ్చాడు. మళ్ళీ కుర్చీలో కూచున్నాడు)

సుశీ- (లేచి) శివం, మనం వెడదామా ?

వెంక- అమ్మాయీ! మాట. వుండు.

సుశీ- అదికవొచ్చి కనపడతా. శివ ! రా.

(ఇద్దరూ వాకిటివేపు నడుస్తున్నారు. వెంకటేశ్వర్లుగారు లేచి త్వరగా గుమ్మం దగ్గిరికెళ్లి)

వెంక- అమ్మా! సుశీలా! కొంచెంవుండు ఆయన్ని పంపించి.

సుశీ- అక్కర్లా త్వరగా వొస్తా.

వెంక- నామాటవిని వుండక్లా ?

వెంక- (సుశీలనీ, శివాన్నీ, చెయ్యిపట్టుకు తీసికెళ్ళి కూచోపెట్టి) సుశీల నెరగరండీ.

నారా- సుశీలమ్మేనా : యింత మారిపోయింది. ఎవరో క్రిస్టియను......చాల మారిపోయినారు. అ[illegible] [illegible] చేశారేమో నేపం...

వెంక- ఈయన మా అమ్మాయి కాలేజిలో ప్రొఫెసరు, చాలా గొప్పవాళ్ళు. మా బంధువులే. యీయన [illegible] గారితో పరిచయం.

వెంక- మీదపడి జేబులు వెతుకుతారా, స్నేహమయితే... అందులో సిగరెట్లకోసం...కాల్చావా నువ్వుకూడా ఒకసారన్నా.

సుశీ- ఎప్పుడూ కాలుస్తా. ఇందాక తలనొప్పిగావుండి వొద్దన్నా.

వెంక- ఓసీ, ఓసీ- యెంతదానవయినావే! ఆడదానికి సిగరెట్లేమిటే?

సుశీ- సిరిపురం అమ్మమ్మ నల్లమందేసుకుంటుంది. దాన్ని యెవరూ యేమనరు. మెడికలుగా నల్లమందుకంటె సిగరెట్లు చాలనయం- వెయ్యిరెట్లు.

వెంక- నీకింక జవాబు చెప్పేదేమిటి? వాడిమీద రెండుకట్లా పడతావు?

సుశీ- తప్పా!

సుంద- తప్పా! తప్పా! గరిట కాలేసి.........

సుశీ- ఉండుండు. చిన్నదాన్ని పదేళ్ళదాన్ని, ఆ నలభై యేళ్ల వాడితో మొగుడని ఆవేళ మధ్యాహ్నం గొళ్ళెంవేశారే, అరిచినా, యేడ్చినా తియ్యకుండా.........ఆచేతులు వెయ్యడం మంచిదిన్నీ, యితన్ని పూరికే కోటు ముట్టుకుంటే తప్పానా? అసలు చచ్చాడుగాని, వాణ్ణి మిమ్మన్నీ, ప్రాసిక్యూట్ చెయ్యావొచ్చుట, శివం చెప్పాడు. ఇప్పుడన్నా చచ్చాడుకాదు. ఇంట్లో తిరిగ్గా డిస్సెక్షన్ చేసుకుందును.

సుంద- శివ, శివా!

(శివం వొస్తున్నాడు)

శివం- నన్నా?

(వెంకటేశ్వర్లుగారు కోపంతో శివాన్ని ఎటో చూస్తూ వుంటే, యింట్లో బయట బూతులుచెప్పారు. సుందరమ్మ లోపలికి పోతూ, సుశీల చెయ్యిపట్టుకుని లాగుతుంది. సుశీల చెయ్యి వొదిలించుకొని చదువుకుంటోంది. సుందరమ్మ వెళ్ళి పోయింది. నారాయణరావునాయుడు వొచ్చాడు. మళ్ళీ కుర్చీలో కూచున్నాడు)

సుశీ- (లేచి) శివం, మనం వెళదామా ?

వెంక- అమ్మాయీ! మాట. వుండు.

సుశీ- ఆనికవొచ్చి కనపడతా. శివ ! రా.

(ఇద్దరూ వాకిటవేపు నడుస్తున్నారు. వెంకటేశ్వర్లుగారు లేచి త్వరగా గుమ్మం దగ్గరికెళ్ళి)

వెంక- అమ్మా! సుశీలా! కొంచెంవుండు ఆయన్ని పంపించి.

సుశీ- అక్కర్లా త్వరగా వొస్తా.

వెంక- నామాటవిని వుండవ్వా ?

వెంక- (సుశీలనీ, శివాన్నీ, చెయ్యిపట్టుకు తీసికెళ్ళి కూచోపెట్టి) సుశీల నెరగరండీ.

నారా- సుశీలమ్మేనా ! ఎంత మారిపోయింది. పెద్దో క్రియ......చాల మారిపోయినారు. అప్పారికీ గ్లా కొంచెం చేశామో నేనింకా''

వెంక- ఈయన మా అమ్మాయి కాలేజిలో ప్రొఫెసరు, చాలా గొప్ప వాడు. మా బంధువులే. యిప్పుడిప్పుడే వాడి గారితో పరిచయం.

శివం- నేను చదువుకుంటున్నా యింకా, సుశీల దిగమని ప్రాణం తీస్తే దిగాను, యీావూరి డాక్టరెవరో తెలీదునాకు. నేనట్లా చెప్పలేదే!

వెంక- (నాయుడితో) మీాపనికానీండి. మనవారే. ఫరవాలేదు.

నార- మా అమ్మాయిని లేవనీసుకుపోయినారు. యేం చెయ్య నండి? యింకేం చెయ్యనండి?

వెంక- నిజమే! నిజమే! యెప్పుడూ?

నారా- అంతా నిజమే! గంటయింది. నేనింటి కెళ్లేటప్పటికి పిల్ల లేదు. యిట్లాంటిదేదో అవుతుందని నే ననుకొంటూనే వున్నా.

వెంక- నాకేగా నమస్కారం లేకుండావుంది, పంతులే! ఏమోబాగా చూడండి, అంతపని చేస్తాడా వాడు? వాడి కంత ధైర్యం లేదే!

నారా- నాకూ సందేహం లేదండి.

వెంక- నా సర్వం యిల్లు కాలిందండి. మీారిక్కడికొస్తే యేం లాభం? నేనేం చెయ్యను?

నారా- మరి యింకెక్కడికి పోనండి? యేం చెయ్యను? యిట్లాంటి గర్భశోక మొచ్చింది.

వెంక- నాకూ అట్లావుంది. మావాడు చేస్తే నాకొచ్చినట్లు కాదంటే! యెంతఅపకీర్తి! లోకుల నోళ్ళెట్లా కడతాము? నాపేరు యెందుకన్నా పనికొస్తుందా? యెందుకండి కొడుకులు పుట్టి?

నారా- నాగతి! హాగతి! నా బంధువుల్లో యింక నాకు మర్యాదేముంది? ఆడపిల్ల లేచిపోయింతరవాత వెయ్యి ఏనాళ్ల

తె సా ఈ దొంగ గౌరవం వుంటుందా ? యింక
మొహంమీద ముసుకేసుకు నడవ వలసిందే !

శివం- ఏకున్నా ... మీ యింట్లో వాళ్ళకేనా పాపం ఆ అనాథ్యాయి సంగతి ఆలోచించారా ? మీ యింటికెం కూడా కష్టమయ్యేది అవి......

సుశీ- నాన్నన్నా. ... ... దాసీది సౌఖ్యం కూడానా ?

(శివం సుశీలవంక తెల్లబోయి చూస్తున్నాడు.)

వెంక- (నాయుడితో) నాకింకా ఇంటికి రాలేను. రాగానే నేను కల్పుంటాను. వాడికోసం కబురు పంపుతాను.

నారా- యెట్లా నా సలుగురికి ... ... బొట్టు మాయించి ... .

(వెడుతున్నాడు)

వెంక- చూశావా, మీ అన్నయ్య ప్రవర్తన ? ... నవ్వు ముసలు పెట్టాను.

(సుందరమ్మ తెలుపు తీసి వొచ్చింది)

విన్నావా ? నీ పుత్రరత్నం ఏం చేశాడో ?

సుంద- విందాన్నే వున్నా. ఇదేమంత మాన్లాడితే మంచిమ మన నగరి కేంచు కొన్నాడు ?

వెంక- దోహం చేస్తాడు మరి ?

సుంద- దోహం చెయ్యలేకపోతే వురేసుకోమనండి. యిక్కడికొచ్చి గోలెందుకు ?

వెంక- యింకా మంచివాడుగనుక సరిపోయింది. లేకపోతేనా!

సుంద- ఏం చేస్తారేం? [illegible]

వాడు. [illegible] ?

వెంక- అప్పను [illegible] —

సుంద- [illegible] వచ్చింది. [illegible] వెళ్ళాడా వాడు. [illegible] కావలిసి వొచ్చింది గాద్రను [illegible] ? [illegible] ఆవాళ వొచ్చిన సానిదాన్ని చూశారుగా! మీ రెవరో అని [illegible] యిచ్చారుకూడా! దాని అందరి ముందు—

వెంక- ఛీ! ఛీ! యింకా సిగ్గులేక, [illegible] చెప్పేసుకొస్తావు!

(హనుమంతరావు వొచ్చాడు.)

హను- విన్నారా సంగతి?

వెంక- ఆ. యెక్కడున్నాడా వెధవ?

హను- యేమో! నాయిల్లందరూపోగై యివాళ పంతుల్ని చంపుతాం, లేకపోతే చస్తామంటున్నారు.

సుంద- యేడిశారు. వాళ్ళు చేస్తారు? వాడు యీవాల వేశాడం [illegible]

వెంక- పనేలే, వ్రాయకో! అపరిదిష్ట!

హను- మీరు మెల్లగా వ్రాయకోడం కారణం [illegible]?

వెంక- అంటే [illegible] ? [illegible] చెయ్యను? [illegible] వాడు?

హను- యీ పాటికి వ్రారు దాటిస్తుంటారు. యింట్లో [illegible] పోయిందేమో చూసుకోండి.

(మహాలక్ష్మమ్మవొచ్చి వెనకాల నుంచుంది)

వెంక- యిద్దరినీ పట్టుకుని పీపు బద్దలయ్యేట్టు.....

సచ్చి- జయ్ శీతారామ్. వెళ్ళిందీ లంజ ? కత్కించింది.

(సత్యం కోపంతో రొజుకొంటొ వొచ్చింది)

సూర్య- యేమిటి ? యేమిటి ?

సత్య- తురక వెధవ ! దున్నపోతు ! వాడికా నేను చిక్కేది ? వెళ్ళమంటారు మీకేం !

దుర్గ- (నవ్వుతో) యేంచేశాడు ? మొదటినించి అంతా చెప్పు.

సత్యం- యేంచేశాడా ? అక్కడికివెళ్ళి- తెలుస్తుంది.

సూర్య- (నవ్వుతో) యెట్లా తెలుస్తుంది? యీ తెల్లమొసుగును చూసి.........

అమ్మ- (నవ్వుతో) యిసిరిబోడిగుల్లా.........

సత్యం- మీకేం? మీకు నవ్వుగానే వుంటుంది! వెళ్లమనిమాత్రం బతిమాలుకోడం తెలుసు.

సూర్య- మనం యింక పూరుకోకూడదు.

కన- యెంతమాత్రం వూరుకోకూడదు. యిప్పుడు దీన్నయింది యింకాసేపటికి.....

దుర్గ- దాన్నేగనక సరిపోయింది. మనన్నవరినన్నా అయితే...

సచ్చి- హిందూధర్మాన్నంతా మంట గలిపారు. యిట్లానే. హిందూ పాతివ్రత్యాన్నంతా పాడుచేశారు...యీ మ్లేచ్ఛులు.

అమ్మ- యేం చేద్దాం?

సూర్య- అందరం వొకటిగా వెళ్ళి......

(తురకజవాను మళ్ళీ వొచ్చాడు.)

తుర- యీ భోగంది మాసర్దారు మాటచెప్పడానికి దగ్గిరికివొస్తే, అయన్ని మొహంమీద కొట్టి, వుమ్మేసి వొచ్చింది.

యిదంతా మీరు కలిసి చేయించిన పని. మీరు రాజద్రోహులు. పన్నెండు గంటల్లోగా, యీరాత్రి, దీన్ని, ఆయన దగ్గిరికి నెమ్మదిగా పంపించాలి. పంపకపోతే, యిక్కడున్న ఆడవాళ్ళని నౌకర్లు తీసుకుపోతారు. తక్కిన వాళ్ళందరినీ ఖైదుచేస్తాము. మీ ప్రాణాలకి మేము జవాబుదారీకాదు. అందాకా ఒక్కరూ యిక్కణ్ణించి కదలడానికి వీల్లేదు. పన్నెండింటికి మళ్ళీవొస్తాను.

(వెళ్ళిపోతున్నాడు.)

సచ్చి- సాయేబుగారూ, వొక్కనిమిషం ఆగండి.

అమ్మ- మేమేంచెయ్యగలం?

దుర్గ- దానికీ మాకు సంబంధమేమిటి?

సచ్చి- అది రాకపోతే మమ్మల్నెందుకు కయిదు? తీసికెళ్ళండి మే మేం వొద్దన్నామా!

కన- మేము గతిలేక అది కూచున్న బండిలో యెక్కవలసి వొచ్చింది. కాని అదెవరు మేమెవరు?

తుర- మాసర్దార్ దొంగ కాదు. చాలా మర్యాదస్తులు. అది తెలీటంలేదు? రానన్నవాళ్ళని బలవంతం చెయ్యడు. మీరే దాన్ని యిష్టపడేట్టు చేసి పంపాలి.

దుర్గ- పోనీ వెళ్ళవే!

అమ్మ- అవును. వెళ్ళు.

సత్యం- నేనా వెళ్ళేది?

సచ్చి- (జవానుతో) చూశావా మరి !

అమ్మ- నీ పెంకెతనంవొల్ల మాకిబ్బంది వొచ్చిందికద !

దుర్గ- యింత పట్టు పనికిరాదు యెవరికీ.

వెంక- అసలు ఆ అమ్మాయిజోలి నీకెందుకు ? యెందుకు వా ళ్ళింటికెళ్ళావు ?

పంతు- [illegible] మీకెందుకు ? అది నా [illegible].

హను- చాలా [illegible].

వెంక- నాకెందుకా ! నాకెందుకా ! [illegible] వ్వుంటే నాకెందుకా ?

పంతు- మీకెందుకన్నా లేదుగా ఆ అమ్మాయిని ! [illegible] ?

వెంక- అసలిదిష్ట మెవరిది ? ఆ నారాయణరావునాయుడు యువ రింటికొచ్చాడు యిప్పుడు ! [illegible], [illegible] పడానికి ?

శివం- యింటికి మీకు విచారమే ? [illegible] !

వెంక- యిం కెంతకంటె యేంకావాలి ? (హను మంతరావుతో) నారాయణరావు నా యిష్ట పలుచుకుంటా. [illegible] నుకుందాము.

హను- (నెమ్మదిగా) యింకా [illegible] అనుమానమే !

(వెళ్ళడం.)

మహా- పంతులుగారు; నాయనా, నువ్వింకా యీమనిష్టం పనులు మానెయ్యవురా !

వెంక- వాడిమొహం వాడు మానేదేమిటి !

సుంద- నీనానులూ నువ్వున్నన్నాళ్ళు మే మేమన్నా [illegible]! యిట్లా సంసార్ల జోలికెడితే వాళ్ళూరుకుంటారా అబ్బా [illegible]!

వెంక- అందులో నారాయణరావునాయుడు. ఆవాడు వాడింతా అతనెట్లా చెపితే అట్లా వింటుంది. పెంచి పెద్దవాణ్ణి చేసి నందుకు, యీ పశ్చబుద్ధుడు చేసే వుపకారం యిది.

శివం- పిల్లల్ని యెవరికోసం పెంచుతారులెండి!

వెంక- యెందుకు పెంచాలండీ!

శివం- వాళ్ళని యెందుకు లోకంలోకి రప్పించాలండీ? రప్పించిన వాళ్ళని పెంచడం, మీ డ్యూటీకాదండీ?

వెంక- మా కడుపున పుట్టకపోతే, మాకు అపరిమిష్ట వుండదని, యింత గొప్పఆయన్ని బొట్టూ కాటికా పెట్టి పిలిచామా! మేం రప్పించే దేమిటండి?

శివం- కాదు మరీ? (సుందరమ్మతో) యీయన కాదండీ?

(సుందరమ్మ సిగ్గుపడి తల తిప్పేసింది).

వెంక- యితే పిల్లలు పుడితే యిట్టా మమ్మల్నేడిపించాలా?

శివం- ఆయన్ని అట్టా యెందుకు పెంచారు?

వెంక- మేం పెంచేదేమిటి? అట్టా తయారయినాడు.

శివం- తల్లి తండ్రిలోలేని బుద్ధులు పిల్లలికి రానేరావు. మీ ముక్కు పొట్టయితే, అతనికీ వొస్తుంది. పొట్టిముక్కు అని అతనితో పోట్లాడి యేంలాభం? మీగుణాలే అతని కొచ్చాయి. లేకపోతే ఆమెవో. మీరు మర్యాదస్తులూ, ధైర్మనయినారుగాని, యీమర్యాద పోతుందని భయమేలేకపోతే, నలుగురూ, మిమ్మల్ని హీనంగా అనుకుంటారనే నిశ్చయమే లేకపోతే మీరూ అట్లానే వుండేవారు.

వెంక- యింక మీరు వూరుకోండి, చాలు.

సుశీ- కాదు నాన్నా! శివం మెడికల్ గా మాట్లాడుతున్నాడు. నీకేం తెలీదు.

వెంక- యిదీ చివరికి పిల్లలనే మాటలు!

మహా- నిజమేరా, అయిన అనేరి. నీచి[illegible] [illegible]చెప్పకో.

వెంక- మానాయన ప్రశ్నిస్తే సాధుచేస్తానా ?

మహా- రహస్యంగా, [illegible] [illegible], [illegible] ఒహా రంగంగా చేస్తున్నాము. [illegible], [illegible], చిన్నప్పుడు నువ్వు చాలానాళ్ళు [illegible] వొస్తావు [illegible] ఆ మొగ్గాలవారి కోసాన్ని—

వెంక- చాల్లెస్తూ.

(సిద్ధాంలుపు [illegible] [illegible] [illegible] సర్వని గొంతుకతో "పంతులుగారున్నారా," [illegible]. యిదాలా మాట్లాడరు. అందరూ [illegible] [illegible] భయంకూడా పడ్డాడు. మళ్ళీ పిలిచింది. ఎవరూ పలకరు.)

శివం- వున్నాడమ్మా. యిప్పుడే వచ్చాడు.

కాంతి- వొకసారి యిట్లారమ్మనరూ !

శివం- ఏమి మీకోసం వొచ్చిందిటండీ.

పంతు- మధ్య యెవరో మీకెందుకండీ.

శివం- ఆయన వొచ్చేట్టులేరండీ. యిక్కడున్నారు. యిట్లా లోపలికిరండి

కాంత- పంతులుగారూ, మీకోసం సాయింత్రిన్నించి వెతుకుతున్నా. అవసరం, ఒకమాట మాట్లాడాలి రారూ?

పంతు- యిక్కడికెందుకొచ్చావు ? యింటికెళ్ళు. వొచ్చి మాట్లాడతా. యిక్కడా ?

కాంత- వొక్కసారి వినపొండి. నాకోసం రారూ ?

పంతు- ముందు వెళ్ళు.

మహా- వెళ్ళరా. యెందుకో పాపం ఆ అమ్మాయి వొస్తే !

వెంక- వెళ్లు.

(పంతులు కదలడు. శివం లేచి వెళ్ళి కాంతమ్మ చెయ్యి పట్టుకుని లోపలికి తీసుకొచ్చాడు. సన్నగా పొడుగ్గావుంటుంది. నడుము వ్రాగులాడుతోంది, నలుపు, చాలా పెద్దకళ్ళు. వీళ్ళం దరినీ చూసి అదిరిపోతున్నాయి. మొహంలో సిగ్గు. తెల్లచీరె, జాకెట్టు, ముకుగులూ, మెళ్ళో బంగారు గొలుసూ, కాళ్ళకి వెండి పట్టాగొలుసులూ. తల వెనకాలకి బాగా దువ్వినముడి)

(మళ్ళీ చెప్పుల చప్పుడు. హనుమంతరావూ, నారాయణ రావునాయుడూ వొచ్చారు. సుందరమ్మ యింట్లోకి పోయింది.)

నారా- యెక్కడున్నా కనపడ్తారండీ? యిదుగో! వొసే, సిగ్గు లేనిముండా కనపడ్డావ్రా? కనపడి బతుకుతావ్రా? బతుకుతావ్రా! (కాంతమ్మను కర్రతో బాస్తున్నాడు)

కాంతి- అమ్మో! బాబో! బాబో!

(శివం, మహాలక్ష్మమ్మా, అడ్డంవెళ్ళారు. వాళ్ళకి దెబ్బలు తగిలాయి. శివం నారాయణరావునాయుడు బొర్రమీద తన్ని పడేశాడు.)

నారా- (లేచి) నువ్వెవరయ్యా? యెవరయ్యా నువ్వు?

శివం- నీకేం బుద్ధలేదు?

నారా- నాపిల్లని నేను కొట్టుకుంటే నీకేం?

శివం- తరవాత నేను కట్లు కట్టక్కల్లా! నేను దూదీ లింటూ ప్రయాణాల్లో కూడా మోసుకు తిరుగుతాననుకున్నారా?

నారా- ఏమిటిది? పో, అవతలికి ఎ...ఎదీ అది? ఎదీఆముండ?

శివం- కొట్టు, చెపుతాను. ఏమిటిది, 'బాక్ బారిక్ ఏజ్' అనుకుంటున్నారాయేం? పశువులు కుమ్ముకునేది మనుషులు కాదు.

నారా- నీకెందుకంట మధ్య ?

శివం- పశువులు మనుషులుండేచోటికి రాకూడదు. వెముకలు విరిగితే ?

మహా- ఆడపిల్ల కాయిందిగనక, చిన్నదిగనక, కొట్టారు. నోరు లేదు. ఎవరూ వినరు. మొగపిల్లాడయితే బలమున్న వాణ్ణి అట్లా కొట్టగలవయ్యా ? బిడ్డతేమాత్రం చంపు కుంటారా ?

శివం- (పంతుల్ని చూసి) ఈయన వొంటిమీద చెయ్యివెయ్యి తెలుస్తుంది. నీకర్రా నువ్వూ యీమవుతారో! 'కవ్వు' ఆడపిల్లని కొడుతున్నాడు !

నారా- అదిచేసిన పనీ......

శివం- ఆ అమ్మాయి మనిషి చేసేపని చేసింది. నువ్వు పశువు చేసేపని చేస్తున్నావు. ఇట్లాంటి పశువు యింట్లోంచి ఆ అమ్మాయి వొచ్చేస్తే తప్పా ! చాలా సంతోషంగా వుంది.

(కాంతమ్మకి 'మేకాందు' యిచ్చాడు.)

వెంక- నాయుడుగారూ, యిక్కడ యీ అల్లరంతా వొద్దండీ. మీ అమ్మాయిని మీరు తీసుకువెళ్ళండి ముందు. తర వాత సంగతి చూద్దాము.

శివం- వీల్లేదు. ఆయన తీసుకెళ్ళడానికివీల్లేదు. ఈరాత్రిచంపేస్తాడు.

(హనుమంతరావు నవ్వుతున్నాడు.)

వెంక- చంపేసుకోనీ, యీమన్నా చేసుకోనీ నీకూ నాకూ ఎందు కయ్యా !

శివం- నాకెందుకా! డాక్టర్ని నాకెందుకా? వెళ్లేదు. తీసుకెళ్ళ మను, చెపుతా—

నారా- నువ్వేమిటి చేసేది?

కాంత- నేను వెళ్ళను. ఇక్కణ్ణుంచి కదలను.

శివం- అదీ, అదీ, (పేకాండిస్తున్నాడు.)

నారా- (పంతుల్ని చూపి) ఈయన ఇక్కడుండగా అది ఎక్కడ కదులుతుంది?

వెంక- ఇతనుకాదుట. మీ అమ్మాయిని తీసుకొచ్చింది.

నారా- ఇంకెవరు? అనమనండి. ఆయన్ని ఆ సంగతి.........

పంతు- నేనేమెరగను. నేను తీసుకురాలేదు. కాంతమ్మనే అడగండి.

భాను- అన్నీ అబద్ధాలు. దొంగవేషం.

నారా- యేమే! మాట్లాడు.

కాంత- ఆయన రమ్మనలేదు. నాలుగు రోజుల కిందట మాత్రం నాకేమన్నా కష్టంగావుంటే తను కాపాడతానన్నారు.

నారా- నీకు పుట్టిన పాడుబుద్ధే! ఎంతటిదానవైనావే! నా వంశం నాశనం చెయ్యడానికి పుట్టావు పాడుముండా.

మహా- అయితే ఎందుకొచ్చావమ్మా?

కాంత- (వెక్కి వెక్కి ఏడుస్తూ) పంతులుగారితో మాట్లాడు తున్నానని, ఈ సాయంత్రం గదిలో పెట్టి కొట్టాడు మా నాన్న. చచ్చిపోయినా ననుకొన్నా. ఈసారి పంతు లొచ్చినప్పుడు మాట్లాడితే గొంతు పిసుకుతానన్నాడు. మాట్లాడకపోతే ఆయన చంపుతామన్నారు. భయమేసి వొచ్చేశా; పంతులుగారి దగ్గరుందామని.

శివం- 'టెరసీ, టెరసీ,' పిల్లల్ని తండ్రులు పెట్టేటంత బాధ లోకంలో కటికవాళ్లు కూడా మృగాలని పెట్టరు. పిల్లల మీాద ప్రేమట !

వెంక- పిల్లలు తండ్రులో ?

శివం- యేం బాధపెడతారు ?

వెంక- యేమిటూ, చూడండి. నాయుడుగారు చేపట్టించి ఎట్లా తలెత్తుకు తిరుగుతాడు ?

శివం- ఈ బిడ్డ వొచ్చేస్తే యీాయన కెందుకు సిగ్గు ?

వెంక- ఆయన కూతురు గనక.

శివం- ఇప్పుడింతకీ తలెత్తి పట్టిందుకా పిల్లలు ? ఆయన తల వొంగుతుందేమోనని కర్రపెట్టి యిట్లా కొడుతోవుంటే,

నారా- పిల్ల హద్దుమీారి పరాయివాడితో మాట్లాడుతూవుంటే, వూరుకుంటారా ?

కాంత- మూగనోరుకున్నారు. పంతులుగారు రహస్యంగా వొచ్చినన్నాళ్ళూ నాయనకి ఏవో కావలసిన కాయితాలు తెచ్చినన్నాళ్ళూ సవ్వట్లో ఏదో చిన్నపిల్లలని వూరుకున్నారు- మా చిన్నాన కొడుకు వొస్తానని ఉత్తరం వ్రాసింతరవాత వొద్దని పోట్లాడుతున్నారు.

శివం- యిన్నాళ్ళూ తప్పుకానిది, ఒక్కరోజులో యిప్పుడు తప్పయిందికదూ ?

నారా- అవునండి మరి సలుగుపూ యేమంటారు ?

శివం- సరే తెలిసిందిలెండి.

వెంక- చాలు. ఆరిస్కమెందుకు? నాయుడుగారూ, మీాఅమ్మాయిని మీారుతీసుకెళ్ళండి. ఇంతటితోసైనా ఈఅల్లరాగుతుంది.

నారా- నేనేం చేసుకోనండీ ?

వెంక- ఏంచేసుకోనేదేమిటి ? ఏదో దెబ్బలు తిన్న రోషంమీద...

శివం. బాధపడలేక......

వెంక- ఏదో తెలీక ఆ అమ్మాయి బయిటికొస్తే, కన్నబిడ్డని వొదులుకుంటారయ్యా ?

నారా- వొదులుకోక......

వెంక- అయితే, మాయింటో యెందుకిదంతా ?

నారా- యింకెవరింటో. (పంతుల్ని చూపి) ఇదుగో. యీయన యిక్కడున్నప్పుడు......

వెంక- ఇప్పుడు ఆయనమాత్రం యేం చేస్తాడు ? అయిపోయిం దేమో అయిపోయింది......

నారా- మీకేమండీ ? మీఅబ్బాయి బాగానే వున్నాడు. ఇంతే వొచ్చింది మాఅమ్మాయికే......

వెంక- యేమిటండీ వొచ్చింది ? మీ అమ్మాయికిమాత్రం ! తీసి కెళ్ళి గుట్టుచప్పుడుకాకండా వుంచుకోండి యింట్లో. యెవరేమంటారో చూద్దాం ? యెవరండీ అనేది ? రమ్మ నండి, యేయిల్లు యిట్లాంటి వ్యవహారాలు లేకండా వుందో. యిక్కడింకా యేదో చిన్నపిల్లలు. బైటికి చెపితే సిగ్గుచేటు. అందరూ గొప్పవారే. అందరి భార్యలూ పతివ్రతలే. పెద్ద జరీ చీరెలు కట్టుకొని పెద్ద బొట్టు పెట్టుకుని, సిగ్గుతో తలొంచుకుని నడిస్తేచాలు.

శివం- అయితే మీకెందుకూ యీ సిగ్గూ, తొందరా, అందరి యింటో సాధారణంగా జరిగేదేగా ?

వెంక- మాయింటో యెన్నడన్నా యిట్లాంటివి......

శివం- మీ యింటి సంగతి యింట్లోకి తెలుసు. వాళ్ళసంగతి మీకు తెలుసు. వాళ్ళకి తెలుసునని మీకూ తెలుసు, మీకూ తెలుసునని వాళ్ళకీ తెలుసు. వొకరెది వొకరికి తెలీనట్టుగా నటించాలి. లోపల యింట్లోళ్ళకి తెలీకుండా యెంత కష్టపోయినా సరే, పైకి మర్యాదస్తులవలె కన పడాలి. యిదే జీవనానికి మూలసూత్రం.

వెంక- యేదో లెండి వుండండి. రండి నాయుడుగారూ, కదలరేం! పది దాటింది.

నారా- అంతేకాదండీ నేను చెయ్యిచేసు కుంది. యెందుకుమరి? మీకు నాయుడు మనమడో, మనమరాలో...

వెంక- మెల్లిగా, మెల్లగా, వొద్దువొద్దు తెలిసింది. అమ్మో! (కుర్చీలోకూలబడి, కళ్ళు మూసుకున్నాడు.)

శివం- (పంతులికి సైగచేశాడు.) కన్నాట్యం లేమన్నా.

(పంతులు తెల్లబోయి భయంగా చూస్తున్నాడు.) హానుమంతరావు నవ్వుతున్నాడు.)

(సుందరమ్మ లోపల్నుంచి 'అమ్మడి దా యింట్లో వొక్క నిమషం వుండడానికి వీల్లేదు బయటికి గెంటండి. అవాచ్చకం' అని అంది.)

వెంక- యేమిటి చెయ్యడం?......... (పంతులుతో) వోరే! యెక్కడ దాపరించావురా నాకు? నాకడుపు చెడపుట్టా వురా, బాబూ. చావకపోయినావురా యింతకంటే.

నారా- నేను వెడతానండీ.

(లోపల్నుంచి సుందరమ్మ 'దాన్ని ఆ అప్రాచకపు ముండని గెంటండి. ముందు పంపెయ్యండి. మీ నెత్తిన తొద్దా

మనుకుంటున్నాడుకాబోలు యేమో! యెవరికడుపో!' అంది)

శివం- 'మాజెస్టి' అంటే అట్లా వుండాలి.

వెంక- మీకెందుకండీ మధ్య ? యేమిటాకూతలు ? యింకవూరు కోండి చాలు.

శివం- ఆమాటలు చాలా బాగున్నాయి కదండీ ? పోనీ, వెడతా లెండి ఆకలిగాకూడావుంది. (లేచాడు.)

సుశీ- శివం, నీకు బంగళా తెలీదు. నేను చూపిస్తానువుండు. (లేచింది.)

వెంక- పొరబాటు. క్షమించండి. యెదో యీగోలల్లో నామతే పోయింది. యిదుగో, భోజనానికి లేద్దాం. యిది అయి పోనీండి. (నాయుడుతో) నాయుడుగారూ, నాతల తిరిగి పోతోంది. యేంచెయ్యమంటారు చెప్పండి.

నారా- నాకేం తెలీదండి. మీయిష్టం. మీకోడలు —

మహా- యిట్లాంటిఅవస్థలో కూతుర్ని యెక్కడికి పొమ్మంటా వయ్యా ?

నారా- నాకేం ? అవస్థ తెచ్చుకోమన్నారా ? నాకు తక్కిన బిడ్డ లున్నారు. రేపు వెలివేస్తే —

శివ- (పంతులుతో) దీనికంతా మీరూ కారణం. వొక్కమాట మాట్లాడరేం ?

(లోపల్నించి సుందరమ్మ 'వాడా కారణం ? వాడా ? అదీ, వాణ్ణి పాడుచేసి, బలవంతంచేసి, పిచ్చివాణ్ణిచేసింది. అదా, వాడా ? వాడేమెరగడు అసలు. యెన్నడన్నా' —అంది)

(హనుమంతరావు నవ్వుతున్నాడు.)

వెంక- చాల్లే వూరుకో.

శివం- (పంతులుతో) యేమండీ మీ రేమంటారు ?

హను- యేమంటాడు ? యింకెక్కడన్నా యింకో పిల్లవుంటే...

పంతు. (హనుమంతరావుతో) సిగ్గులేక నువ్వుకూడా నన్ను వెక్కిరించాలి ? మొన్న నేగా నాగరత్నంచేత మొహాన తన్నించాను !

శివం- ఆయన సంగతెందుకులెండి. పాపం ఆమెని మళ్ళీ ఆ బాండుబాబు కొట్టడానికి తీసికెడితే మీరు చూస్తో వూరుకుంటారా ?

పంతు- నాకు తెలీదు. నేనేంచెయ్యను ? నేను రమ్మన్నానా ? అంత జాలిగావుంటే మీరడ్డపడండి. నాకేం ?

నారా- (కోపంతో) రమ్మనలా! వేరే రమ్మనాలా. సిగ్గయ్యేటంలా; ఆమాటలనడానికి? మూర్ఖాలనించి పోయిగాపోతులాగు...

మహా- కన్నతండ్రి మీకే అక్కర్లేకపోతే, వాడికండీ......

నారా- (కాంతమ్మతో) నేను వెడుతున్నా. ఈయన కోసం వొచ్చావుగా ! ఆయనతో నేవుండు. మళ్ళీ నా గుమ్మం లోకి వొచ్చావంటే చచ్చావే !

(నాయుడు బయట గుమ్మందగ్గిర చెప్పులేసుకుంటున్నాడు.)

వెంక- నాయ్డుగారూ! నాయ్డుగారూ! వెళ్ళకండి. ఒక్కమాట.

కాంత- పంతులుగారూ ! మీ రేనండి దిక్కునాకు. నన్ను పొమ్మన కండి. దిక్కులేనిదాన్ని.

(నారాయణరావునాయుడు వెళ్ళాడు.)

(తలుపు లిటూలున పెరుచుకుని సుందరమ్మ వొచ్చింది. బిర బిర వొచ్చి కాంతమ్మ మెళ్ళో చేతిక పట్టుకోసి లాక్కుంటూ బయిటికి వెళ్ళింది.)

సుంద- పో మళ్లీ యీ గుమ్మం తొక్కు-చెపుతా.

(కాంతమ్మ నాన్నా, నాన్నా, అని యేడుస్తోంది. గొం తుక దూరమవుతోంది. సుందరమ్మ వొచ్చింది.)

శివం- ఛీ ఛీ. వొక్కరికి గుండెలేదు. అంకరి హృదయాలు కుళ్ళిపోయినాయి. సుశీలా! వెళ్లి ఆ అమ్మాయిని తీసు కురా. నీకన్నా జాలి రావటంలేదూ?

సుశీ- నాకు తెలీదు. యెందుకు జాలి పైగా!

శివం- షేంఫుల్, నేనువెళ్లి తీసుకొస్తా.

సుంద- యిక్కడికి తీసుకురావడానికి వీల్లేదు.

శివం- తీసుకురానులెండి. సుశీలా! నాసామాను తే.

సుశీల- నేనూ నీతో వొస్తాను. కాని నువ్వు ఆ అమ్మాయిని తీసుకురావద్దు.

వెంక- మీకెందుకండీ?

శివం- నాకెందుకేమిటి? మీ అబ్బాయి కక్కూర్తిపోతే...

వెంక- యింటికెళ్లిన తరువాత వాళ్ళే సద్దుకుంటారు. కన్నబిడ్డని వీధిలో వొదిలేసుకుంటారాయేం? మధ్య మీరు వెళ్లి రంగం చెడగొట్టకండి.

శివం- ఆ రాస్కెల్ యింటికి వెళ్ళనిస్తానా? వాడు — వాడు చంపేస్తాడు ఆమెని. యిది సమయమా మీ మర్యా దలూ, అవమర్యాదలూ, ఆలోచించుకోడానికి? ఆమెని యెట్లా సంతోషంగా, బలంగా, వుంచడం, ఆ పుట్ట బొయ్యే బిడ్డ, ఆరోగ్యంగా పుట్టే మార్గమేమిటి, అని ఆలోచించాలి. ఆయింట్లో యీమె బతుకు నరకం కాదూ? గర్భిణిని యెట్లా వుంచాలి, యెంత సంతో

షంగా, యెంత జాగ్రత్తగా, చూడాలి? అప్పట్టే పిల్ల నష్టపడితే, మీలో యెవరు జవాబుదారీ? మీకేం? యిదే పెళ్లి అయిన తరవాత పుడితే యెంతో వుత్స వాలుచేసి, సంతోషపెడతారే? యిప్పుడుమాత్రం, అట్లానే కనటంలా? యిప్పుడు చివాట్లు, బ్బలూనా?

సుంద- అసలు వీడేనేమో! ఇదివరకు తెలుసునా ఆముండపిల్లకి?

సుశీ- ఛా! ఈపూరే కొత్త శివానికి.

సుంద- యిక్కడ పెడతాడుగావును దాన్ని తీసుకొచ్చి!

మహా- నాయనా, పంతులూ! సంబంధంలేనట్లు అట్లా మాస్తా వేమిరా? ఆ అమ్మాయి గతేమిటి?

(పంతులుమాట్లాడడు.)

వెంక- వాడికెందుకూ? అంతపరకే వాడికాస్త్కపలసింది. అచ్చు బోసిన ఆంబోతు.

సుంద- మొగాడు. వాడికేం?

మహా- పోనీరా, పంతులికి ఎదో ఉద్యోగమిప్పించి, ఆ అమ్మా యినీ వాళ్లే కాపరం పెట్టకూడదూ?

హను- (వేళాకోళంగా) చాలా బావుంది.

పంతు- (హనుమంతరావుతో) నీకెందుకు? యీనారి నాసంగతి యెత్తావంటె తంతా జాగ్రత్త.

సుంద- దాన్నా! దాన్నా! అకడుపొచ్చిందాన్ని, నాఅబ్బాయికా!

పంతు- దాంతోనా? అశూద్రదాన్ని పెట్టుకునా!

మహా- అయ్యో! మరి అశూద్రిది యింతవరకూ యెట్లా?

వెంక- నాపరువ్రా ప్రతిష్టా వుంచాలా? నాకు మళ్లీ యెవడన్నా *వోటియ్యాలా?

మహా- యిప్పుడేగా, యీ చైర్మను పని వొద్దన్నావు?

వెంక- అసలు "లా" వొప్పదు.

మహా- యింతవఱకు "లా" వొప్పుతుందా?

వెంక- యింతవఱకూ వొప్పదు. "లా" కి దీంతో యేం సంబంధంలేదు.

మహా- నేనేమీ తెలీదాన్నే! యేమెరగని ఆపిల్లని యీయన అన్యాయం చెయ్యడం, ఆతండ్రి చావబాదడం, యీయన సంబంధంలేనట్టు వొదిలెయ్యడం, ఆ పుట్టేబిడ్డ, పుట్టడమే దిక్కులేనిదై పుట్టడం, యింతవఱకూ "లా" వొప్పుతుందీ? యిద్దరికీ పెళ్లిచేస్తామంటే మర్యాదగా వొప్పదూ? పెళ్ళంటే యింతకంటే యింకేంకావాలి? "లా" ఆ అమ్మాయిని యితను పెళ్ళిచేసుకునేటట్టు చెయ్యలేదు, యింత అన్యాయం జరిగింతరవాత?

వెంక- నీకు రానురాను మతి పోతోంది, అమ్మా!

(శివం కాంతమ్మని చెయ్యిపట్టుకుని లాక్కొచ్చాడు. కాంతమ్మ సరిగా రావటంలేదు.)

శివం- మరి మీయింటికి వెళ్ళక యేం చేద్దామని?

కాంత- యిన్ని గోతులూ నూతులూ లేవూ......

శివం- బాగానేవుంది, పడ్డతరవాత, పీనుగుని కొయ్యడం, విచారణ, సాక్ష్యం, యివన్నీ యెవరు పడతారు! యీ చచ్చేవాళ్లు ఆసంగతి ఆలోచించనే ఆలోచించరు.

కాంత- నన్ను చావనియ్యను కూడా చావనియ్యకపోతే యెట్లా?

శివం- సుశీలా! ఆయన సామానులు చాకలిని తెమ్మను.

సుశీ- ఆయన్ని పంపించొద్దు. ఆయన వెడితే నేనూ వెడతాను.

సుంద- ఆయన వెడతే నువ్వు వెళ్ళడమేమిటి ?

సుశీ- మరి ఆయన్ని రమ్మని యింటికి పిలిచి అర్ధరాత్రి వెళ్ళ
కొడతారా ? మళ్ళీ కాలేజీలో నాకు పరువు వుండాలా ?

సుంద- అయితే, ఆపిల్లని యింటిలో పెట్టుకోమంటావా ?

సుశీ- శివం! నీకెందుకు ఆరేచ్‌కో, పోమ్మను.

శివం- యింత చదువుకున్నావు. మెడికల్ గ్రూపులో ప్రవేశిం
చావు ——

పంతు- ఆ నాయిళ్ళమ్మాయి యీయింటిలో వుంటే, నేనుండను.

శివం- స్ట్రాన్జ్రిల్.

హను- యింక ఆ అమ్మాయితో పని అయిపోయిందిగా ?

(పంతులు యీడ్చి హనుమంతరావుగారిని దవడమీద
కొట్టాడు. హనుమంతరావు కిందపడ్డాడు.)

పంతు- పేరెగితే తంతానన లేదూ ! నీ ప్రాణానికి నువ్వుకూడా——

సుంద- అన్యాయంగా వాడ్నెందుకురా కొట్టావు ? యిందాకట్నించి
నిన్ను అడ్డమయినమాటలూ నోటికొచ్చినట్టల్లాకూస్తున్న
వాళ్లుండగా ! నీ పౌరుషమేమయింది ?

(పంతులు కోపంతో శివంవొంక చూస్తున్నాడు)

సుశీ- అన్నయ్యా! నీ పొగరుమోతుతనం ఆయనమీద కాదు.
మామయ్యమల్లే తిండికి గతిలేక వొచ్చాడనుకున్నావేం
నీ చేతపడ్డానికి ?

పంతు- యేంచేస్తాడు ? యీమాటు నన్ననమను ?

సుశీ- (వొంక చూస్తూ గారితో) నాన్నా! యిక్కడ నాగెస్టుకి వయు
లెన్ను జరిగేట్టయితే యిప్పుడే వెళ్ళిపోతాం యిద్దరం...

వెంక- (పంతులుతో) చాల్లే, నోరుముయ్యి, మొహం తిప్పే
సుకు తిరక్క, యింకా మాట్లాడుతున్నాడు సిగ్గులేక !
ఛో ! అవతలికి ఛో ఛో!

(నారాయణరావునాయుడు వొచ్చాడు.)

నారా- యేమిటండీ! వృథా కోపాలు తెచ్చుకుంటే లాభ
ముందా ? మీరూ నేనూ వొస్తేంటు ఆ బిడ్డ గతేమిటి ?

వెంక- అందుకనే నేను చెపుతినిగా పాపం. ఆ బిడ్డని తీసుకెళ్లండి.

నారా- ఆరు నెల్లల్లో ఆమహాగండమో...— యెట్లాగన్నా
బయిటికి రాకుండా జరిగిపోతే ... ...

వెంక- యెక్కడికన్నా పంపించండి. యెవరూ అంతమాత్రం
సహాయంచేసే బంధువులు లేరూ ?

నారా- వెధవకులం. మాదానంగా ఘంటాలకులం ఎక్కడా లేదండీ.
ఎవరన్నా పేరుచెడిపోతే సంతోషిస్తామనే వాళ్ళే
తప్ప......

వెంక- ఏదోవొక సదుపాయం ఆలోచించవొచ్చు. ప్రస్తుతం—

నారా- అమ్మా! అమ్మా! మీకేం చూడలేదూ ?

వెంక- బ్రాహ్మలం, మా అమ్మాయిని మేమేం చేసుకోం...

సుశీల- నువ్వేం హెల్పు చెయ్యలేవ్రా ?

శివం- నేనేం చెయ్యను ?

సుశీల- నాన్నా! శివం, మెడికల్ మాన్. తలుచుకుంటే సహా
యం చెయ్యగలడు.

వెంక- నాకేం తెలీదు.

సుంద- అంతమాత్రం సహాయం చెయ్యకూడదూ !

నారా- (తటాలున శివం కాళ్ళమీదపడి) అయ్యా! బాబూ! నాపేరు నాప్రతిష్ఠ, నాకూతురు మానం, అన్నీ మీచే తుల్లోవున్నాయి. [illegible] లాగు [illegible] యీకొంచెం సహాయంచేస్తే [illegible]......

శివం- లెండి, లెండి. నాకు తెలీదాలా! నేనేం చెయ్యను?

నారా- మీకే తెలుసు. యేదైనా ఔషధమిచ్చి యీ గండం తప్పిస్తే......

శివం- మీరు పిరికివాళ్ళయితే, నాకేం? ఇమ్మోరల్. పాపం, [illegible] క్షమించండి.

నారా- అట్లా అనకండి. [illegible] తెలియపోతుంది దాని [illegible]. అదే [illegible]......

శివం- నేనేమీ చెయ్యలేను. మీ [illegible] మీభయం. ఆ అమ్మాయిమీద దయ [illegible]? ఆ [illegible] బిడ్డమీద దయేం? అందుకనేగావున్నది, అగ్నిసాక్షిగా స్త్రీని [illegible] చూడారు, యుండాలి? నాకు [illegible]?

నారా- యేమవుతుంది [illegible] దానికి! యెవరు పెళ్ళిచేసుకుంటారు దాన్ని?

శివం- నేనేమీకాదు. [illegible] పండంటి బిడ్డని నవ్వుతో ఎత్తుకుంటుంది. యీలోపల మీరు [illegible] చాలు.

నారా- మరి ఆ బిడ్డ గతి......

శివం- నాకియ్యండి మీకు సిగ్గయితే. నేను పెంచుతాను.

నారా- బాగానేవుంది. కొంచెమన్నా జాలిలేదాండీ? మమ్మల్ని తిట్టారు, గుండెల్లేనివాళ్ళమని.

శివం- ఇంక నాతో యీ విషయం మాట్లాడితే పోలీసురిపోర్టు చేస్తా.

వెంక- మీకు కష్టమయితే పోనీండి. నేనేమీ ఉడగలేదండోయి మిమ్మల్ని. నాకేం సంబంధం లేదు.

నారా- (కాంతమ్మతో) పోనీ, రావే! యెవరిసహాయం అక్కర్లేదూ !

శివం- యెట్లానో వొకలాగు, ఆపని చెయ్యాలని చూస్తున్నారు లెండి. యెప్పుడయినా, నాకు తెలిసిందంటే-

నారా- పోవయ్యా. అట్టే వాగకు. (కాంతమ్మతో) యేం వొస్తావా రావా ?

కాంత- నన్నేంచేసినా నేను రాను.

శివం- (షేకాండిచ్చి) గ్లోరీ, గ్లోరీ.

సుశీల- శివం! నిన్నుచూస్తే నాకు వొళ్ళు మండిపోతోంది.

మహా- అమ్మా! మీనాయనగారు కాక, యింక నీ సంగతి కావలసినవా ళ్ళెవరమ్మా ? వెళ్లు. నామాటవిని వెళ్లు.

కాంత- నన్ను చంపుతాడు, నేను వెళ్లను.

మహా- యేం చెయ్యకండీ !

నారా- దీన్నా వొదిలేది ? దీన్నా ?

(కర్రెత్తుతున్నాడు)......

శివం- స్టెడీ, స్టెడీ.

నారా- నువ్వెక్కడ పోగయినావయ్యా! (కాంతమ్మతో) రావే !

కాంత- రాను.

నారా- నీఖర్మం. చావు. ఎవరికాకావాలి పీడ వొదిలిపోయింది. (వెడుతున్నాడు)

(సుందరమ్మ లోపలినించి తొరతొరగా కాంతమ్మ దగ్గిరకొచ్చింది.)

వాసీ! యింకాపోలేదుటే నువ్వు? సిగ్గులేకుండా.
యెక్కడ పోగయినావే మాయిలాడి! పో! పో!
(జుట్టు పీకుతో బయటికి లాగుతోంది.)

శివం- (వెంకశ్లేశ్వర్లతో) డెవిలిష్. యింక నేను కల్పించేసుకోవాలి.

సుంద- ముందు నడు.

కాంత- యెక్కడికి పోనూ? యెక్కడికి? (ఏడుస్తోంది.)
(సుందరమ్మ కాంతమ్మ మెడపట్టి గెంటుతోంది)

శివం- (కోపంతో సుందరమ్మమీదికి పోయి, తోసేశాడు.)
నాగేస్తు. ఆమెని నేను తీసుకొచ్చాను. యేంచెయ్యకండి.

హను- యెవడ్రా నువ్వు? ఆడవాళ్ళని చెయ్యిచేసుకుంటావు?

శివం- అది యెవరు మనిషేనా! రాక్షసిలాగు అట్లా మనుషుల్ని పీకుతుంది?

(హనుమంతరావు శివాన్ని గెంటుతున్నాడు.)

శివం- చెయ్యి తియ్యి, వన్, టూ, త్రీ.

(హనుమంతరావుని బూడ్సుకాలుతో నడుంమీద తన్నాడు. పంతులు నవ్వుతున్నాడు.)

సుశీ- అయితే శివం! యేంచెయ్యమంటావు? ఆపిల్లని నువ్వు పంపించు. ఆమె యిక్కడ వుండడానికి వీల్లేదు.

శివం- ఛీ, ఛీ, చాలా నోబుల్ గర్లనుకున్నా నిన్ను. నీకే యిట్లా అయితే యెట్లా వుంటుంది?

సుంద- ఛీ, ఛీ, ఆవేం మాటలు? మతిపోచ్చుతోంది.

శివం- యేం, మీఅమ్మాయి ఆడదికాదూ? మీరుకాదూ? ఆడదయింతరవాత యెవరికయినా......

సుంద- (వెంకటేశ్వర్లతో) యేమిటండీ......

శివం- (సుశీలతో) నీకే అట్లా అయితే, వీళ్ళల్లో వొక్కరన్నా నీమీద ఒక్కరవ్వ జాలి చూపిస్తారా? యీ తండ్రి అట్లానే కొట్టేవారు. యీ తల్లి యిట్లానే యీడుస్తుంది. యీ అన్న అట్లానే వొదిలేస్తాడు.

సుశీ- నన్నూ దాన్నీ వొకటిగా కట్టావా? నాసంగతి నీకు తెలీదూ? యింతే! నేనూ అట్లాంటి ఫూల్‌ననే నీ వుద్దేశ్యం?

శివం- నువ్వు చాలా సైజ గా, యేం అపాయంలేకుండా, తప్పించుకుంటావు. ఈ అమ్మాయికి హృదయంవుండి పాపం, ఆయనచేతుల్లో, మోసపోయింది.

వెంక- యికచాలండీ, (కాంతమ్మతో) అమ్మాయీ వెళ్ళు.

శివం- నేనూ వెడుతున్నా (కాంతమ్మతో) రా, వెడదాము.

కాంత- నేను రాను.

సుశీ- శివం! శివం! నీకేం సెన్సెస్ లేవూ? యేమిటి అర్థరాత్రి, దాన్ని, దాన్ని, వెంటపెట్టుకెడతావూ?

శివం- యేం?

సుశీ- అందరూ యేమనుకుంటారు?

శివం- వీళ్ళందరిమల్లే వాళ్ళూ అందరూ యేమనుకుంటారో అని నాకు భయమనుకున్నావా? (నవ్వి) నిన్న నువ్వూ నేనూ వొంటరిగా వొస్తే యేమనుకుంటారు?

సుశీ- యేమనుకుంటారు ? నాకేం ? నేనిన్నోసెం టయినప్పుడు!

శివం- నేనుకాదూ ? యీ అమ్మాయికాదూ? యిన్నోసెంట్. నీఅంత కపటముంటే యిట్లా యెందుకవుతుంది ? మీ అన్నయ్య స్వభావం అప్పుడే కనిపెట్టేది. (కాంతమ్మతో) యెందుకురావమ్మా ? యిక్కడ వీళ్ళతో యేల్లావుం టావు ?

కాంత- మీ రెవరో కొత్తవారు. నేనెరగను యెక్కడికి తీసి కెడ తారు ?

శివం- అది నాకూ తెలీదు. యింకెవరన్నావుంటే బావుండును. సుశీలా! ఆబిడకి భయంగావుంది. నువ్వుకూడా రారాదూ, యివాళ రాత్రికి మాతో ? రేపు పొద్దున్న వొద్దాగాని.

సుశీ- ఛీ, అది నీతోవుండగా నీతో మాట్లాడుతున్నా మాట్లాడను.

శివం- సరే, యింకేంచెయ్యను ? (కాంతమ్మతో) నామీద నమ్మకంవుంచు నేనేంచెయ్యను ? రా ఇక్కడ వుండడం కంటె.

కాంత- రాను.

శివం- నేను వెడుతున్నా యీ హార్లెస్ పీపుల్ యింటో ఒక్క నిమిషం వుండను. సుశీలా వెడుతున్నా. సామానులు బంగాళాకి పొద్దున్నపంపెయ్యి.

సుశీ- నేనూ వొస్తా-

శివం- వొద్దు. నేనెట్లానూ రేపు వెళ్ళిపోతున్నా. నామనస్సేం బావుండలేదు. యీ అర్ధరాత్రివస్తే అందరూ యేమను కుంటారు ? నువ్వుకూడా 'ఫూలిష్'గా చేస్తావా ? నా

మీద దయవుంటే నీదయగల తల్లిగారు పాపం ఆ అమ్మాయిని యేం చేయ్యకండా చూడు. నామీద చూపించేదయ ఆమెమీద చూపించు.

సుశీ- మళ్ళీ యెప్పుడు?

శివం- తెలీదు. చాలా డిజప్పాయింటు చేశావు. మీ నాన్నగారి మల్లే, అన్నమల్లే, నువ్వుకూడా చాలా సెల్ఫిష్ ... కాంతమ్మమల్లే కాలేదు గనుక నువ్వుచాలా గొప్పదాన్ననుకుంటున్నావు. యీ హృదయంలేని, పరువు ప్రతిష్టల స్వార్థపరత్వముకంటె, వేయిమార్లు కాంతమ్మవలె, మోసపోవడం నయం. గుడ్ బై. (కాంతమ్మతో) ఎట్లాగూ నిన్ను వెళ్ళకొడతారు. వీళ్లు లోకమంతా కాలిపోయినా, ఇంకోరికోసం, ఒక కొంచమన్నా శాక్రిఫైస్‌డువీళ్ళకి అట్లావుంటేగాని, లోకంలో మర్యాదస్తులెట్లా అవుతారు? నేను వెళ్ళగానే నిన్ను తరుముతారు (సుందరమ్మనుచూపి) యీమె మీదపడి డెవిల్ లాగు (వెంకటేశ్వర్లతో) వెడతానండీ, థాన్క్స్.

(వెడుతున్నాడు)

వెంక- అమ్మా! వదిలిపోయినాడు.

సుంద- (కాంతమ్మతో) యింక నువ్వుకూడ నడు.

(కాంతమ్మ భయంలో పంతులు వెనకాలికి వెళ్లింది.)

పద, ఒసే! వాణ్ణే ముట్టుకో చెపుతా...

కాంత- పంతులుగారూ, పంతులుగారూ! (యేడుస్తోంది)

(పంతులు కాంతమ్మని ఒక్క తోపు తోశాడు, కాంతమ్మ పడ్డది.)

(సుందరమ్మ కాంతమ్మని జుట్టుపట్టుకుని యీడుస్తోంది)

వెంక- వుండు వుండు, ఏమిటిది ?

కాంత- పంతులుగారూ మీకాళ్లు పట్టుకుంటా ? మీయింటో దాసీగా వుంటానండి నన్ను. వెళ్ళగొట్టకండి. నాతో అన్న మాటలు జ్ఞాపకం తెచ్చుకోండి. వినరూ...

సుంద- (పంతులుతో) దానిమీద జాలిపడ్డావంటే, నువ్వుకూడా యింట్లోంచి నడవాలి.

మహా- నువ్వు వదులు వొకమాటు.

సుంద- వుండు ముందు దీన్ని లాగెయ్యాలి. అపరికిష్ట.

మహా- నేను పంపిస్తాగా !

(సుందరమ్మ వొదిలింది.)

మహా- అమ్మాయీ యేంచేస్తావమ్మా వాడు నిన్ను వద్దంటున్నాడు. వాణ్ణి పట్టుకు బతిమాలుకుని యేంలాభం ? యిక్కణ్ణించి వెళ్ళు.

కాంత- యెక్కడికి ?

మహా- మీయింటికి వెళ్ళవుకదా !

కాంత- వెళ్ళను.

మహా- శివంగారి దగ్గిరికి వెళ్ళరాదూ ? వీడిమీద ఆశపోయింది కదా, యిప్పుడన్నా !

కాంత- ఆయనెవరో, యెందుకు రమ్మన్నారో ?

మహా- నాపిచ్చినాయనా ? వీడిమీద నమ్మకమున్నా ఆయన మీద అపనమ్మకమునా ? యెట్లా బతుకుతావంట యీ లోకంలో ?

కాంత- నేనింక యెవరిని నమ్మను. నేను పంటరిగా వెళ్ళను, యెవరిదగ్గిరికీ. పైకి మంచిగా వుంటారు. అంతే.

మహా- యెంతగతి వొచ్చిందమ్మా. నీవంటిపసిదానికి ? యేం చేశావని నీకీగతి ? యేంచెయ్యనమ్మా నేను ?

(కాంతమ్మ యేడుస్తోంది)

మహా- యేడవకు. భయంలేదు. దిక్కులేనివారికి దిక్కులేని వాడే తోడు. అమ్మా నేను నీదాన్ని. నువ్వే నా కూతురువు. పదిహేనేళ్ళకిందట పోయింది నాకూతురు. నీయీడుదే. దేవుడు నిన్ను పంపించాడు. నాదగ్గిరే వుండు. నీకు భయంలేదు.

(కాంతమ్మ మహాలక్ష్మమ్మని కౌగిలించుకుని యేడుస్తోంది. మహాలక్ష్మమ్మ కళ్ళవెంబడి నీళ్ళు కారుతున్నాయి.)

వెంక- అమ్మా ! అమ్మా ! నీకు మతిపోయిందీ—

మహా- అవును నాయనా ముసలిదాన్ని. నాకింకా మతెన్నా ళ్ళుంటుంది ?

వెంక- యీ నాయుడు పిల్లని మనింట్లో పెడతావా ?

మహా- యేం ?

సుంద- యీయింట్లో వుండడానికి వీల్లేదు.

వెంక- వీల్లేదు.

మహా- నాకు తెలుసు నాయనా, పుణ్యాత్ములు మీరు యీ దిక్కులేని పిల్లని వుణ్డేరని. నాడబ్బిట్లా పారెయ్యి. వేరే యిల్లద్దెకి తీసుకుని, యీపిల్లతో కాపరం వుంటా.

వెంక- నాపేరో ? యింకేమన్నా వుందా ?

మహా- పోనీ, యెక్కడికన్నా పోతాలే.

వెంక- యెక్కడికి ? నేనొక్క దమ్మిడీ యివ్వను. యెట్లా బతుకుతావు ?

మహా- యెట్లాగో పోకలాగు. ఆయన పాపం, శివంగారు వున్నారుగా ఆయనదగ్గరికి వెడుతున్నాం.

వెంక- ఛా, ఛా, వాడితోనా ? ఆ నాస్తికుడితో, వాడికి కులం లేదు. నువ్వు......

సుంద- పోనీండి. మీ కెందుకు ?

మహా- ఈ నాయుడిపిల్లని కాపరించుకున్న నాకుమాత్రం యింక కులమేమిటి నాయనా ? ఈ కడుపుతున్న పిల్లని చేరతీసిన నాకు పరువేమిటి ? వెడతాను.

వెంక- అమ్మా! నువ్వు వెళ్ళడానికి వీల్లేదు. నా ప్రతిష్ఠ నేం చేశావు? మా అమ్మ ఆ శివంగాడితో యీ పిల్లని పెట్టుకుపోయిందంటే, యేమన్నావుందా ?

మహా- తెల్లారకట్ల గాల్లోనే వెళ్ళిపోతాంలే ? కాశీపోయినానని చెప్పు అందరితో !

వెంక- అయ్యో! నాకంటె, యీ సంసారంకంటె, ఆ దిక్కుమాలినపిల్ల, యెక్కువయిందా ?

మహా- మళ్ళీ వొస్తాలే, మీరు రానిస్తే. నేను లేకపోతేమాత్రం మీ కేంలోటు ? (కాంతమ్మా, మహాలక్ష్మమ్మా వెడుతున్నారు.)

సుంద- అమ్మా ! యిప్పటికి వొదిలింది పిశాచం. దానితో కూడా యీ ముసలిదాన్నికూడ యెత్తుకుపోయింది.

వెంక- పంతులూ, ఎంతగోల తెచ్చిపెట్టావురా. ఇంకనయిన బుద్ధికలిగివుంటావా ?

పంతు- యిట్లా పరువెత్తుకొస్తుందనుకున్నానా ?

సుశీ- ఇంక పరవాలేదు. తమ్ముడు యే ఇబ్బంది తెచ్చిపెట్టినా శివం ఇంటికి పంపితేసరి. అమ్మమ్మకూడా వుంటుంది.

సుంద- సరే, దీనికా మొగాడితో స్నేహం తప్పిపోయింది. యెంత అపరిష్ట !

పంతు- యీ సుశీలని చదివించడం వొచ్చింది, ఇదంతా.

సుంద- యింక చాలు యీ చదువు. యింట్లో కూచో.

సుశీ- నేనా మానేది ?

సుంద- దశావడిస్తాడు ?

సుశీ- శివం

సుంద- ౧ • సుశీలకి వాడితో స్నేహముయిందికద !

సుశీ- ఠే , స్నేహం ? వాడిచేత యేదు పోదుగూతా యెనా టమీ చెప్పించుకున్నా. నాకు పాఠాలు చెప్పడంలో, తనపరీక్షకూడా తప్పేట్టున్నాడు. కాని కాంతమ్మమల్లె వెర్రిదాన్నా పిచ్చిదాన్నా ? యెంత దూరానవుంచాలో, అక్కడే వుంచా.

సుంద- మరి వాడిమీద పడ్డావు ?

సుశీ- (నవ్వుతో) నేను పడతా, వాణ్ణి యేడిపించడానికి. వాడు నన్ను ముట్టుకుంటే, తంతా. నా పరువూ ప్రతిష్టా పాడుచేసుకుంటానా ?

సుంద- వొచ్చినప్పుడు ఆ వాగుడంతా యేమిటి ?

సుశీల- మీకు నామీద ఆస్తి అధికారం లేదనీ, అణిగి పడివుండే మునుపటి శుశీలను కాననీ, మీకు చూపించడానికి. అంతేకాని నా ప్రతిష్ట నేను పాడుచేసుకుంటానా ? నేను వాడిచేతుల్లో మోసపోతానా ?

పంతు- వెధవ, వాడితో యెట్లా స్నేహం చేశానంట. ఆ యెంగిలి ముండని వెంటేసుకు వెళ్ళాలనే వాడి యెత్తంతా. కాని కాంతమ్మ అప్పటికీ నన్ను వొదలదు. ఆడవాళ్ళముందర వాడెందుకు పనికొస్తాడు? నేను తన్ని [illegible]సేగాని కాంతమ్మ కదిలిందా వాడు బతిమాలితేమాత్రం? యిప్పుడయినా, నేను పిలిచానంట.....

వెంక- చాలు, ప్రతాపం. యింతకీ అల్లరి గోల లేకుండా జరిగిపోయింది. నాయుడితో కాంతమ్మనీ, అమ్మనీ తోడో స్తారు ఏ మాసని చెప్పొచ్చు. ఆ కృతజ్ఞుడు, అక్కమ్మనీ, చెప్పుడుమాటలు విన్నాడు. ఆ వాడు ఇళ్ళన్నీ నావే.

పంతు- సుశీల ఆ శివాన్ని తీసుకొచ్చింది. చాల మంచిపని చేసింది.

సుశీ- కాని శివం చాలా గొప్పవాడు. నాన్నా! చాల సంగతులు నేర్చుకోవాలి శివం దగ్గిర్నుంచి.

(తెరపడింది.)



సుందరం

పాత్రలు

వెంకట్రామయ్యగారు :—తండ్రి.

లక్ష్మీదేవమ్మ :—తల్లి.

రంగారావు :—భర్త.

సుందరం.

నారాయణరావు :—పినతండ్రి.

సీత :—నారాయణరావు భార్య.

రామమూర్తి :—సీత అన్న.

శశిరేఖ.

సుందరం

ఒకటవ రంగం

(వెంకటాద్రిమయ్యగారి యింట్లో పడకగది. శోభనానికి అలంకరించివుంది. పట్టెమంచం; బల్లమీద ఫలహారాలు; అత్తరూ, గంధం, పువ్వులూ. రంగారావు చిరునవ్వుతో మంచం మీద కూచునివున్నాడు శోభనం పెళ్ళికొడుకు అలంకారం. లావుగా, నల్లగా వున్నాడు. [illegible]. గది పక్క తలుపులోంచి, యిద్దరు ముత్తయిదువలు సుందరాన్ని తీసుకొచ్చి దిగవిడ్చారు. సుందరానికి పదహారేళ్ళు, లావు, మాచిరంగు వొంటికి. శోభనం పెళ్ళికూతురువేషం. సుందరాన్ని లోపలికి నెట్టేసి. ఆయిద్దరూ బయట తలుపేసుకు వెళ్ళారు. సుందరం అక్కడే నుంచుంది).

రంగ- యిలారా, కూచో.

(సుందరం వెళ్ళి పరుపుమీద దూరంగా కూచుంది.)

ఆ తాంబూలం యిల్లా తే!

(యిచ్చింది. తింటున్నాడు.)

ఆ గంధంగిన్నె యియ్యి.

(యిచ్చింది, కొంచెం తీసి, వొంటికి సుందరానికీ పుయ్యబోయినాడు. దూరంగా జరిగింది.)

పోనీ, నాకొంచెం పుయ్యి. యింతా సిగ్గేమిటి? యిల్లారా, దగ్గిరగా,...రావూ...ఆసిగ్గేమిటా చూస్తాగా...కదలవేం?...నేనే కదలాలి......

(వొంగి సుందరాన్ని లాగుతున్నాడు.)

సుంద- వొదలండి.

రంగా- యింకా వొదలడమేమిటి? వొదలడమే! నన్నే నువ్వు వొదలవు. (నవ్వుతున్నాడు)

సుంద- చిన్నాన్న రాసిన వుత్తరమేమంటదలా?
(వొదుల్చుకొని మళ్ళీ దూరంగా కూచుంది)

రంగా- (మొహం చిట్లించి) అయితే——

సుంద- ఆ వుత్తరంలో రాసిన సంగతి కేమంటారు?

రం- ఆ మతిపోయిన వెధవ, కలిస్తున్నాడు, వాడు, రాసిన వుత్తరానికి సంజాయిషీ చెప్పడమేనా, నాపని, యీ రాత్రి? యిట్లారా, అంతకంటే మంచి——

సుంద- నేనే ఆ వుత్తరం రాయించింది

రంగ- నువ్వా? నువ్వా? నువ్వు! నవ్వు - అయితేమాత్రం -

సుంద- దానిసంగతి ముందు మాట్లాడండి.

రంగ- (చిరునవ్వుతో) తరవాత ముందు రా! అన్ని సందేహాలూ - (లేవబోతున్నాడు)

సుంద- వొద్దు. ఇట్లా రా వొద్దు. నాకిష్టంలేదని రాయలేదూ?

రంగ- కార్యం నీకిష్టంలేదనా? యిప్పుడేమి లాభం? అయిపోయిందిగా?

సుంద- యేం కాలేదు.

రంగా- నీకు జబాబు చెప్పడం యిట్లాకాదు. యేంకాలేదూ?
(వొంగి మీదికి వొరుగుతున్నాడు)

సుంద- (చాలా అధికారంగా) నన్ను ముట్టుకో వొద్దు.
(రంగారావు, ఆకంఠం విని దడిసి ఆగాడు).

రంగ- ఆడదానివి కాదూ? యింతలోకే పోవడమేమిటి?

సుంద- ఆడదయితే యిల్లుముండి తీరాలా—

రంగ- వుండకెళ్ళా! యెవరికోసం?

సుంద- ఆడది బతికేది, యిల్లుముండి తీరాలని కిష్ట మాట.

రంగ- అవును సంసారానికి కదూ— భర్తకోసం, పిల్లలకోసం.

సుంద- అంటే పిల్లల్ని కనడానికి. పెంచడానికి, మళ్లీ వంటా ప్రాకడానికి? — అయితే మొగాడు బతికేదం—

రంగ- సంసారం పోషించడానికి, సంపాయించడానికి.

సుంద- అంటే వుద్యోగం చెయ్యడానికి, అధికారం చెయ్యడానికి, లోకానుభవం సంపాయించడానికి — ఆడది మాత్రం, మొగాడు యింటికొచ్చినప్పుడు, పిల్లల్ని కనడానికి సిద్ధంగా వుండడానికి— నేను మరనా, బానిసనా, మీకింద పిల్లలు కని అంటకంటు లేమీ లేక పడి వుండడానికి? అట్లా అయితే, నామీద నాకు పరమ అసహ్యం పుడుతుంది. నన్ను ఇంకోళ్ళని అట్లా వుపయోగించనీను.

రంగ- అయితే పెళ్ళెందుకు చేసుకున్నావు?

సుంద- నేను చేసుకోలా, నాకు చేశారు.

రంగ- అవును. నీతల్లిదండ్రులు చేశారు. నువ్వు వొప్పుకోవాలి.

సుంద- యెందుకు వొప్పుకోవాలి?

రంగ- వాళ్లు నిన్ను కని పెంచి, నీయోగక్షేమం విచారించే దానా పెళ్లి...

సుంద- మీ తల్లిదండ్రులు మిమ్మల్ని మీ వుద్యోగం మానెయ్యమంటే మానేస్తారా? మిమ్మల్ని కని పెంచి,

రంగ- నేను పెద్దవాణ్ణి.

సుంద- నేను కాదూ ?

రంగ- నేను మొగాణ్ణి.

సుంద- నేను ఆడదాన్ని.

రంగ- ఆడదానివి గనకనే...నువ్వెవరంట వొద్దనడానికి ?... సంఘం పెట్టిన యీ కట్టుబాట్లని తోసెయ్యడం శక్యమే?

సుంద- తోసేస్తున్నా చూడండి, నాజీవితం సంగతి నేను చూసుకోకపోతే, యింకెవరు చూస్తారు ?

రంగ- నేనూ, నీభర్తని, నేను.

సుంద- మీకంత కష్టమెందుకు ? నాజీవితం సంగతి నేను చూసుకోలేనప్పుడు మిమ్మల్నడుగుతాలెండి. భర్త యితే నా ఆత్మ, ప్రాణం అన్నీ మీవే ? నాకింక యిష్టమనేది లేదూ ?

రంగ- నేనుండగా నీకు స్వేచ్ఛెందుకు ? నీకేం తెలుసు ? మనిద్దరికీ ప్రేమవుంటే యిద్దరి యిష్టం వొకటి కాదూ ?

సుంద- కాలేదూగా యిప్పుడు మరి ? పోనీ అంత ప్రేమ వుందన్నవారు నామాటే వినరాదూ ?

రంగా- నువ్వు కాపరమే వొద్దంటే యింక నీతో వాదించేదేమి ? నువ్వాడదానివి కావన్నమాట !

సుంద- యెట్లా చేస్తే అట్లా వొప్పుకుంటే ఆడది, లేకపోతే ఆడది కాదు, కొజ్జా. అట్లానే పిల్లల్ని కననిస్తే ఆడది, లేకపోతే కొజ్జా. పాలిస్తే ఆవు యియ్యకపోతే కాదు. నేను బతికింది, ఆడుకుంది, చదువుకుంది——అంతా యీ దేహాన్ని పెంచి, మీచేతుల్లో పెట్టి, మీ కామానికి వుపయోగ

పరిచేలుంటుకా ? నాకు బతకడానికి హక్కులేదూ మీ దాసినై తప్ప ?

రంగ- లోకంలో అందరూ వొప్పుకోటంలా ?

సుంద- వాళ్ళ ఖర్మం.

రంగ- సంసారం అక్కర్లేక యేంచేస్తామని ?

సుంద- నేను చిత్రలేఖనం నేర్చుకుంటున్నా, దానిమీద చాలా ఆసక్తివుంది.

రంగ- నేర్చుకో, నేను వొద్దన్నానా ?

సుంద- నాకు వొంటలోనూ, పిల్లలలోనూ మీరు చెప్పినట్లా చెయ్యడంలోనూ వ్యవధివుండదు. నేను నేను దగ్గిర నేర్చుకోవాలి, అనేక వూళ్ళు తిరగాలి, పిల్లలు బరువు. మీరు తెలిసేతో ఆశలు పెడతారు, సాగదు.

రంగ- యీ చిత్రలేఖనం కోసం సంసారం పాడుచేసుకుంటావా ? చిత్రలేఖనం యెవరి కుపయోగం ?

సుంద- నాకు.

రంగ- స్త్రీ భర్తకి, పిల్లలకి వుపయోగపడడానికి.

సుంద- కాదు. ముందు తను తనకి వుపయోగపడడానికి.

రంగ- నాసంగతో ? నాకు భార్య కావాలి.

సుంద- నాసంగతో ? నాకు భర్తా పిల్లలూ, అక్కర్లేదు.

రంగ- (కోపంతో) ఆడదానివి నువ్వు నాకు చెప్పడమేమిటి ?

సుంద- మొగవాడివి నువ్వు నాకు చెప్పడమేమిటి ?

రంగ- ఆహా ! చెప్పనా, చెప్పడమ్మేమిటో ?

(లేచివెళ్ళి, తటాలున, దర్వాన్ని కావిలించుకుని మంచంమీదికి తోసేస్తున్నాడు. రం పెనుగులాడుతోంది)

సుంద- యిదే, మొగాడుకావడం, పశుబలం. మన్నపోతునయ్యం.

రంగ- (పోట్లాడుతో) ఎంతబలమే! రాక్షసివిగాని, ఆడదానివి కాదు. దెయ్యం!......నిన్నిట్లాకాదు......నాచేతుల్లో చిక్కి.........యింకెక్కడి కెడతావు?......అబ్బా, వొదులు, వొదులు. నిన్ను......

(చివరికి మంచంమీద పడేసి, అణుస్తున్నాడు.)

సుంద- వొదలండి. పశువులాగు, ఆడదాన్ని అట్లా పడెయ్యడం సిగ్గెయ్యటంలా, నెప్పి, వొదులు, చేతులో బలముందని ...కాని నీకా నేను లోబడేది?

(అతన్ని ఒకతోపు తోసివేస్తోంది)

రంగ- (కోపంతో) మొవడంట నిన్ను కన్నదీ, పెంచిందీ? ఎవడో దెయ్యంగాని......కనుక్కుంటాగా? యీ శోభనం మెందుకు చేశారో? వేళాకోళమా! మాట్లాడకుండా పడివుంటావా? మీవాళ్ళని పిలిచి అల్లరి చెయ్యనా?

సుంద- పిలుచుకోండి.

రంగ- అన్నిటికీ తెగించిన దానికి నీకేం భయం?

(తలుపు దగ్గిరికెళ్లి)

యేమండోయి, మామగారూ, ఇట్లారండి వొక్క మాటు......

(వెంకటా్రమయ్యా, నారాయణరావ్వూ, లక్ష్మీందేవమ్మా వొచ్చారు.)

వెంక- యేమిటండీ?

రంగ- దాన్నే అడగండి

వెంక- యేమే, సుందర

సుంద- నే నిక్కడుండను, నన్ను బయటికి పోనీండి.

లక్ష్మిం- అదేమిటి?

రంగ- (కోపంగా) యేమిటండీ! యిదంతా నేనుకి చేశారా. యింకేమన్నానా? మీ అమ్మాయి కాపరం చెయ్యదుట.

సుంద- (రౌద్రంతో) నే నిదివరకే చెప్పలా మీతో?

నారా- (రంగారావుతో) నేను మీకు రాయబారేమండీ?

రంగ- రానీ. మీ అంతటి మహానుభావులు రాయబారిని, నా శోభనం మానుకుంటానా?

నారా- శోభనం మీదేనా, సుందరాంగికి కాదూ? దాని యిష్టమక్కర్లా?

రంగ- ఆడదాని యిష్టమేమిటి?

నారా- ఆడది మనిషి కాదూ? దానికి యిష్టం అయిష్టం లేవూ? కోపపడేదాన్ని — పశువులన్నా చెయ్యనే అల్లా?

రంగ- లోకంలో అంతా పిల్లల్ని అడుగుతున్నారా?

నారా- అవును. ఆడదాని నోరు కట్టేసిన యీదేశంలో — సీతా, సావిత్రీ, మొదలయిన పతివ్రతల దేశం కదండీ, అందు కునే, యిట్లా గోలపెడుతున్న పిల్లల్ని —— యిది పెళ్ళి కాదు — రాక్షసం — దౌర్జన్యం — బందిపోటు — మొగుళ్ళు కాదు పశువులు —

వెంక- నారాయణా నీ కెందుకు పూరుకో (రంగారావుతో) యిప్పుడేమంటారండీ!

రంగ- మీ అమ్మాయిని సరిగ్గా వుండమనండి. తిరగపడుతోంది.

వెంక- మమ్మల్ని పిలవడం యెందుకు? మేమేం చేస్తాము? ఆడ దాన్ని లోబరుచుకోవడం చాతకానివాళ్లే-

రంగా- యిది ఆడదా ?

లక్ష్మి- (సుందరంతో) యేమే, నీకేం పొయ్యేకాలమే ?

రంగా- ముట్టుకుంటే రక్కుతోంది, దూకుతోంది—

వెంక- యేం పరవాలేదు. మొదటలంతే అందరూ! దూక్కుండా చెయ్యాలిగాని-

రంగా- అరుస్తుంది.

వెంక- అరవనీండి, యిష్టమొచ్చినట్టు. యీయింట్లో కొన్ని కారణాలవల్ల చెప్పినమాట వినకుండా తయారయింది. యీపిల్ల అందుకనే మీచేతుల్లో పెడితే తిరిపోతుందనుకున్నా. అరవనీండి, యెవ్వరం వినిపించుకోము. చుట్టుపక్కల యెవ్వరూరారు. తన భార్యని తను స్వాధీనం చేసుకుంటే నోరెత్తేదెవరు ?

నారా- యేమిటి బలికింపే గొఱ్ఱెపిలాగు, నన్ను బలవంతంగా—

వెంక- ఛా, వూరుకో, నీ కెందుకు, నడు—

రంగా- (నారాయణరావుతో) పవిత్రమైన యీ హిందూ సంసారాన్ని యిలాంటి ప్రేమ ప్రవాహాలలో పాడుచేస్తారా ? సీత, దమయంతుల ప్రతిభకి చూసి యీదేశాన్ని యిట్లా—

నారా- యేకపత్నీవ్రతులు, శ్రీరాములూ, హరిశ్చంద్రుడూ వున్నదేశం కాదూ—

రంగా- అవును, అందుకే—

నారా- వుండండి. వొస్తా

(వెళుతున్నాడు)

వెంక- (సుందరంతో) సరిగ్గా వుంటావా లేదా ?

సుంద- నే నసలీ గదిలో వుండను.

వెంక. వుండవు ? నిన్నింక మాటలతో పోనీను. ఆ పొగరెగిరి పొయ్యేట్టు, వొక్కసారి—

సుంద- దెబ్బలు చాలానయం, ఆ ఘోరంకంటె—

వెంక- పట్టుకోవయ్యా— (లక్ష్మీదేవమ్మతో) రావే వెడదాం— (రంగారావుతో) మీరు మ ... ఆడదాని మాటలకి జడుస్తారా ? యీ కాపురాలు చేసే ము ... యిద లందరూ, పదిపిల్లల తల్లులుకూడా, మొదట యిట్లా అల్లరి చేసినవారే—

(నారాయణరావూ, శశిరేఖా వొచ్చారు, శశిరేఖ యిర ... చెయ్యోళ్ళది. అందంగా వుంది)

నారా- (రంగారావుతో) మీకోసం యీమె వొచ్చిందండి.

శశి- దొరికావా ? యేమనావు ? భార్యను తెచ్చుకోవని వొట్టెయ్యాలా ?

రంగ- యిదేమిటి యిక్కడికొచ్చావు ? యెట్లా వొచ్చావు ?

శశి- యెట్లానో వొకలాగు ... వెళ్ళండి. నేనే యీయన భార్యని.

వెంక- యేమిటిది ?

నారా- వాళ్ళిద్దర్నీ మాట్లాడుకోనీండి, ముందు. రండి. రా, సుందరం. యేకపత్నీవ్రతుల దేశ మిది.

(తెర పడ్డది.)

రెండో రంగము.

(వెంకట్రామయ్యగారి యింటో సుందరం గది. చిత్రకారుడికి కావలసిన సామానులున్నాయి. గోడని అయిదారు పటాలు, రంగులు, బ్రిషులు, యీజిల్సు, కుర్చీలూ, బల్లా. సుందరం, పటం వ్రాస్తోంది. నారాయణరావు వొచ్చాడు.)

నారా- సుందరం, రంగారావు మళ్ళీ పెళ్లి చేసుకుంటున్నాడు. యిదుగో శుభలేఖ !

సుంద- (నవ్వుతో) యెన్నేళ్ళుంటాయో పిల్లకి ? యింకా మళ్ళీ యెన్నేళ్ళాగాలో, పాపం ?

నారా- మనం అడిరిపోతామనుకొని వుంటాడు బహుశా, యీ శుభలేఖతో—

సుంద- యిది చూసిన తక్షణం వెళ్లి కాళ్ళమీద పడతామనే—

(వెంకట్రామయ్య వొచ్చాడు)

వెంక- సుందరం, చూశావా ? యిప్పుడేమంటావు ?

సుంద- కొత్తేముంది ? అనుకుందేగా !

వెంక- మరి యేమాటావంట ?

సుంద- యేమాటా! యిట్లానే వుంటా.

వెంక- యెన్నాళ్లు ! యెట్లావుంటావు ?

సుంద- యెన్నాళ్ళయినానూ. యెందుకంత ఆశ్చర్యం ? యెుగాడయితే యీ బొమ్మ లేసుకుంటో బతికితే ఆశ్చర్యపడతారా ? ఆడదాని విషయమై ఆశ్చర్యమెందుకు ? నన్నూ మీ కొడుకనుకోండి.

వెంక- అదికాదు, పెళ్ళి మరి.

సుంద- దానికి దిగులు పడకండి. నేను దిగులుపడేది మీ కోసమే?

వెంక- ఏమో! ఎప్పుడూ యిల్లా వుంటావేమో, మనసు మార్చు కుంటావేమో!

సుంద- మీ కపరిదృష్టి తెస్తానా? ఆ భయంలేదు. ఆ అపరిదృష్టి నాది. మీకేం? మీ కెప్పుడు కష్టంగావుంటే ఆ కష్టం చెప్పండి. నేనే వుంటా.

వెంక- వుండి? నాకెప్పుడూ యిల్లావుంటావు!

సుంద- ఇల్లానే. ఆశ్చర్యమేముంది?

వెంక- ఆడదానివి. నా కంటేరిగా? ఎందుకలా యిచిస్తుంటావు? హాయిగా, నిశ్చయమంటే కాపురం చేయగల్గునుసు—

సుంద- అదే అర్థంకాదు మీకు. ఆడదానికి రూపాలూ, గుణాలూ, ఆదర్శాలూ, మోహాలూ, వుండని యీ దేశంలో వాళ్ళు సంపూర్ణంగా నశించిపోయినారు. చంద్రుడికి సూర్యుడిలాగ కాంతికి గతిలేనట్లు, స్త్రీ మనస్సులో కోర్కె, స్వంత వ్యక్తిత్వం కనపడ్తేదా, అణిచి పడతారు, చంద్రుడు యెండ కాసినట్లు. పతిభక్తి, పాతివ్రత్యం అనే పేరుపెట్టి, ఆడదాన్ని చంపారు. యీ దేశంలో ఆడవాళ్లు లేరు. మొగాళ్ళూ, వాళ్ళప్రాణంలేని నీడలూ.

వెంక- తెలీటంలా. యీ బొమ్మలు గీసుకోకపోతే ఏం?

సుంద- వీళ్ళందరూ, మొగాళ్ళు పుస్తకాలు, వ్రాయడం. సంగీతాలు పాడడం, శిల్పంచెయ్యడం. యివన్నీ లేకపోతేనేం? అట్లానే, నాకూ యీ కోర్కె, యీ ఆదర్శం, వుంది. యిది ఆటకాదు. నా జీవన రహస్యం. చిలకలు ఆకా

శంలో ఆడకుండా వుండలేనట్లే, నేనూ యీ బొమ్మ లెయ్యకుండా వుండలేను.

వెంక- సరే, నీకంత రూఢిగావుంటే నేనేంచెయ్యను? యెవరి కర్మ మెట్లావుంటే అట్లా జరిగి తీరుతుంది.

(వెడుతున్నాడు.)

సుంద- పాపం- నాన్న నిచూస్తే విచారం వేస్తుంది. యెటూ చెప్పలేడు. నాన్న కాగా, యింత మంచిగా వ్రాసు కున్నాడు గాని—

నారా- యేం మంచిలే! ఆరాత్రి యేమన్నాడు? ఆబోగంది, శశిరేఖలో కూడా, నిన్ను, పంపుతానన్నాడు. యింక నిన్ను తీసుకొని యింటోంచే, వెడతానంటే, వ్రాసు కున్నాడు.

సుంద- నీమీదుంది కోపమంతా, నువ్వే దీనికంతా కారణమని తెలుసు. నువ్వు లేకపోతే యేమయ్యేదాన్ని? వాళ్ళింటో యీపాటికి, రాత్రికి తయారుగా, సంగారించుకొంటో వుండేదాన్ని— అబ్బా! యీ దేశంమొల్లా భరిస్తోందో గాని యిందరు స్త్రీ లవాళ్ని—

నారా- ఆడమనిషి ఒకళ్ళకి వుపయోగార్ధంతప్ప యింక పనికిరా దనడ మంత నీచమూ, ఘోర మింకేం లేదు.

(రామమూర్తి వొచ్చాడు. ముఖ్ఖమేల్లు)

నారా- రా, రా, బావా, పెళ్ళి శుభలేఖ లొచ్చాయి.

(శుభలేఖ రామమూర్తి చూస్తున్నాడు.)

రామ- (మోహంలో భయంలో) అయ్యో! అయ్యో! యెట్లానో సమాధాన మవుతుందనుకున్నా. అయిపోయిందీ?

నారా- సమాధానం యెట్లా అవుతుందనుకున్నావు? సుందరం వొప్పుకుని వెడుతుందనుకున్నావా?

రామ- యేమో! వెళ్ల కూడదూ? యింకేముంది?

సుంద- (చిరునవ్వుతో) ఎందుకండీ అంత దిగులు?

రామ- దిగులు కాదమ్మా మరి? అన్యాయంగా సంసారం పాడయింది? యింక వొక్క దానివి లోకంలో యీ పాడు సంఘం మళ్ళీ పెళ్లి చేసుకోనీదు.

సుంద- యింతేనా అండీ? మళ్ళీ గొప్ప సంస్కర్తలు, వితంతువులకి పెళ్ళిళ్ళు చేస్తారు. రజస్వలయినతేగాని వివాహం చెయ్యకూడదంటారు?

రామ- అవన్నీ కుటుంబాలు నిలబెట్టడానికేగాని, యింకా కుటుంబాలు వృద్ధిచెయ్యాలనీ—

సుంద- మొగాడే పెళ్ళాన్ని వొదిలేస్తే యిట్లా దిగులు పడతాడా? సంస్కరణమంతా యింక పెళ్ళిళ్ళు చేసి, ఆడదాన్ని అణగ తొక్కడానికే.

రామ- యేదో కారణముంటుంది వొదలటానికి. అయినా నేకే విధంగా బతుకుతాడు. మొగాడికేం?

సుంద- యిప్పుడు నాకు కారణం లేదూ?

రామ- అయితే ఆయనకేం నష్టం? నీకేగా!

సుంద- నాకేం? నాచిత్రలేఖనం నేనూ వున్నాముగా, యింకేం కావాలి?

రామ- చిత్రలేఖనంతో సరిపోతుందా, ఆడదాని బతుకు. సంస్కారం లేనిది—

సుంద- మొగాడు యెవరన్నా, నాకు సంసారంవుంది, నా పెళ్లాం వల్ల పిల్లల్ని కనడం తప్ప యింకేమీ పనిలేదంటే, అట్లాంటివాడిమీద మీకెంత గౌరవ ముంటుంది? ఆడ దట్లా కాదూ?

నారా- సృష్టిలో తినడం కనడం తప్ప యేమీ యెరగనివి జంతువులు, మనుషులు కాదు. ఆడదిమాత్రం ఆ జంతువుగానే వుంది యింకా— వొంట చెయ్యడం నగలు పెయ్యడం రెండు పను లెక్కువ నేర్చుకుంది యిన్ని శతాబ్దాలకీ.

రామ- ఆడవాళ్లు వుద్యోగాలుచేస్తే వొంటా, పిల్లల్ని పెంచడం యెవరు చేస్తారు?

నారా- పాకీవాళ్లు పనుప్రుతుంటే, దొడ్లెవరూడుస్తారన్నట్టుంది. దొడ్లు వూడుస్తున్నారు గనక, గతిలేక, యెప్పుడూ యింక, వాళ్ళని అట్లాగేవుంచి దొడ్లు వూడిపించాలి కదూ?

రామ- అయితే సంసారంకోసం ఆడది త్యాగం చెయ్యాలి. ఆడదాని జీవితం యిట్లాంటి త్యాగంలోనే సార్థకమవుతుంది. యిద్దరినీ వేరు విధంగా చేశాడు దేవుడు.

సుంద- దేవుడే విధించారంటారు, ఆడవాళ్ళకీ దాస్యవృత్తి? మన దేశానికి కూడా దేవుడదే విధించినట్టున్నాడు. హిందూమాత స్త్రీయేగా! మొగవాళ్లూ, ఆడవాళ్లూ భేదంగా వుంటే, వొకళ్ళు వొకళ్ళకే దాసులు కావాలనివుందా? దేవుడు అనేక రంగుల మనుషుల్ని చేశాడు. వొకళ్లు వొకళ్ళకి దాసులు కావలసిందే?

రామ- ఆడది గనక గుమ్మంబయిట పడితే యేమన్నావుందా ? బలహీనురాలు. అనేక ఆపదలు తటస్థిస్తాయి. ఒక్కత్తా సంరక్షణ లేనిదే నిలబడలేదు.

నారా- ముందు రెక్కలు తెగగొట్టేది, నిలబడలేదనేదీ ! కొన్ని యేళ్ళల్లో దేశాలే దాస్యబుద్ధి తెచ్చుకున్నాయంటున్నారే, అనేక యుగాల్నించి పడివున్న ఆడవాళ్లకి దాస్యబుద్ధిరాలా, బలహీనులుకాలా? అయితే దేశాలూ ఆడవాళ్ళూ—

రామ- ఆడది ఆర్జించినా, తెలివివున్నా, మొత్తానికి పిల్లలకోసం త్యాగం చెయ్యాలి, తన స్వాతంత్ర్యాన్ని. తల్లి పిల్లమీద చూపే ప్రేమకన్న అందమయింది లోకంలో యింకేముంది ? తన హృదయమంతటితోనూ లోకాన్నంతా వొదిలి, తన శిశువులో, ఆనందాన్ని అనుభవిస్తుంది, హిందూస్త్రీ.

నారా- అట్లాంటి త్యాగాలవల్లే దేశం యిట్లా పాడయింది. అవసరమైన త్యాగంచేసే వాళ్ళంత నీచులు యెక్కడా లేరు. మొగుడు త్యాగంచెయ్యకపోతే భర్తతంతాడో, వొదులుతాడో, అని భయం. సీత నిప్పుల్లో వురక్కపోతే, రాముడు వొదులుతాడని సీతకి తెలుసు. అందుకనే ఆ మహాత్యాగం. ఆత్మగౌరవముండి, స్వేచ్ఛ తెలిసిన వాళ్ళకి త్యాగంగాని, తక్కినవాళ్ళకి త్యాగమేమిటి? సీత ప్రేమా, పాతివ్రత్యమూ, అన్నీ యెందుకూ పనికిరావు. యెందుకూ రాముడికి ? "యిది నా దాసి, నా బానిస. నేనుతప్ప దీనికి గతిలేద"ని తెలుసు. అందు

కనే అట్లా అన్నాడు. గతిలేని సీత నిప్పుల్లో వురికింది. రాముడు తనమీద అనుమానపడుతో తిడుతోవుంటే కూడా, "నన్ను వొదలకు" అని యేడ్చేదాన్ని చూస్తే యెవరికి రోతపుట్టదు ?

సుంద- పెళ్ళి అయినప్పటినించి, అమ్మ నాన్నకోసం త్యాగం చేస్తోంది. నాన్నకి ఆరోగ్యంగా వున్నా, తనకి జబ్బుగా వున్నా, అన్ని వుపచారాలూ చేస్తుంది. నాన్న నడ గండి మీభార్య మీకేం త్యాగం చేసిందని ? ఆయనికి తెలీసన్నా తెలీదు. ఒక్కటి తక్కువయితే విరుచుకు మీద పడతారు మళ్ళీ.

రామ- యింకోళ్ళు మెచ్చుకోవాలా ? త్యాగం చెయ్యడమే సంతుష్టి !

సుంద- త్యాగంచేస్తే యెవరికన్నా వుపయోగముండాలి. పైగా నాన్న అన్నిసౌభాగ్యాలూ వృథాగా పడుతో బండబారు తున్నారు. ఆయన కొక్కపని చాతకాదు. రేపట్నించి అమ్మ లేకపోతే, మళ్ళీ ఆచాకిరీకి యింకో పెళ్ళాముంటేనే గాని బతక లేడాయన.

రామ- భర్తమీది భక్తి, ప్రేమా, అట్లా చెయ్యాలనిపిస్తాయి స్త్రీకి. యింకోళ్ళ కుపయోగముండాలనా ?

నారా- కావలసి యెందుకండీ కళ్ళుమూసుకు మాట్లాడుతారు ? యీ ఆడవాళ్ళందరికీ భర్తలమీద ప్రేమా భక్తీవున్నా యని, మీరు విశ్వసిస్తున్నారా ? నిజం చెప్పండి.

రామ- అసలు ఆదర్శము పేరిమకదండీ ?

నారా- సరే ఆ ఆదర్శమున్న వాళ్ళని ఆ సేవ చెయ్యమనండి. ప్రేమకే పెళ్ళెందుకు ? యేం లోపం జరిగితే తంటాలో అని వెనక తిట్టుకునే పెళ్లు చెయ్యకుండానే వుండకూడదూ ? యీ ద్వంద జీవిత మెందుకు.

సుంద- చిన్నాన్నా! మామయ్యతో వాదమేమిటి ? స్టాబుకో.

నారా- మీ లాంటివారే సంస్కారణంచేసి స్త్రీ సుధారిస్తామనుకుంటున్నారు. యీ లిస్టరం పెళ్ళి, సంసారం వృత్తికం యేమీ భేదంకావు. స్త్రీ దశ్మలేక, చాలాగానే స్థిర్యం లేక మొగాడిమీద ఆధారపడ్తున్నాళ్ళు యింతే. కూలి చేసుకుని తన పొట్టపోసుకునే ఆడది, యీ నాగరికుల కంటె, గారిమ్యేమోల్లాయి మొగుల్ని సాదుకునే స్త్రీల కంటె, చాలనయం. పెళ్ళిలేకపోతే ఆడదానికి గతిలేదన్నన్నాళ్ళు యేంచేసినా వొకటే ! పదేళ్ళకుచేసినా, పదహారేళ్లకు పెళ్ళిచేస్తే యేం లాభం ? అప్పుడయినా, యెవర్నో వొకర్ని పట్టి తేవాలి, లేకపోతే, యింగ్లాండులో మల్లే, ఆమె యే తంటాలోపడి తెచ్చుకోవాలి. పెళ్లి కాకపోతే, మొగాణ్ణి అక్కురల్లేకపోతే, ఆడదానికి జరగాలి, అప్పుడు స్త్రీ జాతి బాగుపడాలి. యీ పెళ్ళిళ్ళ తొందరంతా యెంతనీచమో మీకు తెలీటంలా ! పిల్ల పెద్దదవుతుందని కొందరూ, పిల్ల చెడిపోతుందనికొందరూ!

సుంద- వెళ్ళి 'టీ' తెస్తూ, పాపం, ఆయన్ని యింక వొదిలి.

(నారాయణరావు వెడుతున్నాడు.)

రామ- నిన్నుచూస్తే నాకు భయమేస్తోంది. ఆఖరికి యేమవు తావో అని; పెద్దవాణ్ణి చెపుతున్నా యీమనుకోకు యిప్పుడు తెలీవు నీకు కష్టాలు.

(నారాయణరావు 'టీ' తీసుకొచ్చాడు. తాగుతున్నారు)

(తెరపడ్డది)

మూడోరంగం

[సుందరం గదిపక్కనవున్న తోటలో నారాయణరావూ, రామమూర్తీ, వొకరికొకరు యెదురుగా నుంచుని మాట్లాడు తున్నారు.]

రామ- యిన్నాళ్లమట్టి యింత కులాసాగా, ప్రేమగా, వుండి యిప్పుడిదేమి టిట్లా......

నారా- నాస్వభావమే ప్రేమస్వభావము. కాని యిన్నాళ్లూ మా యిద్దరికీ నిజమైన ప్రేమ లేనేలేదు. మొత్తానికి నాకు లేదు.

రామ- అయితే, యెందుకు పెళ్ళిచేసుకున్నారు ?

నారా- [నేను చేసుకోలేదు. ప్రేమ నేనేమెరుగుదును ? నాకు చేశారు.]

రామ- మరి యిన్నాళ్లు కలసి కాపరం యెందుకు చేశారు? మొదటే వొదిలెయ్యక పోయినారు?

నారా- నాకు యిన్నాళ్లూ మీ చెల్లెలిమీద ప్రేమవుందనే అను కున్నా. యిప్పుడు లేదని తెలిసింది.

రామ- మీకు ప్రేమలేదని తోచగానే వొదిలెయ్యడమేనా ?

నారా- మరియింకేం చెయ్యను ?

రామ- ప్రేమ లేకపోతేనేం, కాపరం చెడగొట్టుకుంటారా ? దాని గతి యేమవుతుంది ?

నారా- ప్రేమలేకుండా స్త్రీని ముట్టుకోడం, పరమ అసహ్యము. ఆమెగతి యేమీకాదు. హాయిగా వుంటుంది. ఆమెకి కావలసినంత డబ్బుంది.

రామ- డబ్బే యింటికీ కావలసింది ? సంసారం, పిల్లలూ, భర్తా లేకపోతే ఆడదాని కిం కేముంది ?

నారా- సంసారం, పిల్లలూ లేకండా, బలవంతంగా యెంతమంది వితంతువులని వుంచుతున్నారో, జనాభా లెఖ, చూడండి.

రామ- అది తప్పనేగా యిప్పుడు ! అయినా, యిదీ అదీ వొకటే ?

నారా- ప్రేమ పోయిం తరవాత, నేను బతికీ, చచ్చి ఆమెకి వొకటే ! నే నా సంసారం, పిల్లలూ, యివ్వలేను. ఆమె కొత్త సంసారం తెచ్చుకుంటే నా అభ్యంతరం లేదు.

రామ- బాగావుంది ! అయిదేళ్లు కాపరంచేసి, యిప్పుడు కొత్త సంసారం యెక్కడ తెచ్చుకుంటుంది ? యేం మాట లండీ ? లోకంలో అందరికీ వుత్కృష్టమైన ప్రేమే వుందా ? వాళ్లందరూ, భార్యల్ని లేచిపొమ్మంటున్నారా ?

నారా- ఆమెని నేను వెళ్ళిపొమ్మన్లేదు. సంగతంతా చెపితే ఆమే వెడతానంది. ఆమె అట్లా అనడం నాకు చాలా న్యాయంగా తోచింది.

రామ- యేమిటీ? అదే వెడతానాదా? నా చెల్లెలు, అట్లా అందా? నా చెల్లెలు!

నారా- మానంగల యే స్త్రీ అయినా ఆమాటే అంటుంది.

రామ- మంచి మానమే! యేదీ, నేనే అడుగుతాను.

(గుమ్మం దగ్గిరికెళ్లి, "సీతా" అని పిలిచాడు. సీత వొచ్చింది. ఆమెకి యిరవై యేళ్లు. సన్నగా, చామంచాయగా వుంది. అందమయిన మొహం.)

రామ- సీతా, నీభర్తతో కాపరం చెయ్యకండా, వెళ్ళిపోతానని, నీ అంతట నువ్వే అన్నావా?

(సీత అవునని తల వూయించింది.)

రామ- నీ అంతట నువ్వే! ఈయన నిన్ను వెళ్ళడానికి వొప్పు కున్నట్టు యిబ్బంది చెయ్యలా?

సీత- లేదు. యిప్పుడు నేను వుంటానన్నా, వీరికేమీ అభ్యంతరం లేదు.

రామ- అయ్యో! అయ్యో! యిదేం బుద్ధే నీకు? చిన్నప్పట్నించి, స్త్రీ నీతి, ధర్మాలూ, పురాణాలూ, పతివ్రతల కథలూ, చెప్పి పెంచితే, చివరికి పెనిమిటి దగ్గిర్నించి లేచిపోతానంటావా? యెందుకో చెప్పు పోనీ.

సీత- వున్న కారణాలున్నాయి. తప్పు నాది కాదు. ఆయనది లాగూ లేదు. నాగీత_

రామ- అయినా వొక కారణం చెప్పు...

సీత- ముఖ్యం ఆయనకి నామీద వుండవలసిన మోస్తరు మోహం లేదు.

రామ- లేకపోతేమాత్రం వొచ్చేస్తావా? నిన్నేం బాధపెట్టలా?

సీత- యేమీ పెట్టలేదు. కాని నేనిక్కడెందుకు? యింక యెక్కడుంటే నేం?

రామ- పోనీ, యిక్కడుంటే నేం?

సీత- నా ఆత్మగౌరవం ఒప్పదు. అయినా యెందుకిక్కడ వుండాలి?

రామ- లోకం. మర్యాద.

సీత- లోకాన్ని మోసపుచ్చనా? మర్యాదకోసం, నాకూ నాభర్తకి యిష్టంవున్నట్టు కపటనాటక మాడనా?

రామ- రాముడు యిష్టంలేదంటే, సీత వెళ్ళిపోయిందా?

సీత- వొద్దన్నవాళ్ళ కాళ్ళు పట్టుకునేటంత నీచురాల్ని కాదు.

రామ- నీ ప్రవర్తనచేత భర్తప్రేమ తెప్పించుకోవాలి.

సీత- ప్రేమ పోవడానికి నేనేం చెయ్యలేదు. మొదటినించీ ఆయనకే లేదుట.

రామ- మొదటనించీ లేకపోవడ మేమిటి? పిచ్చిమాటలు? మా అందరికీ కళ్ళులేవ్వా? నాలుగు రోజుల్లోపోయినప్రేమ, నాలుగు నెల్లల్లో మళ్ళీ రావొచ్చు.

సీత- వొస్తే అప్పుడు చూసుకుంటాంలే. అప్పుడేంచెయ్యాలో మే మాలోచించుకోలేమూ, అంతమాత్రం? నువ్వు చెప్పాలా?

(సుందరం వొచ్చింది)

రామ- చూశావుటమ్మా, యీ వ్యవహారం. నువ్వన్నా, కొంచెం చెప్పకపోయినావా? భర్తని వొదిలి నువ్వు పడుతున్న కష్టం చాలదూ?

సీత- నాకేమీ కష్టంలేదే? చాలా సంతోషంగా, వృత్తమంగా బతుకుతున్నాను. మొగుళ్ళకి దాసీత్వం చెయ్యడం మానుకుంటే గతిలేనివాళ్ళు వెక్కిరించడంతప్ప, యిం కేమీ యిబ్బందిలేదని నాకు తెలుసు.

రామ- నీసంగతి వేరు. నీభర్త అట్లాంటివాడయ్యేను! యీాయ నకేం?

సుంద- ఈయనా అంతే. చెప్పలా ఆయనకిష్టంలేదని?

రామ- లేకపోవడమేమిటి? భార్య అయినతరవాత తెచ్చుకో వాలి.

సుంద- మీారు ప్రేమ నెరుగుదురా? తెలిస్తే, అట్లా తెచ్చుకో వాలనరు. పెళ్ళయితే, ప్రేమ అదే వొస్తుందనే వాళ్ళం దరికీ, ప్రేమంటే, అసలు తెలీదు. ఆ పశుకామమే ప్రేమనుకుంటారు. కాకరకాయమీాద మీాకిష్టంలేనిదే తెచ్చుకోండి?

రామ- అదేం చేసిందని ప్రేమ పోవడం?

సుంద- ఆమె యేం చెయ్యలేదు. ఆమెనిచూస్తే మా యిద్దరికీ కూడా చాలా గౌరవం. కాకరకాయ యేం చేసిందని మీాకిష్టం లేకపోవడం?

రామ- అయితే మధ్య యిప్పుడెందుకు అక్కర్లేకపోయింది?

సుంద- ఆయనకి నామీాద అమితమైన ప్రేమ వొచ్చింది.

రామ- యిప్పుడు కొత్తేం! చిన్నప్పట్నించి వుంది. అయితే మాత్రం, భార్యమీాద యిష్టమెందుకు పోతుంది? పిల్లల మీాద ప్రేమవుంటే తండ్రికి భార్యమీాద మాత్రం వుండదూ?

సుంద- అట్లాకాదు. ఆమెమీద వుండాలి అంటున్నారే, అట్లాంటి మోహం పుట్టింది ఆయనకి నామీద.

రామ- యేమిటి? యేమిటి? నీమీద...నీమీద...

[రెండు నిమిషాలు అట్లానే నుంచున్నాడు.] నిజమే? నిజమే? వేళాకోళం చేస్తున్నావు నన్ను.

సుంద- ఆమెనడగండి. అందుకునే ఆమె వెళ్ళిపోతానంది. చిన్నాన్న ఆమెతో చెప్పాడు.

రామ- అయితే యిట్లా చెప్పకుంటారా? సిగ్గుపడి దాచుకో వాలి గాని?

సుంద- సిగ్గుపడవలసిన విషయమేమీ కాదు. ప్రేమరావడం సిగ్గేమిటి? ప్రేమరాని మూర్ఖులందరూ సిగ్గుపడాలి జంతువులమని.

రామ- అందరూ యేమంటారు?

నారా- మే మెవరినీ మోసపెట్ట తలుచుకోలేదు. మీకు తెలీక పోతే, సీతమీద మీకు కోపం పోదని మీకుచెప్పాము.

రామ- అదేమిటి? కూతురు మీద.....

నారా- తమ్ముడికి అక్క పిల్లనిస్తూండా లేదా, అట్లానే, తమ్ముడికి అన్న యిస్తేనేం?

రామ- కూతురు...

నారా- కోడలు...

రామ- కోడలు పరవాలేదు.

నారా- కూతురూ పరవాలేదు.

రామ- పెద్దలట్లా శాసించారు.

నారా- పిన్నలిట్లా శాసించారు.

రామ- గోత్రమొకటవుతుంది, రక్త సంబంధం...

సుంద- రక్త సంబంధం అంతావారికే. ఆడదాని గోత్రం మొగాడి కెందుకు రాకూడదు?

రామ- అది ఆచారం...

నారా- ఆచారాలు మనమేగా యేర్పరిచేది? యిట్లా నలుగురు చేస్తే యిదే ఆచారమవుతుంది. రైళ్లలో భోజనం చెయ్యడం ఆచారం కాలా యిప్పుడు......? విధవావివాహాలు మీ రాచారం చెయ్యడంలా? యిదీ అంతే......

రామ- పెళ్లే చేసుకోరాదూ?

నారా- యేమాత్రం అభ్యంతరంలేదు. నీతివేత్తలు, ఆచార్యులు, యెట్లానన్నా వుండమంటారుగాని పెళ్లిమాత్రం చేసుకోనీరుగా!

సుంద- అయినా, నాకు పెళ్ళి యిష్టంలేదు. ఆయనకి నా మీాద వున్నట్లు నా కాయనమీాద లేదు.

రామ- అమ్మా! పోనీ! అయితే యీ గోలంతా యెందుకు?

సుంద- గోలేంలేదు. యెప్పటివలెనే వున్నాం.

రామ- అయితే సీత యెందుకు వెడతానంటుందీ? మీారేం చేశారో? నీతి, మతం, లేనితరవాత......

నారా- నీతి, మతం వున్నవాళ్ళమల్లే దొంగతనం మాకే మక్కర్లేదు. అవి పోయినాయని అంటారనిభయం మాకేమీా లేదు. కాని, ఆమెకికూడా నామీాద ఇష్టంలేనిది, నన్ను మీాద చెయ్యి వెయ్యనియ్యదు. ఆమె పతివ్రితకాదు,

అసహ్యంగావున్నా మొగుడన్నవాడికి దేహం వొప్ప చెప్పడానికి.

రామ- (హేళనగా) యిష్టానికేముంది? వొచ్చిందనుకుంటే వొచ్చేస్తుంది. సీతమీద పోయిందనుకుంటే, అతనికి ఒక్క రోజులో పోలా?

నారా- అది మీ పతివ్రతలకి. ఒక్కరాత్రిలో యెంత కొత్తవాడిమీదైనా మోహం రావటం......

రామ- అయితే మీ యిష్టమే మీదా, యింక లోకానికీ తక్కినవాళ్ళకీ తటస్థించే యిబ్బందు లాలోచించారా?

నారా- మేమాత్రం ఆలోచించం. అందరూ అట్లా ఆలోచిస్తున్నారా? యెవరికి కష్టం కలగకుండా చెయ్యగలిగేపని వొక్కటుందా లోకంలో?

రామ- లోకంలో అందరూ యిట్లా మధ్య మధ్య యిష్టంలేదని పెళ్ళాల్ని వొదిలేస్తే......

నారా- చాలామంచిది, దేశం బాగుపడుతుంది. స్త్రీకి యీ బానిసత్వం వొదిలి, కొంచెం ఆత్మగౌరవమన్నా వొస్తుంది.

రామ- మనశరీర వాంఛలూ, మన స్వార్థమే నన్నమాట—

సుంద- మావి శరీరవాంఛలు కావు. గదుల్లో పెళ్ళాల్ని మీరాయిలాగు వాళ్ళ స్వంత వుపయోగార్థం దాచుకునేవాళ్ళవి శరీరవాంఛలు! యెక్కడ స్త్రీ (అంటా) తమకే వుండదో అని, వొంటరిగా బయటికి రానీక, చదువుకోనీక, స్వంతంగా ఆలోచించుకోనీక, పాతివ్రత్యమనీ, స్త్రీ ధర్మమనీ, పేరుపెట్టి, వాళ్ళ ఆత్మలని చంపినవాళ్ళది స్వార్థము.

తమ సుకుమార హృదయాలకి, తమ సనాతన ధర్మ మేధస్సులకి, యేం నెప్పికలుగుతుందో, అని వాళ్ల దరిద్రపు ఆజ్ఞలకి, కారణంలేని, నిరంకుశపు ఆచారాలకి లోబడి, యింతటి ప్రేమనన్నా చంపుకోమనడం స్వార్థం కాదూ ?

రామ- సంఘపు కట్టుబాట్లవి.

నారా- ఆకట్టుబాట్లు పోతాయి అనేకదూ, దొంగతనంగా సాగిస్తారు, ప్రేమ సంబంధాల్నీ శరీరసంబంధాల్నీ ! నేను గుడ్డివాణ్ణికాదు, ఘోరం, యిక్కడ కూతురంటున్నారు యింకా యింతకంటే, యీ సనాతన హృదయాలు అదిరిపడే పనులన్నీ రహస్యంగా కలుగుతోనే వున్నాయి వాటి అన్నిటినీ సంఘం భరించగా లేనిది, ... యేమీ లేనిది, నాకీమెమీద మోహమన్న మాట, బాంబుమల్లె పేలిందికదూ మీ సనాతనధర్మసంఘం బుర్రమీద...

రామ- దానికి మేమేంచెయ్యం ! యెవ్వరు పోట్లాడినా ధర్మం నిలబెట్టాలనేగా !

నారా- నాకు తెలీదూ ఆ ధర్మం? మొగవాడి ధర్మం ? వేలకొద్ది వితంతువులని, స్త్రీ జీవచ్ఛవాలని, మూర్ఖపు తల్లుల్నీ, నిరంకుశపు భర్తల్నీ, లక్షలకొలది శిశుహత్యల్నీ, అంతంలేని దొంగతనం, అబద్ధం, కపటాల్నీ కల్పిస్తున్న ధర్మాన్ని నేనెరగనూ ?

రామ- యెందుకీ గల్లంతు ? యెవరికీ తెలీకండా యింతటితో వూరుకోండి. బతిమాలుకుంటా.

సీత- నేను వెడుతున్నా.

రామ- నీతోనే ముఖ్యం మాట్లాడాలి, వుండు.

సీత- నువ్వురా, యిట్లా. (యిద్దరూ వెడుతున్నారు)

(సుందరం, నారాయణమూర్తి, నవ్వుతున్నారు)

నారా- పొద్దున్న అన్నయ్యతో అయింది. యిప్పు డీయనతో.

సుంద- యీయన అనేది, యేమన్నా చెయ్యండి, పైటికి మాత్రం రానీవొద్దంటాడు.

నారా- అన్నయ్య మళ్ళీ కనపడ్డాడా ?

సుంద- లేదు.

నారా- అయితే మనం వెళ్ళవలసిందే, యింటోంచి ?

సుంద- ఆ.

నారా- పోనీ, నేను వెడతా, నువ్వుండు. నేనేగా తప్పుచేసింది ?

సుంద- నాకుకూడా నీమీద అట్లాంటి యిష్టముండి, వీళ్ళందరి మధ్యా కలిసివుండి, పిల్లల్నికని, దేవుడి ఆగ్రహం మన మీద యేమాత్రం రాదని, యీ ఆచారం గాళ్ళకి చూపించాలని వుంది.

నారా- అంత అదృష్టం లేదుగా ?

సుంద- అవును లేదు.

(తెరపడింది)

